## స్టాలిన్‌కు అధికారం ఉంటే.. నా సభ జరిగేది కాదు

మొదటి పేజి తరువాయి

కానీ, ఇప్పుడున్నది ఆపద్ధర్మ ప్రభుత్వం. ఆయన ఎలాంటి అధికారులు లేని సీఎం' అని విజయ్ అన్నారు. డీఎంకే కూటమిని 'క్యాష్-బాక్స్ అలయెన్స్'గా ఆయన అభివర్ణించారు. భాగస్వామ్య పార్టీల్లో ఐక్యత లేదని, కనీసం ఒకరికొకరు ఓటు కూడా వేసుకోరని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీపై కూడా ఆయన విమర్శలు ఎక్కుపెట్టారు. తమిళనాడు కాంగ్రెస్‌కు డీఎంకే కోట్లాది రూపాయలు ఇస్తోందని ఆరోపించారు. అయితే నిజమైన కాంగ్రెస్ మాత్రం టీవీకే వైపే ఉందని చెప్పారు. ఈ ఎన్నికల ప్రాధాన్యతను వివరిస్తూ, ఇతర పార్టీలకు ఇవి కేవలం ఎన్నికలే కావచ్చని, టీవీకేకు మాత్రం ఈ ఎన్నికలు ఒక ఎమోషన్ అని తెలిపారు. కాగా, తమిళనాడులో ప్రధాన పోటీ డీఎంకే సారథ్యంలోని సెక్యులర్ ప్రొగ్రెసివ్ అలెయెన్స్‌కూ, అన్నాడీఎంకే సారథ్యంలోని ఎన్డీయే కూటమికి మధ్య ఉండగా, టీవీకేతో విజయ్ తొలిసారి ఎన్నికల్లో దిగడంతో త్రిముఖ పోటీ నెలకొంది. ఈనెల 23న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగనుంది. మే 4న ఫలితాలు వెలువడతాయి.

## ఇరాన్ ఒప్పందం ఉల్లంఘిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి : జేడీ వాన్స్ హెచ్చరిక

మొదటి పేజి తరువాయి

ఇది చాలా 'బలహీనమైన ఒప్పందం' అని, టెహ్రాన్‌లోని అంతర్గత విభేదాల కారణంగా ఇది ఏ క్షణంలోనైనా విఫలం కావచ్చని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఒకవేళ ఇరాన్ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. బుడాపెస్ట్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ వాన్స్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. అధ్యక్షుడు ట్రంప్ తమను నిజాయతీగా చర్చలు జరపమని ఆదేశించారని, అయితే తమ సహనానికి కూడా ఒక హద్దు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. "వారు నిజాయతీగా చర్చలు జరిపితే, మేం కచ్చితంగా ఒక విస్తృత ఒప్పందాన్ని కుదుర్చుకోగలుగుతాం. కానీ, వారు అబద్ధాలు చెప్పినా, మోసం చేసినా.. దాని పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయి" అని వాన్స్ హెచ్చరించారు. అవసరమైతే తమ వద్ద స్పష్టమైన సైనిక, దౌత్య, అసాధారణ ఆర్థిక పరపతి ఉందని ఆయన గుర్తుచేశారు. ప్రస్తుతానికి ఈ సంధి ఒక స్వల్పమైన దౌత్యపరమైన అవకాశాన్ని మాత్రమే కల్పించిందని, చర్చల్లో ఇరాన్ ఎలా వ్యవహరిస్తుందనే దానిపైనే తదుపరి దశ ఆధారపడి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కొన్ని గంటల క్రితమే కుదిరిన ఈ ఒప్పందం కేవలం ఘర్షణలకు తాత్కాలిక విరామం మాత్రమేనని, దీని భవిష్యత్తుపై అనిశ్చితి కొనసాగుతోందని ఆయన అన్నారు. "ఈ ఒప్పందం కుదిరి కేవలం 8 నుంచి 12 గంటలు మాత్రమే అయింది. అందుకే ఇది బలహీనమైన సంధి అని నేను చెబుతున్నాను" అని వాన్స్ వివరించారు. ప్రపంచ వాణిజ్యానికి ఆటంకం కలిగిస్తున్న కీలకమైన నౌకా మార్గాలను తిరిగి తెరవాలని, ఘర్షణ పూరిత చర్యలను నిలిపివేయాలని అమెరికా ఇచ్చిన అల్టిమేటం తర్వాతే ఈ ఒప్పందం కుదిరింది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశాల మేరకు చర్చలు జరిపినట్లు వాన్స్ తెలిపారు. "కీలక జలమార్గాలను తెరవండి, మేం కాల్పుల విరమణకు సిద్ధమవుతాం అని అధ్యక్షుడు స్పష్టంగా చెప్పారు" అని ఆయన పేర్కొన్నారు. ఈ ఒప్పందం ప్రకారం, వ్యూహాత్మక జలమార్గాల గుండా నౌకల రాకపోకలను పునరుద్ధరించడానికి ఇరాన్ అంగీకరించింది. దీనికి బదులుగా, అమెరికా, దాని మిత్రదేశాలు సైనిక దాడులను నిలిపివేశాయి. అయితే, కాల్పుల విరమణకు ముందే అమెరికా తన సైనిక లక్ష్యాన్ని సాధించిందని వాన్స్ స్పష్టం చేశారు. "ఇరాన్ సైనిక శక్తిని నిర్వీర్యం చేయడమే మా అధ్యక్షుడి లక్ష్యం. ఆ లక్ష్యం ఇప్పటికే నెరవేరింది" అని అన్నారు. ఒప్పందం కుదిరినప్పటికీ, ఇరాన్ నాయకత్వంలోని భిన్నాభిప్రాయాలు పరిస్థితిని క్లిష్టతరం చేస్తున్నాయని వాన్స్ ఆందోళన వ్యక్తం చేశారు. "ఇరాన్‌లో కొందరు ఈ ఒప్పందాన్ని సానుకూలంగా స్వాగతిస్తుంటే, మరికొందరు మాత్రం మేం సాధించిన దాని గురించి, ఒప్పందం స్వభావం గురించి పూర్తిగా అబద్ధాలు చెబుతున్నారు. కాల్పుల విరమణపైనా తప్పుడు ప్రచారం చేస్తున్నారు" అని ఆరోపించారు. ఈ అంతర్గత వైరుధ్యాలే సంధి బలహీనంగా ఉండటానికి ప్రధాన కారణమని, జాగ్రత్తగా వ్యవహరించకపోతే అది విఫలమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

## కాళేశ్వరం కమిషన్‌పై తెలంగాణ హైకోర్టు తీర్పు వాయిదా


హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో విచారణ జరిపిన జస్టిస్ ఘోష్ కమిషన్‌పై దాఖలైన పిటిషన్‌లపై తుది తీర్పు వాయిదా పడింది. మెగా ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, నిర్వహణల్లో అవకతవకలపై విచారణ నిమిత్తం తెలంగాణ ప్రభుత్వం జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. దీన్ని సవాలు చేస్తూ బీఆర్ఎస్ అధినేత.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు, ఐఏఎస్ అధికారిణి స్మితా సభర్వాల్, ఐఏఎస్ మాజీ అధికారి ఎస్.కె.జోషిలు విడివిడిగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం సుదీర్ఘ విచారణ చేపట్టి మార్చి 12న తీర్పు వాయిదా వేసింది. ఇవాళ తుది తీర్పు వెల్లడించాల్సి ఉంది. అయితే.. ఇవాళ విచారణ జరగ్గా తీర్పును ఈ నెల 22వ తేదీకి వాయిదా వేసింది ధర్మాసనం. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో అవకతవకలు జరిగాయంటూ.. జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్‌ను నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం 2024 మార్చి 14న జీవో 6ను జారీ చేసింది. కమిషన్ చేపట్టిన విచారణ ప్రక్రియలో ఉల్లంఘనలు జరిగాయని, అభియోగాలు మోపే ముందు తమ వాదనను పరిగణనలోకి తీసుకోలేదని పిటిషనర్లు పేర్కొన్నారు. విస్తృత ప్రజాప్రయోజనాల దృష్ట్యా కమిషన్ వేశామంటూ మరొకరి పరువు ప్రతిష్ఠలు దెబ్బతీయడం సరికాదన్నారు. మరోవైపు ప్రభుత్వం తరఫు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ... ప్రజాప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుని కమిషన్ వేసినట్లు తెలిపారు. జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక రికార్డుల ఆధారంగానే ఇచ్చిందన్నారు. ఇందులో భాగంగా పిటిషనర్లతోపాటు పలువురికి నోటీసులు ఇచ్చి విచారణ చేపట్టిందని.. కాబట్టి పిటిషన్‌లను కొట్టివేయాలని కోరారు.

## ఖరీఫ్ సీజన్‌లో న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీగా రూ.41,534 కోట్లు.. కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయం



న్యూఢిల్లీ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో 5 కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఖరీఫ్ సీజన్ కోసం న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీగా రూ.41,533.81 కోట్లు కేటాయించారు. ఇది 2025 ఖరీఫ్ సీజన్‌లో బడ్జెటరీ కేటాయింపుల కంటే రూ.4,313 కోట్ల రూపాయలు అధికం. 2025 ఖరీఫ్ బడ్జెట్ రూ.37,216.15 కోట్లుగా ఉంది. కాగా, జైపూర్ మెట్రో ఫేజ్-2కు కేంద్ర క్యాబినెట్ తాజాగా ఆమోదం తెలిపింది. రూ.13,038 కోట్లతో ఈ ప్రాజెక్టు చేపడతారు. ప్రహ్లాద్‌పుర నుంచి తోడి-మోడ్ వరకూ 36 స్టేషన్లను కలుపుతూ 41 కిలోమీటర్ల పొడవైన నార్త్-సౌత్ కారిడార్‌గా దీన్ని నిర్మించనున్నారు. కేంద్ర, రాజస్థాన్ ప్రభుత్వం జాయింట్ వెంచర్‌గా రాజస్థాన్ మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ దీనిని చేపడుతుంది. రాజస్థాన్‌లో హెచ్‌పీసీఎల్ రిఫైనర్ కోసం రూ.79,459 కోట్లను కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అరుణాచల్ ప్రదేశ్‌లోని కమ్లే, క్రా దాది-కురుంగ్ కుమే జిల్లాల్లో రూ.26,069.50 కోట్లతో 1720 మెగావాట్ల ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ నిర్మాణానికి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు 96 నెలల్లో పూర్తవుతుందని అంచనా వేశారు. కాగా, అరుణాచల్ ప్రదేశ్‌లోని అంజావ్ జిల్లాలో 1200 మెగావాట్ల కళాయి-2 హైడ్రో ప్రాజెక్టు నిర్మాణానికి రూ.14,105.83 కోట్లు కేటాయిస్తూ కేంద్ర మంత్రివర్గం మరో కీలక నిర్ణయం తీసుకుంది.

## నాదర్‌గూల్ భూముల వ్యవహారంపై హరీశ్ రావుకు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కౌంటర్



హైదరాబాద్ : నాదర్‌గుల్‌లో భూములను 2014లోనే నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం మూడు సంస్థలకు అప్పగించిందని, వారి హయాంలోనే ఆ సంస్థల పేరిట రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ కూడా జరిగిందని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. నాడు జరిగిన రిజిస్ట్రేషన్‌తో తమ ప్రభుత్వానికేం సంబంధమని మండిపడ్డారు. నాదర్‌గుల్ భూములను తమ ప్రభుత్వం హయాంలో కట్టబెట్టినట్లు ఆరోపణలు చేయడాన్ని ఆయన ఖండించారు. హరీశ్ రావు చెబుతోన్న భూముల్లో 2022లోనే నిర్మాణాలు ప్రారంభమయ్యాయని అన్నారు. ఆ సమయంలో బీఆర్ఎస్ అధికారంలో ఉందని గుర్తు చేశారు. తమకు నాలా కన్వర్షన్ ఇవ్వలేదని భూములు పొందినవారు 2022లో సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేస్తే, నాటి కేసీఆర్ ప్రభుత్వం కనీసం కౌంటర్ దాఖలు చేయలేదని ఆరోపించారు. తమ ప్రభుత్వం వచ్చాక ఆ భూములు ప్రభుత్వానివేనని కౌంటర్ దాఖలు చేశామని వెల్లడించారు. నాడు వాటాల కోసం భూములు కట్టబెట్టిన వారు ఇప్పుడు తమపై నిందలు మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్ రావు చెబుతున్న కంపెనీల్లో తన కుటుంబ సభ్యులు ఎవరూ లేరని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. నాదర్‌గుల్ భూముల వ్యవహారానికి సంబంధించిన కంపెనీల్లో తన కుటుంబ సభ్యులు ఎవరైనా ఉంటే నిరూపించాలని సవాల్ చేశారు. కాగా, నాదర్‌గూల్ భూముల వ్యవహారంపై ఇటీవల రాజకీయ దుమారం చెలరేగుతోంది. రూ.7 వేల కోట్ల విలువైన 373 ఎకరాల ప్రభుత్వ భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేటు కంపెనీలకు కట్టబెట్టిందని హరీశ్ రావు ఆరోపిస్తున్నారు. అయితే ఈ భూమి యజమాని ఏక్యూ రియాల్టర్ అని చెబుతున్నారు. ఇది ప్రైవేటు భూమి అని హైకోర్టు, సుప్రీంకోర్టు గుర్తించాయని ఏక్యూ రియాల్టర్ అడ్వకేట్ ఇటీవల తెలిపారు.

## కేంద్ర జల సంఘానికి ఘాటుగా లేఖ రాసిన తెలంగాణ

మొదటి పేజి తరువాయి



సత్యదూరమైన అంశాలున్నాయని తెలంగాణ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ సమావేశంలో సీడబ్ల్యూసీ సభ్యకార్యదర్శి, కృష్ణాబోర్డు సభ్యులు ఇచ్చిన ప్రజెంటేషన్లలో వెల్లడించిన పలు అభిప్రాయాలు అవాస్తవమని..న్యాయస్థానాలు, ట్రిబ్యునళ్లు వాటిని పరిగణనలోకి తీసుకుంటే తమ రాష్ట్ర వాదనలకు తీవ్ర నష్టం కలిగిస్తాయని పెదవి విరిచింది. కేంద్రం/ ఏ రాష్ట్రం/ఇతర ఏ సంస్థ కూడా మినట్స్‌లో పేర్కొన్న అసంపూర్ణ చర్చలను ఏ న్యాయస్థానంలో చర్చ, ఉత్తర ప్రత్యుత్తరాల కోసం వాడకూడదని తేల్చి చెప్పింది. మినట్స్‌లోని పేరా 8 (1), (2)తో మినహా ఇతర అంశాలతో అంగీకరించడం లేదని స్పష్టం చేసింది. ఈ మేరకు తెలంగాణ నీటిపారుదల శాఖ కార్యదర్శి ఇ.శ్రీధర్ తాజాగా సీడబ్ల్యూసీలోని ప్రాజెక్టు అప్రైజల్ అథారిటీ (పీఏఓ)కి లేఖ రాశారు. ఈ లేఖపై ఏపీ అభిప్రాయాన్ని సీడబ్ల్యూసీ కోరింది. తెలంగాణ లేఖలోని ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి..

గోదావరి జలాల కేటాయింపులు జరగలేదనడం తప్పు

గోదావరి జలాలను రాష్ట్రాలకు నిర్దిష్ట పరిమాణంలో కేటాయింపులు జరపలేదని మినట్స్‌లో సీడబ్ల్యూసీ పేర్కొనడం అసంపూర్ణ వ్యాఖ్య. ఇది తెలంగాణ వాదనలకు నష్టం కలిగిస్తుంది. రాష్ట్రాల మధ్య జరిగిన వివిధ అంతర్రాష్ట్ర ఒప్పందాల ఆధారంగా గోదావరి ట్రిబ్యునల్ పరీవాహక ప్రాంత రాష్ట్రాలకు నిర్దేశిత ప్రాంతాల వద్ద నీటి లభ్యత ఆధారంగా సరైన నాణ్యత, పరిమాణంతో కూడిన నిబంధనల రూపంలో కేటాయింపులు జరిపింది. గోదావరి ట్రిబ్యునల్ తీర్పునకు జత చేసిన అనుబంధం--బీలో వివిధ సబ్ బేసిన్లలోని నీటి వినియోగాన్ని స్పష్టీకరించింది. ' తెలంగాణలోని కాళేశ్వరం, సీతమ్మసాగర్, సీతారామ ఎత్తిపోతల వంటి ఎన్నో ప్రాజెక్టులతో పాటు ఇతర రాష్ట్రాల్లోని ప్రాజెక్టులకు..75 శాతం లభ్యత ఆధారంగా ట్రిబ్యునల్ నిర్దేశించిన నీటి పరిమాణాల ఆధారంగా సీడబ్ల్యూసీ అనుమతులిచ్చింది. మినట్స్‌లో నమోదు చేసిన అంశాల్లో వాస్తవికత లోపించిందని ఈ అంశాలు పేర్కొంటున్నాయి. వాటిని సరిచేయాలి.

కృష్ణా బోర్డు ప్రాథమిక బాధ్యతను మరిచింది...

మిగులు జలాలపై హక్కులను కోరకుండా వాటిని వాడుకునే స్వేచ్ఛను ఉమ్మడి ఏపీకి కృష్ణా ట్రిబ్యునల్--1 కేటాయించింది. దీని ఆధారంగా ఉమ్మడి ఏపీలో ఎన్నో ప్రాజెక్టులు చేపట్టారు. ప్రస్తుత ఏపీలో అలాంటి ప్రాజెక్టులు ఇప్పటికే పూర్తయ్యాయి. లేదా చివరి దశలో ఉన్నాయి. మరోవైపు ఉమ్మడి ఏపీ ప్రభుత్వం తెలంగాణలో చేపట్టిన పాలమూరు--రంగారెడ్డి, డిండి ఎత్తిపోతల పథకం వంటి బేసిన్ లోపలి ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉండిపోగా, వాటిని ప్రస్తుత ఏపీ అడ్డుకుంటోంది. కృష్ణా ట్రిబ్యునల్--1 ఉమ్మడి ఏపీకి కేటాయించిన 811 టీఎంసీల నుంచి ఎస్ఆర్‌బీసీ, భీమా తదితర ప్రాజెక్టులకు పునఃకేటాయింపులు చేస్తూ సీడబ్ల్యూసీ అనుమతులిచ్చింది. ఈ ప్రాతిపదికనే పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టును చేపట్టి అనుమతుల కోసం సీడబ్ల్యూసీకి డీపీఆర్ సమర్పించాం. ఈ పరిస్థితుల నేపథ్యంలో అనుమతులు లేని ప్రాజెక్టులకు అనుమతుల జారీకి విరుద్ధంగా కృష్ణా బోర్డు చేసిన వ్యాఖ్య ఏమాత్రం సరికాదు.

మినట్స్ నుంచి తొలగించాలి

టెలిమెట్రీ కేంద్రాల నిర్వహణను చేపట్టేందుకు నిరాకరిస్తూ కృష్ణాబోర్డు మినట్స్‌లో పేర్కొన్న కారణాలు ఏమాత్రం సరికాదు. కృష్ణా ట్రిబ్యునల్--1 తీర్పు, రాష్ట్ర పునర్విభజన చట్టం--2014తో పాటు అపెక్స్ కౌన్సిల్, కృష్ణా బోర్డుల నిర్ణయాలకు విరుద్ధమని కృష్ణాబోర్డు పేర్కొంది. నీటి వినియోగాన్ని నియంత్రించడమే ప్రాథమిక బాధ్యత కలిగిన చట్టబద్ధ సంస్థ అయిన కృష్ణాబోర్డు ఇలాంటివి చెప్పకూడదు.

తెలంగాణ వాదనలకు మినట్స్‌లో చోటు ఇవ్వలేదు

గోదావరి జలాలను కృష్ణా బేసిన్‌కు తరలించి అక్కడి నుంచి పెన్నా బేసిన్‌కు తరలించుకోవడానికి ఏపీ చేసిన ప్రతిపాదనలు జాతీయ, అంతర్జాతీయ న్యాయసూత్రాలతో పాటు సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని సమావేశంలో తెలంగాణ నొక్కి చెప్పింది. ఏపీ ప్రతిపాదించిన పోలవరం--బనకచర్ల ప్రాజెక్టు తరహా వరద జలాల ఆధారిత ప్రాజెక్టులను మధించి అనుమతులు జారీ చేసేందుకు ఎలాంటి నిబంధనలు లేవని పేర్కొంది. ఈ విషయాన్ని మినట్స్‌లో సీడబ్ల్యూసీ నమోదు చేయలేదు.

## పరారీలో ఖేడా : హైదరాబాద్‌లో పవన్ ఇంటి వద్ద బారికేడ్లతో భద్రత




హైదరాబాద్ అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ భార్య రినికీ భూయాన్ శర్మపై ఆరోపణల కేసులో అస్సాం పోలీసులు ఆ రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నేత పవన్ ఖేడా నివాసంలో సోదాలు చేపట్టారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని బంజారా హిల్స్‌లో ఉన్న పవన్ ఖేరా, ఆయన భార్య నీలిమ ఇంటి బయట పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి, భారీ భద్రతను ఏర్పాటు చేశారు. తమను అస్సాం పోలీసులు ఇంకా సంప్రదించలేదని నగర పోలీసు వర్గాలు చెబుతున్నాయి. ఒకవేళ అస్సాం పోలీసులు వచ్చి నోటీసు ఇస్తే తాము సహకరిస్తామని వారు తెలిపారు. మరోవైపు పవన్ ఖేడా ఆచూకీ కోసం తాము ఇంకా ప్రయత్నిస్తున్నామని అస్సాం పోలీసులు బుధవారం తెలిపారు. ఢిల్లీలోని ఖేడా నివాసంలో నిజాముద్దీన్ ఈస్ట్‌లో ఉన్న కాంగ్రెస్ నాయకుడి ఇంటికి అస్సాం పోలీసుల బృందం దాదాపు రెండు గంటల పాటు సోదాలు జరిపిన అనంతరం, పోలీసులు "కొన్ని నేరారోపణ సాక్ష్యాలు" ఎలక్ట్రానిక్ పరికరాలతో వెనుదిరిగారు. హిమంత భార్యకు మూడు పాస్‌పోర్టులు ఉన్నాయని, విదేశాల్లో అక్రమంగా ఆస్తులు కూడబెట్టారని, ఆ సమాచారాన్ని ఎన్నికల అఫిడవిట్‌లో ప్రస్తావించలేదని ఖేడా తీవ్ర ఆరోపణలు గుప్పించిన సంగతి తెలిసిందే. దీనిపై సీఎం భార్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఖేడాపై గువాహటిలోని క్రైమ్ బ్రాంచ్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. దర్యాప్తులో భాగంగా అస్సాం పోలీసులు మంగళవారం ఢిల్లీలో పవన్ ఖేడా నివాసానికి చేరుకొని సోదాలు చేశారు. అయితే, ఆ సమయంలో ఇంట్లో పవన్ ఖేడా లేరని, ప్రస్తుతం ఎక్కడున్నారో తెలియదని అస్సాం డీజీపీ దేబజిత్ నాథ్ చెప్పారు. ఎక్కడున్నా అరెస్టు చేస్తామని పేర్కొన్నారు. సోదాల్లో కొన్ని ఎలక్ట్రానిక్ పరికరాలు, ఖేడాపై నేరారోపణలకు దారితీసే కొన్ని పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఆ వివరాలు ఇప్పుడే వెల్లడించలేమని పేర్కొన్నారు. అస్సాం పోలీసులు ఉదయం 11 గంటలకు పవన్ ఖేడా నివాసానికి చేరుకున్నారు. రెండు గంటల తర్వాత వెళ్లిపోయారు. ఈ సోదాల పట్ల కాంగ్రెస్ పార్టీ ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ నెల 9న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తప్పదని తేలిపోవడంతో హిమంత ఉక్కిరిబిక్కిరవుతున్నారని, అందుకే ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తున్నారని మండిపడింది. హిమంత భార్యపై ఖేడా చేసిన ఆరోపణలను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమర్థించారు. సీఎం భార్యపై ఈడీ లేదా సీబీఐతో దర్యాప్తు జరిపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖేడాపై కేసును చట్టపరంగా ఎదుర్కొంటామని చెప్పారు. హిమంత, ఆయన కుటుంబ తప్పిదాలను బయటపెడతామన్నారు.

పరారైన ఖేడా: హిమంత

తనపై, తన కుటుంబంపై ఆరోపణలకు ఆధారమైన పత్రాలను కాంగ్రెస్ సరిచూసుకోలేదని హిమంత ఎద్దేవా చేశారు. కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలన్న ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే వ్యాఖ్యలను ఖండించారు. వృద్ధాప్యంతో ఆయన పిచ్చ?చగా మాట్లాడుతున్నారన్నారు. "మాపై ఆరోపణలు చేసిన పవన్ ఖేడా హైదరాబాద్ పారిపోయారు. ఆయన పాతాళంలో దాక్కున్నా పట్టుకోవడం తథ్యం" అని అన్నారు. నిజాలు తెలుసుకోకుండా ఆరోపణలు చేయడం, వాటిని కాంగ్రెస్ నాయకత్వం సమర్థించడం ఏమిటని సీఎం నిలదీశారు. "ఆరోపణల డాక్యుమెంట్లను ఖేడాకు రాహుల్ గాంధీ ఇచ్చి ఉంటారు. కనుక ఈ కేసులో రాహుల్ గాంధీని చేర్చాల్సి ఉంటుంది" అని పేర్కొన్నారు.

## నా పాదయాత్రలో బాబుకి రోజుకో సినిమా

మొదటి పేజి తరువాయి



మన ప్రభుత్వంలో తీసుకొచ్చిన పథకాలన్నీ చంద్రబాబు రద్దు చేశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారు. రాష్ట్రంలో అన్ని రంగాల్లో తిరోగమనం కనిపిస్తోంది. మన పాలనలో రూ.3.31 లక్షల కోట్ల అప్పు చేస్తే.. అందులో డీబీటీ(సంక్షేమం పేరిట నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ) ద్వారా రూ.2.73 లక్షల కోట్లు ఇచ్చాం. కానీ చంద్రబాబు ఈ రెండేళ్లలోనే రూ.3.52 లక్షల కోట్లు చేశారు. చంద్రబాబు తెచ్చిన అప్పులన్నీ ఎవరి జేబుల్లోకి పోయాయి? అని వైఎస్ జగన్ నిలదీశారు.

మావిగన్‌పై మరోసారి వైఎస్ జగన్ కీలక వ్యాఖ్యలు

తాడేపల్లి: రాజధాని విషయంలో తాము ఆచరణాత్మక పరిష్కారం చూపామని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఉద్ఘాటించారు. బుధవారం తాడేపల్లిగూడెం నియోజకవర్గ పార్టీ కేడర్ భేటీలో మావిగన్ ప్రతిపాదనపై మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారాయన. చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్రానికి రాజధాని ఎప్పటికీ లేకుండా చేస్తోంది. అమరావతి పేరుతో రైతులను, ప్రజలను మోసం చేస్తోంది. కాంట్రాక్టులతో కమీషన్లు దండుకోవడానికే ఈ అమరావతి. అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే మేం రాజధాని వస్తుందని చెప్పాం. రాజధాని బెస్ట్ ఆప్షన్‌గా ప్లాన్ ఏ కింద.. విశాఖపట్నంను చెప్పాం. న్యాయ రాజధానిగా కర్నూల్‌ను చెప్పాం. అమరావతిని శాసన రాజధానిగా చెప్పాం. అదీ వద్దనుకుంటే ప్లాన్ బీగా మచిలీపట్నం, విజయవాడ, గుంటూరులతో కూడిన 110 కి.మీ కారిడార్‌ను మావిగన్ ను సూచించాం. అమరావతి పేరుతో రూ.2 లక్షల కోట్ల భారం వేసే బదులులో అందులో 10 శాతం పెట్టుబడి పెడితే మావిగన్‌లో అద్భుతాలు సౌకర్యాలు కల్పించొచ్చు. కానీ, చంద్రబాబు మావిగన్‌ను వద్దంటున్నారు. ఎందుకంటే చంద్రబాబు చెప్పే ఆ అమరావతి.. అతిపెద్ద దోపిడీ గని కాబట్టి. హైదరాబాద్, చెన్నై, బెంగళూరులో ఫైవ్‌స్టార్ చదరపు అడుగుకు రూ.4,500 మాత్రమే. కానీ, అమరావతిలో మాత్రం రూ.14,000 కట్టబెడుతున్నారు. దీనిని దోపిడీ కాక మరేమంటారు? అని వైఎస్ జగన్ అన్నారు.

## రోడ్ల నిర్మాణంతోనే జాతి నిర్మాణం, ఆర్థిక ప్రగతి

మొదటి పేజి తరువాయి

రహదారుల పటిష్ఠ నిర్వహణపై సీఎం దృష్టి

రాష్ట్రంలో రహదారుల నిర్వహణ అత్యంత పటిష్టంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 45,433 కిలోమీటర్ల రోడ్లలో, ఏటా 10,238 కిలోమీటర్ల మేర నిరంతర నిర్వహణ చేపట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. రోడ్లపై గుంతలు పడిన వెంటనే మరమ్మతులు చేపడితే సమస్యలు ఉండవని, ఇది నిరంతర ప్రక్రియగా సాగాలని సూచించారు. రోడ్ల నిర్వహణలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవలంబిస్తున్న ఉత్తమ పద్ధతులను అధ్యయనం చేయాలని ఆదేశించారు. ఆర్ అండ్ బీ రహదారుల నిర్వహణకు నిధుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఉభయ గోదావరి జిల్లాలతో పాటు నల్లరేగడి నేలలున్న ప్రాంతాల్లో హైబ్రీడ్ మోడల్‌లో బీటీ లేదా వైట్ ట్యాప్ రోడ్లు నిర్మించాలని, కాలువ గట్ల వెంబడి తరచూ దెబ్బతింటున్న 570 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి కొత్త సాంకేతికతపై యూనివర్సిటీలతో అధ్యయనం చేయించాలని సూచించారు.

గోదావరి పుష్కరాలకు ప్రత్యేక కార్యాచరణ

రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని పనుల్లో వేగం పెంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ముఖ్యంగా గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని 471 గ్రామాల్లో రోడ్ల మరమ్మతులు వెంటనే చేపట్టాలన్నారు. గ్రేటర్ రాజమహేంద్రవరం పరిధిలో చేపట్టే రహదారుల అభివృద్ధి పనులు రాష్ట్రానికే రోల్ మోడల్‌గా నిలవాలని ఆకాంక్షించారు. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో పుష్కరాల కోసం రూ.400 కోట్ల 'సాస్కీ' నిధులతో 531 కిలోమీటర్ల పొడవైన రహదారులను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. కుంభమేళా తరహాలో పుష్కరాలకు నిధులు కేటాయించాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని అధికారులకు సూచించారు.

పోర్టుల అనుసంధానమే లక్ష్యం

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పోర్టులు గుండెకాయ వంటివని, వాటిని కలుపుతూ జాతీయ రహదారుల నిర్మాణం జరగాలని చంద్రబాబు అన్నారు. పశ్చిమ భారతంలో గుజరాత్ మోడల్ తరహాలో, తూర్పు తీరంలో ఆంధ్రప్రదేశ్‌ను పోర్టుల హబ్‌గా తీర్చిదిద్దాలని చెప్పారు. ఈస్ట్-వెస్ట్ కారిడార్ల నిర్మాణంతో లాజిస్టిక్స్ వ్యయాన్ని గణనీయంగా తగ్గించడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. మూలపేట, విశాఖ, గంగవరం, కాకినాడ, మచిలీపట్నం, రామాయపట్నం, కృష్ణపట్నం పోర్టులను అనుసంధానిస్తూ, పొరుగు రాష్ట్రాల సరిహద్దుల వరకు ప్రత్యామ్నాయ మార్గాలను కూడా నిర్మించాలని చెప్పారు. దీనికి అవసరమైన ఆర్థిక వనరులను 'ఏపీ లింక్' ద్వారా సమకూర్చుకోవాలని సూచించారు.

ఆర్థిక ప్రగతికి జాతీయ రహదారుల కీలకం

"జాతీయ రహదారుల నిర్మాణంతోనే జాతి నిర్మాణం జరుగుతుంది" అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. రహదారుల నిర్మాణం ద్వారా సమీప ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు పెరగాలన్నారు. పారిశ్రామిక, ఉద్యాన ఉత్పత్తులకు కేంద్రంగా మారుతున్న ఏపీ నుంచి జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లకు సరుకు రవాణా సులభతరం కావాలని చెప్పారు. ఖరగ్ పూర్-అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవే, హైదరాబాద్-శ్రీశైలం-డోర్నాల, కల్వకుర్తి-నంద్యాల వంటి జాతీయ రహదారులతో కనెక్టివిటీ మరింత పెరుగుతుందని తెలిపారు. రాబోయే రెండేళ్లలో 1335 కిలోమీటర్ల జాతీయ రహదారులు అందుబాటులోకి వస్తాయని, ఈ ఏడాదిలోనే రూ.24,502 కోట్ల విలువైన ప్రాజెక్టులు పూర్తి కావాలని లక్ష్యంగా నిర్దేశించారు.

తక్కువ వ్యయంతో ఈవీ బస్సులు

ప్రజా రవాణాను అతి తక్కువ వ్యయంతో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, దీనికి ఎలక్ట్రిక్ బస్సుల వినియోగమే సరైన మార్గమని చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం కిలోమీటరుకు రూ.72గా ఉన్న ఈవీ బస్సు నిర్వహణ వ్యయాన్ని తగ్గించేందుకు వివిధ మోడళ్లను అధ్యయనం చేయాలని సూచించారు. ఛార్జింగ్ స్టేషన్లు, బ్యాటరీ స్టాండర్డైజేషన్ వంటి అంశాలపై దృష్టి సారించాలన్నారు. అన్ని కేటగిరీల్లోనూ ఏసీ ఈవీ బస్సులనే నడపాలని, ప్రజల్లో ఈ-సైకిళ్ల వినియోగాన్ని ప్రోత్సహించి దానిని ఒక మాస్ ట్రాన్స్‌పోర్ట్‌గా మార్చాలని సీఎం స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రవాణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, ఆర్టీసీ ఎండీ బాలసుబ్రహ్మణ్యం, జాతీయ రహదారుల సంస్థ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన..

రాయలసీమతోపాటు తమిళనాడు మీదుగా మన్నార్ గల్ఫ్ వరకు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉత్తర, దక్షిణ ద్రోణి ఏర్పడిందని పేర్కొంది. దీని ప్రభావంతో ఏపీలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు చేసింది. బుధవారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి రెండు ప్రాంతాల్లో కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈదురు గాలులు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్లు వేగంతో వీస్తాయని చెప్పింది. ఇక గురు, శుక్రవారాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి, రెండు చోట్ల కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈదురు గాలులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని వివరించింది. బుధ, గురు వారాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందంది. ఉరుములతో కూడిన మెరుపులు సంభవించే అవకాశం ఉందని తెలిపింది. ఈదురు గాలులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీస్తాయంది. శుక్రవారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందంది. బుధవారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈదురు గాలులు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని తెలిపింది. గురు, శుక్ర వారాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఈదురు గాలులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని పేర్కొంది. ఛత్తీస్‌గఢ్ పరిసర ప్రాంతాల్లో ఉపరితల చక్రవాత ఆవర్తనం సముద్ర మట్టం నుంచి 0.9 కిలోమీటర్ల ఎత్తులో బుధవారం ఏర్పడిందని హైదరాబాద్‌లోని వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీని ప్రభావంతో ఈ రోజు (బుధవారం) తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు ఒకటి రెండు జిల్లాల్లో కురిసే అవకాశం ఉంది. రానున్న మూడు రోజులు రెండు నుంచి మూడు డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉంది. ఈ రోజు రాష్ట్రంలోని ఒకటి.. రెండు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈదురుగాలులు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని తెలిపింది.

## మావిగన్ పంచ్‌తో రాధాకృష్ణకు భయం పట్టుకుంది

నీది(రాధాకృష్ణను ఉద్దేశించి..) దమ్మున్న చానెల్ అయితే వాస్తవాలు ఒప్పుకో. చంద్రబాబుకు వంత పాడడమే నీకు తెలుసు. అమరావతిలో నీ బ్యాచ్ ఎంత డబ్బు పెట్టారు?. వైఎస్ జగన్ నుంచి మావిగన్ ప్రతిపాదన రాగానే మీకు భయం పట్టుకుందా?" అని అన్నారు. రాష్ట్ర ప్రజలు అప్పుల పాలు అవ్వకూడదు. అమరావతి పేరుతో దోపిడి ఆపాలి. వందేళ్లైనా అమరావతి పూర్తి కాదు. ఆ అవినీతిని అడ్డుకోవాలని జగన్ కోరారు. అందుకే మావిగన్ పెట్టమని జగన్ చెప్పారు. జగన్ చెప్పింది తప్పు అయితే అది తప్పని నిరూపించు. అంతేగానీ ఏబీఎన్‌ను అడ్డం పెట్టుకొని రోత రాతలు రాస్తున్నారు. అసలు ఏబీఎన్ రాధా కృష్ణది కానే కాదు. ఎవరో యావడో పెట్టిన ఛానల్ దోచుకొన్నాడు కదా. రాధాకృష్ణా.. కాశీ వెళ్లి సిగ్గుశరం వదిలేసి వచ్చావా?. దమ్మున్న చానల్ అయితే.. వలంటీర్ల విషయంలో కూటమి పార్టీల నేతలను ఎందుకు నిలదీయలేదు?. ఈ రెండేళ్లలో చంద్రబాబు 4లక్షల కోట్లు అప్పు చేస్తే ఏమైపోయావ్?. నీతులు చెప్పగానే సరిపోదు.. అమలు చేయాలి. ఆడవాళ్లను కించపరిచేలా మాట్లాడినందుకు తక్షణమే క్షమాణలు చెప్పాలి అని పేర్ని నాని డిమాండ్ చేశారు. ఈ నిరసనల్లో పలువురు వైఎస్సార్‌సీపీ నేతలు పాల్గొన్నారు.

# 355వ నేత్రదానం .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 8 .(లోకల్ గైడ్).తెలంగాణ మ్యాథ్స్ ఫోరం నల్లగొండ శాఖకు అనుక్షణం బాసటగా ఉంటూ, డిస్టిక్ రిసోర్స్ పర్సన్ గా, గణితాభిలాష కలిగిన గణిత టీచర్ గా, విద్యార్థుల భవిష్యత్తు కోసం అనుక్షణం తపించిన శ్రీపతి యాదయ్య మరణం వారి కుటుంబానికే కాదు, తీవ్రమైన లోటు.. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ కఠినమైన పరిస్థితుల్లో ఆత్మ నిర్భరంతో, లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్ ఐ డొనేషన్ సెంటర్ వారు అడిగిన వెంటనే, ముందుకు వచ్చి నేత్రదానానికి సహకరించారు. శ్రీపతి యాదయ్య స్వర్గస్తులు కాగా, రోడ్ నెంబర్ 6 రాక్ హిల్స్ కాలనీలోని తమ స్వగృహం నందు నేత్రదాన ప్రక్రియ ద్వారా కార్నియా అను కంటిపొర లను సేకరించి, ఇద్దరు కార్నియల్ అంధులకు కంటిచూపును ప్రసాదించే మహోన్నతమైన దానాన్ని చేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు ఐ డొనేషన్ సెంటర్ మేనేజర్ డాక్టర్ పుల్లారావు మాట్లాడుతూ ప్రతి నేత్రదానం ఇద్దరు కార్నియల్ అంధులకు కంటిచూపును ప్రసాదిస్తుందని ఇప్పటివరకు తమ ఆధ్వర్యంలో 355 నేత్రదానాల ద్వారా 710 కార్నియా అను కంటే పరులను సేకరించడం ద్వారా ఎంతోమంది కార్నియల్ అంధులకు కంటిచూపును అందించే అవకాశం తమకు కలిగినదని తెలిపారు. ఎంతో బాధాకరమైన సందర్భంలో కూడా నేత్రదానానికి ముందుకు వచ్చిన వీరి శ్రీమతి శోభ, వీరి కుమార్తె, కుమారుడు బంధు మిత్రులందరికీ తమ ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నామని ట్రస్ట్ చైర్మన్ లయన్ కెవి ప్రసాద్ తెలిపారు.నేత్రదానంపై మరింత సమాచారం కొరకు తమ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ చిరునోముల ను 9948143299 వద్ద సంప్రదించాలని, మరణానంతరం 6 నుండి 8 గంటలలోగా నేత్రదానం చేయించాలని ఒకవేళ పార్థివదేహాన్ని ఫ్రీజర్ బాక్స్ లో ఉంచినట్లయితే 15 గంటలలోగా నేత్రదానం చేయించాలని ఐ డొనేషన్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హరనాథ్ కడిమి తెలిపారు.

## కార్పొరేషన్ పరిధిలోని 39వ డివిజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం



ఖమ్మం :లోకల్ గైడ్ :కార్పొరేషన్ పరిధిలోని 39వ డివిజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంద్రమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ హాజరై అర్హులైన మహిళలకు ఇంద్రమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నదని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇల్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలతో పాటు ఇంద్రమ్మ చీరల పంపిణీ కూడా మహిళలకు ఆర్థిక భరోసా కల్పించే కార్యక్రమమని పేర్కొన్నారు. ప్రతి అర్హురాలికి ప్రభుత్వ పథకాల లబ్ధి చేరేలా కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మదూరి ప్రసాద్, మదూరి సైదారావు, ఎస్‌కే ఇమామ్, జానిమియా, చిలుకోటి శ్రీనివాస్, పాలకుర్తి వెంకన్న, చంద్రిక, సరిత, రచ్చా రామారావు, కళ్యాణి, వాణి, భార్గవి, బలుసు లక్ష్మి, గౌరీ, లక్ష్మి, సిద్దు, శిరీషతో పాటు ఆర్పీలు, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యలపై దిష్టిబొమ్మ దగ్ధం.

నాగం వర్షిత్ రెడ్డి ఆగ్రహం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 8 .(లోకల్ రైడ్).ఖర్గే వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం అని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి అన్నారు. మల్లికార్జున కార్గే ఆర్ఎస్ఎస్ బిజెపి పై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, నాగం వర్షిత్ రెడ్డి ఆధ్వర్యంలో నకిరేకల్ పట్టణంలో ఖర్గే దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది.ఈ సందర్భంగా నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ, ఖర్గే వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, హింసను ప్రేరేపించే విధంగా ఉన్నాయని తీవ్రంగా విమర్శించారు.దేశంలో శాంతి భద్రతలను భంగం కలిగించేలా, ఒక రాజకీయ పార్టీ అధ్యక్షుడు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం అత్యంత బాధ్యతారాహిత్యమని పేర్కొన్నారు.ఇలాంటి ప్రకటనలు రాజకీయ పరిమితులను దాటి సామాజిక విభేదాలకు దారితీసే ప్రమాదం ఉందని, ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదకరమని తెలిపారు.ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.

## ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘా ఉండాలి..

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నెలవారీ ఇవిఎం గోడౌన్ తనిఖీ చేపట్టిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, ఏప్రిల్ -08:లోకల్ గైడ్ :ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ నెలవారీ తనిఖీ చేశారు.ఇవిఎం గోడౌన్ సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. అగ్నిమాపక పరికరాలు, సిసి కెమెరాలను పరిశీలించి, పనిచేస్తున్నవి, లేనిది అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సైరన్ మొగుతున్నది పరిశీలించారు. భద్రతా సిబ్బంది షిఫ్టు ల వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. భద్రతా లోపాలు లేకుండా చూడాలన్నారు. తనిఖీ రిజిస్టర్లలో కలెక్టర్ సంతకం చేశారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు తదితరులు ఉన్నారు.

## ఐఐఐటీ జంక్షన్ వద్ద ట్రాఫిక్ మార్పులు, సైబరాబాద్ పోలీసుల కీలక ప్రకటన

-ఫ్లైఓవర్, అండర్‌పాస్ నిర్మాణంతో ఏడాది పాటు ట్రాఫిక్ డైవర్షన్లు

-ఐటీ ఉద్యోగులు సహా ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలు వినియోగించాలి




సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయం ఆధ్వర్యంలో కీలక ట్రాఫిక్ అడ్వైజరీ విడుదలైంది. గచ్చిబౌలి పరిధిలోని ఐఐఐటీ జంక్షన్ వద్ద బహుస్థాయి ఫ్లైఓవర్, అండర్‌పాస్ నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో 2026 ఏప్రిల్ 08 నుండి ట్రాఫిక్ మార్పులు అమల్లోకి వస్తాయని అధికారులు తెలిపారు. ఈ పనులు సుమారు ఒక సంవత్సరం పాటు కొనసాగనున్నాయి. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు, వాహనాల సజావుగా రాకపోకలు జరిగేలా వివిధ మార్గాలలో డైవర్షన్లు అమలు చేస్తున్నారు. ట్రాఫిక్ మార్పులు: గచ్చిబౌలి నుండి లింగంపల్లి వైపు వెళ్లే వాహనాలు: గచ్చిబౌలి జంక్షన్ నుండి ఐఐఐటి జంక్షన్ వద్ద నేరుగా వెళ్లకుండా, విప్రో జంక్షన్ వైపు మళ్లించి, గౌలిదొడ్డి- గోపనపల్లి-నల్లగండ్ల మార్గంగా లింగంపల్లికి దారి మళ్లిస్తారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, గోపనపల్లి, క్యాసిటీ ప్రాంతాల నుండి వచ్చే వాహనాలు: విప్రో జంక్షన్ వద్ద నుండి నానక్‌రామ్‌గూడ రోటరీ-2 ద్వారా ఓఆర్ఆర్ లోకి మళ్లించి, గచ్చిబౌలి జంక్షన్ వైపు వెళ్లేలా మార్గం సూచించారు. లింగంపల్లి నుండి గచ్చిబౌలి వైపు వచ్చే వాహనాలు: ఎస్ఎం ఆర్, హెచ్ సియు బస్ డిపో జంక్షన్ వద్ద నుండి మజీద్‌బండ- శ్రీరామ్నగర్, బొటానికల్ జంక్షన్ మార్గంగా యూ-టర్న్ తీసుకుని గచ్చిబౌలి జంక్షన్ చేరేలా డైవర్షన్ అమలు చేస్తారు. అమలు సమయం: ఈ ట్రాఫిక్ మార్పులు ప్రతిరోజు ఉదయం 08:00 గంటల నుండి రాత్రి 09:00 గంటల వరకు అమలులో ఉంటాయి. ప్రజలకు సూచనలు: ఫ్లైఓవర్ నిర్మాణ పనులు దీర్ఘకాలం కొనసాగనున్నందున, ఐఐఐటీ జంక్షన్ పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ రద్దీ ఉండే అవకాశం ఉంది. ముఖ్యంగా ఐటీ ఉద్యోగులు, నిత్య ప్రయాణికులు ముందుగానే ప్రత్యామ్నాయ మార్గాలను ప్రణాళిక చేసుకోవాలని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ సజావుగా సాగేందుకు ప్రజలు సహకరించాలని అధికారులు కోరారు.

# రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది.

మన్యం జల్క ఆరోగ్య కేంద్రం ద్వారా పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి .

పేద ప్రజలకు నాణ్యమైన సమయానుకూల వైద్య సేవలు అందించాలనే ప్రభుత్వ సంకల్పానికి ఇది మరో ముందడుగు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 8 (లోకల్ గైడ్)ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నల్లగొండ జిల్లా మాన్యంచల్కలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది.పేద ప్రజలకు నాణ్యమైన,సమయానుకూల వైద్య సేవలు అందించాలనే ప్రభుత్వ సంకల్పానికి ఇది మరో ముందడుగు. ఈ ఆరోగ్య కేంద్రం ద్వారా పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రత కల్పించడం లక్ష్యంగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది .సుమారు 2 కోట్ల రూపాయలతో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని ప్రారంభించడం జరిగింది. జిల్లా జైలుకు సంబంధించిన స్థలాన్ని జైళ్ళ శాఖ డిజిపితో మాట్లాడి పట్టణ ఆరోగ్య కేంద్రానికి స్థలాన్ని కేటాయించి అన్ని అందుబాటులో ఉండే విధంగా హాస్పటల్ భవనాన్ని నిర్మించాము .ఇంకా ఆసుపత్రికి కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తాము .ఇక్కడికి వచ్చే రోగులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఏసిని కూడా ఏర్పాటు చేస్తాను ఆసుపత్రిలో రోగులకు మందుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటాము.ఆసుపత్రిలో ఎలాంటి సమస్యలు ఉన్న డాక్టర్లు తన దృష్టికి లేదా మేయర్ దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తాను .ఈ కార్యక్రమంలో మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, కలెక్టర్ చంద్రశేఖర్, డిఎం హెచ్ ఓ శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్ వేణుగోపాల్, జిల్లా శేనివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరానగర్ అంగన్‌వాడీకి మిరియాల ప్రీతమ్ సేవలు

-చిన్నారులకు చల్లని తాగునీరు, ఫ్రిజ్, వాటర్ ప్యూరిఫైయర్ అందజేత

-వృద్ధుల కోసం సిమెంట్ బెంచీల ఏర్పాటు

-ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకారం..మిరియాల ప్రీతమ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): చందానగర్ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ బస్తీలో ఉన్న అంగన్‌వాడీ పాఠశాలలో సామాజిక సేవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మిరియాల ప్రీతమ్ ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు బాలమణి విజ్ఞప్తి మేరకు, ప్రస్తుత వేడిగాలుల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని చిన్నారులకు స్వచ్ఛమైన, చల్లని తాగునీరు అందుబాటులో ఉండేలా వాటర్ ప్యూరిఫైయర్ తో కూడిన ఫ్రిజ్‌ను మిరియాల ప్రీతమ్ అందజేశారు. దీంతో చిన్నారులు ఆరోగ్యకరమైన తాగునీరు పొందగలరని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే, బస్తీలో నివసిస్తున్న వృద్ధుల అభ్యర్థన మేరకు వారు సౌకర్యంగా కూర్చునేందుకు సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేయించడం జరిగింది. ఈ చర్యతో వృద్ధులకు ఎంతో ఉపశమనం కలిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ..శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తమ ట్రస్ట్ తరపున ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని చెప్పారు. విద్యార్థుల సంక్షేమం, ప్రజల అవసరాల పరిష్కారం తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంజాద్, వంశీ, మాణిక్యం, అంగన్‌వాడీ టీచర్ బాలమణి, స్థానిక ప్రజలు, బస్తీ వాసులు పాల్గొని మిరియాల ప్రీతమ్ సేవలను అభినందించారు.

## చైతన్యపురి కాలనీలో పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన..



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 08(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ: 61వ డివిజన్ పరిధిలోని చైతన్యపురి కాలనీలో స్థానిక ప్రజలు నిర్మించుకుంటున్న పోచమ్మ తల్లి ఆలయానికి బుధవారం రోజున శంకుస్థాపన కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ నిర్మాణ పనులను ప్రారంభించారు. స్థానిక ప్రజలు చేపడుతున్న ఈ ఆలయ నిర్మాణం ప్రాంతీయ ఆధ్యాత్మికాభివృద్ధికి దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.కాలనీ అభివృద్ధికి, ప్రజల అవసరాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్స్ కు సెల్ ఫోన్స్ పంపిణీ.




మిర్యాలగూడ ఏప్రిల్ 8 (లోకల్ గైడ్ తెలంగాణ )మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి చేతులమీదుగా ప్రాజెక్ట్ సిడిపిఓ రేఖల మమతా సమక్షంలో మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్టు పరిధిలోగల అంగన్వాడీ టీచర్స్ లకు 194 సెల్ ఫోన్స్ పంపిణీ చేయడం అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించే కార్యక్రమాలకు లబ్ధిదారులైన గర్భిణీలు బాలింతలు 6నెలల నుండి 3సంవత్సరాల చిన్నారులు 3 సంవత్సరాల వయసు నుండి ఆరు సంవత్సరాల వయసుగల పిల్లలకు సంబంధించిన ప్రతి డాటాను ఎన్ హెచ్ టి ఎస్ పోషణ ట్రాకర్ యాప్ లలో పొందపరచుట కొరకు సెల్ ఫోన్లు టీచర్లకు అందించనైనది తదుపరి ప్రాజెక్ట్ పరిధిలో గల 211 అంగన్వాడీ కేంద్రంలోని అంగన్వాడీ చిన్నారులకు యూనిఫామ్ అందచేయడం చేయడం జరిగినది ఈకార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ సిడిపిఓ రేఖల మమత, ఎనిమిది సెక్టార్ల సూపర్వైజర్స్ -రాధిక,నాగమణి, నజీమాబేగం, మహమ్మద్ వాణి, హేమా, దేవి,పద్మ నిహారిక మిర్యాలగూడ మండలం పరిధిలోగల అంగన్వాడీ టీచర్స్ అర్బన్ టీచర్స్ పాల్గొన్నారు.

# డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు




హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 08(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ చైర్మన్ హనుమకొండ జిల్లా డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు బుధవారం రోజున హన్మకొండ రెడ్ క్రాస్ సొసైటీ కాన్ఫరెన్స్ హాల్ లో ఘనంగా నిర్వహించినారు. ముందుగా రెడ్ క్రాస్ సొసైటీ పాలకవర్గసభ్యులు పూలమొక్క అందచేసి శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేసినారు. తరువాత రెడ్ క్రాస్ సిబ్బంది పుష్పగుచ్ఛం అందచేసి, శాలువాతో సన్మానించారు. అనంతరం పరకాల నియోజకవర్గ కార్యకర్తలు బొకేలు, శాలువాతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేశారు. పాలకవర్గ సభ్యులు : డాక్టర్: కె. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రెడ్ క్రాస్ చైర్మన్ విజయ చందర్ రెడ్డి పాలకవర్గ సభ్యులకు చేదోడు వాడుగా ఉంటూ అందరిని కలుపుకొని పోతూ ప్రజలకు సేవ చేసే రెడ్ క్రాస్ కార్యక్రమాలలో ముందు ఉంటారని తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ మాగంటి శేషుమాదవ్ మాట్లాడుతూ స్వతహాగా ఆర్థోపెడిక్ డాక్టర్, హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కొనసాగుతూ అనేక సేవ కార్యక్రమాలలో పాల్గొంటారని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.డాక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ తో పాటు లయన్స్ క్లబ్ లో ఉంటూ అనేక సేవ కార్యక్రమాలలో పాల్గొన్నారని అన్నారు.డాక్టర్. జె. కిషన్ రావు మాట్లాడుతూ రెడ్ క్రాస్ తో పాటుగా తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ లో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గా ఉంటూ తెలంగాణా అన్ని జిల్లాలో క్రికెట్ అభివృద్ధి జరిగే విదంగా చూస్తున్నారని అన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి మాట్లాడుతూ రెడ్ క్రాస్ పాలకవర్గ సబ్యులకు, రెడ్ క్రాస్ సిబ్బంది, పార్టీ అభిమానులను కృత్తతలు తెలియజేశారు. ఇకముందు కూడా పేదలకు సేవ చేసే కార్యక్రమాలలో ముందుంటానని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా పాలకవర్గ సభ్యులు : డాక్టర్: కె. సుధాకర్ రెడ్డి, డాక్టర్ యం. శేషుమాదవ్, డాక్టర్ మాగంటి శేషుమాదవ్, డాక్టర్. సంధ్యారాణి, రెడ్ క్రాస్ డాక్టర్లు : డా . జె. కిషన్ రావు, డా. మొహమ్మద్ తహర్ మసూద్, కొగిల్వాయి గ్రామ చుక్క వనిత మహేందర్ ,గురజాల శ్రీరామ్ రెడ్డి, జంగిలి నాగరాజు, ఆత్మకూరు మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, పరకాల రూరల్ మండల అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్ , సంగెం మండల అధ్యక్షులు దామెరుప్పుల చంద్రమౌళి,16వ డివిజన్ అధ్యక్షులు ప్రసన్న రాంప్రసాద్, 17 వ డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్, మొలుగూరి శ్రీనివాస్ రెడ్ క్రాస్ సంస్థ,పెద్ది వెంకట నారాయణ గౌడ్, వైస్ చైర్మన్ తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 13వ వార్డు కౌన్సిలర్ ముళ్లపాటి విజయలక్ష్మి పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి..

జిల్లా కాంగ్రెస్ పార్టీ

మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య



ఖమ్మం/ వైరా/ ఏప్రిల్ /8 :లోకల్ గైడ్ :అమృత వాటర్ పైప్ లైన్ పనులను పర్యవేక్షిస్తున్నటువంటి 13వ వార్డు కౌన్సిలర్ ముళ్ళపాటి విజయలక్ష్మి పై అకారణంగా దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ సతీమణి నూతి విజయరాణి, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ సతీమణి పువ్వాళ ఇందుమతి పరామర్శించారు. ఈ సందర్భంగా దొబ్బల సౌజన్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మహిళలకు పెద్దపీట వేస్తుందని, మహిళా సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేస్తుందని, ఒక మహిళా ప్రజా ప్రతినిధి మీద ఆగంతుకులు, అల్లరి మూకలు మహిళా కౌన్సిలర్ అని చూడకుండా అకారణంగా దాడి చేసి, అసభ్యంగా ప్రవర్తించి, బూతులు తిట్టిన వారిని కఠినంగా శిక్షించాలని దీనిని కచ్చితంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ల దృష్టికి తీసుకొని వెళ్లి బాధితులను కఠినంగా శిక్షించేలా ప్రయత్నం చేస్తామని తెలిపారు. బాధితులకు శిక్ష పడే వరకు కాంగ్రెస్ పార్టీ తరపున పూర్తి మద్దతు ఉంటుందని, మహిళా విభాగం తరపున అండగా ఉంటామని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మాలోతూ రాందాస్ నాయక్ మహిళా పక్షపాతిగా ఉంటారని, బాధితులకు కఠినంగా శిక్షపడేంతవరకు తను ఎల్లవేళలా మహిళా కౌన్సిలర్ ముళ్ళపాటి విజయలక్ష్మి కి మద్దతుగా ఉంటానని తెలిపారు. జిల్లా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ఈ విషయాన్ని తెలియజేసి బాధితులకు శిక్ష పడేంత వరకు కూడా తను కృషి చేస్తానని తెలిపారు.

## వైరా మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్. కాపా చంద్రకళ మురళీకృష్ణ ఆధ్వర్యంలో,

ఎస్బిఐ ఫౌండేషన్ , సహకారంతో

హెల్త్ సబ్ సెంటర్స్ కి డస్ట్ బిన్స్ అందజేత..



ఖమ్మం / ఏప్రిల్/ 8 /వైరా :లోకల్ గైడ్ :వైరా మున్సిపాలిటీ కార్యాలయం వద్ద, చైర్మన్ డాక్టర్. కాపా చంద్రకళ మురళీకృష్ణ ఆధ్వర్యంలో, ఎస్బిఐ ఫౌండేషన్ , సహకారంతో గండగలపాడు మరియు బ్రాహ్మణపల్లి హెల్త్ సబ్ సెంటర్స్ కి డస్ట్ బిన్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ఐ హాస్పిటల్ నిర్వాహకులు ఉంద్రు శ్యాంబాబు, హాస్పిటల్ సిబ్బంది, మున్సిపాలిటీ సిబ్బంది రామకృష్ణ , వెంకన్న , తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో దూషణాత్మక వ్యాఖ్యలు చేసిన వ్యక్తి అరెస్ట్

-యూట్యూబ్‌లో నటి రేణు దేశాయ్ వీడియోపై అసభ్య కామెంట్

-గుంటూరులో నిందితుడిని అదుపులోకి తీసుకున్న సైబర్ క్రైమ్ పోలీసులు

-సోషల్ మీడియాలో బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని ప్రజలకు హెచ్చరిక



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సోషల్ మీడియా వేదికలో దూషణాత్మక, అసభ్యకర వ్యాఖ్యలు పోస్టు చేసిన కేసును సైబర్‌క్రైమ్ పోలీసులు గుర్తించి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. దర్యాప్తులో భాగంగా, ఈ కేసుకు సంబంధించి నిందితుడిగా గుంటూరు నివాసి చెన్నయ్య రుంజాలా అని గుర్తించారు. అతడు తన ఖాళీ సమయంలో యూట్యూబ్‌లో రీల్స్‌ను తరచుగా వీక్షిస్తుండేవాడు. ఇటీవల నటి రేణు దేశాయ్ వీడియోను చూసిన అనంతరం, తన యూట్యూబ్ ఖాతా ద్వారా దూషణాత్మక, అసభ్యకర వ్యాఖ్యను పోస్టు చేశాడు. ఈ విషయం గుర్తించిన సైబర్‌క్రైమ్ పోలీసులు గుంటూరులో ఉన్న నిందితుడిని అదుపులోకి తీసుకుని, అరెస్టు కారణాలను తెలియజేసి, గచ్చిబౌలి సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విచారణ సమయంలో నిందితుడు ఆ వ్యాఖ్య చేసిన మొబైల్ ఫోన్‌ను సమర్పించాడు. సోషల్ మీడియా వినియోగదారులు బాధ్యతాయుతంగా ప్రవర్తించాలి. దూషణాత్మక, అసభ్యకర లేదా అపకీర్తి కలిగించే వ్యాఖ్యలు పోస్టు చేయకూడదు. సోషల్ మీడియాలో అభ్యంతరకర కంటెంట్ పోస్టు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. ఏవైనా సైబర్ నేరాలపై సమీప సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు లేదా 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలి అని సూచన చేసిన పోలీసులు.

## గణితశాస్త్రంలో పప్పుల అశోక్ కు పీహెచ్.డీ.



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత, గణాంక శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి పప్పుల అశోక్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'హైబ్రిడ్ డీప్ లెర్నింగ్ నమూనాలను ఉపయోగించి క్రిప్టోకరెన్సీ ధర అంచనా: ఒక సమగ్ర తులనాత్మక కాల శ్రేణి విశ్లేషణ' చేసి, ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణాంక శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి. మల్లికార్జునరెడ్డి బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ డాక్టరల్ పరిశోధన, బిట్ కాయిన్ (బీటీసీ), ఎథేరియం (ఈటీహెచ్), బైనాన్స్ కాయిన్ (బీఎన్ బీ) వంటి అత్యంత అస్థిరమైన డిజిటల్ ఆస్తులను అంచనా వేయడానికి అధునాతన పద్ధతులను అన్వేషించినట్టు తెలియజేశారు. ఈ అధ్యయనం సాంప్రదాయ గణాంక నమూనాలు, మెషిన్ లెర్నింగ్ టెక్నిక్ లు, డీప్ లెర్నింగ్ ఆర్కిటెక్చర్లను మూల్యాంకనం చేస్తుందని, అంచనా ఖచ్చితత్వాన్ని మెరుగు పరచడానికి హైబ్రిడ్ మోటల్స్ ను పరిచయం చేస్తుందని వెల్లడించారు. ఈ పరిశోధన ఫలితాల ప్రకారం, హైబ్రిడ్ డీప్ లెర్నింగ్ మోడల్స్- ముఖ్యంగా బిఐఎల్ఎస్ టిఎం- జిఆర్ యు ఫ్రేమ్ వర్క్-ప్రధాన పనితీరు కొలమానాలన్నింటిలో సాంప్రదాయ, స్టాండ్ అలోన్ మోడల్స్ ను గణనీయంగా అధిగమించి, క్రిప్టోకరెన్సీ ధర అంచనాలో మెరుగైన ఖచ్చితత్వం, పటిష్టతను అందిస్తున్నాయని స్పష్టమవుతోందన్నారు. ఈ పరిశోధన, ఆర్థిక అంచనాలలో హైబ్రిడ్ ఏఐ నమూనాల పెరుగుతున్న సామర్థ్యాన్ని ప్రముఖంగా ప్రస్తావిస్తూ, పెట్టుబడిదారులకు, విశ్లేషకులకు, విస్తృత ఫిన్ టెక్ పర్యావరణ వ్యవస్థకు విలువైన అంతర్దృష్టులను అందిస్తుందని తెలిపారు. డాక్టర్ అశోక్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, గణిత, గణాంక శాస్త్ర విభాగాధిపతి డాక్టర జాదవ్ గణేష్, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## చందానగర్ డివిజన్‌లో కొత్త లింక్ రోడ్డు పనులను పరిశీలించిన..చైర్మన్ ఆరెకపూడి గాంధీ

-ఎన్ హెచ్ 65, శ్రీదేవి థియేటర్-అమీన్‌పూర్ వరకు రూ.45 కోట్లతో రోడ్డు విస్తరణ

త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులకు గాంధీ ఆదేశాలు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): చందానగర్ డివిజన్ పరిధిలో జాతీయ రహదారి (ఎన్ హెచ్ 65) భేల్ కల్వర్టు నుండి నాల మీదుగా శ్రీదేవి థియేటర్ రోడ్డు వరకు చేపట్టబోయే నూతన లింక్ రోడ్డు పనులను పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ప్రాజెక్ట్స్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ..ఈ లింక్ రోడ్డు నిర్మాణం ద్వారా ట్రాఫిక్ రద్దీ తగ్గి ప్రజలకు సమయం, ఇంధనం ఆదా అవుతుందని తెలిపారు. పనుల ప్రతిపాదనలు త్వరగా సిద్ధం చేసి వెంటనే ప్రారంభించి, నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. జాతీయ రహదారి (ఎన్ హెచ్ 65) శ్రీదేవి థియేటర్ రోడ్డు నుండి అమీన్‌పూర్ వరకు రూ.45 కోట్ల అంచనాతో 2.7 కిలోమీటర్ల పొడవులో 4 లేన్ ప్రధాన రహదారి, 2 లేన్ సర్వీస్ రహదారి విస్తరణ పనులు చేపట్టడం సంతోషకరమని అన్నారు. పనులలో ఆలస్యం చేయకుండా వేగం పెంచి, పక్క ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు. రోడ్డు విస్తరణ వల్ల ట్రాఫిక్ సమస్యలు తగ్గి ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణం అందుబాటులోకి వస్తుందని, చుట్టుపక్కల కాలనీల ప్రజలకు ఉపశమనం కలుగుతుందని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్యలకు ఇది శాశ్వత పరిష్కారం అవుతుందని పేర్కొన్నారు. మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఇప్పటికే అనేక ఫ్లై ఓవర్లు, అండర్‌బ్రిడ్జిలు, లింక్ రోడ్లు పూర్తి చేశామని గాంధీ తెలిపారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితులలో కూడా అధికారులు, ప్రజల సహకారంతో అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగించడం గర్వకారణమని అన్నారు. ప్రజల ట్రాఫిక్ సమస్యలను పూర్తిగా పరిష్కరించే దిశగా మరిన్ని ప్రత్యామ్నాయ రోడ్లు, మౌలిక వసతుల అభివృద్ధి చేపడతామని గాంధీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం ప్రాజెక్ట్స్ అధికారులు డిఈ శిరీష, నాయకులు, కార్యకర్తలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం...



లోకల్ గైడ్' ఖమ్మం:పోలీస్ శాఖ ఆధ్వర్యంలోని షటిల్ బ్యాడ్మింటన్ కోర్ట్ ప్రారంభించిన పోలీసు కమిషనర్‌స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను సద్వినియోగం చేసుకోవడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. ఖమ్మం పోలీస్ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా సిటీ అర్మడ్ పోలీస్ హెడ్ క్వాటర్స్ ఆవరణలోని ఇటీవల ప్రారంభమైన స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో అత్యాధునిక హంగులతో నూతనంగా నిర్మితమైన షటిల్ బ్యాడ్మింటన్ కోర్ట్ ను బుధవారం పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...పోలీస్ కుటుంబాల కోసం ఆధునిక సౌకర్యాలు, శిక్షణ, కోచింగ్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మానసిక ఉల్లాసంతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. అదేవిదంగా శారీరక దారుఢ్యం కోసం షటిల్ బ్యాడ్మింటన్ కోర్టును పోలీసు సిబ్బందికి అందుబాటులోకి



తెచ్చినట్లు పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది, కుటుంబ సభ్యుల ఆరోగ్యం కోసం ఇటువంటి సౌకర్యాలను కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణంలో అహర్నిశలు కష్టపడి పనిచేసిన పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందిస్తూ ప్రశంస పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు (ఏఆర్) కుమారస్వామి, విజయబాబు, ఏఆర్ ఏసిపి లు సుశీల్ సింగ్, నర్సయ్య, ఎస్బి ఏసిపి మహేష్, సిసిఎస్ ఏసీపీ సర్వర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కామరాజు, శ్రీశైలం,సాంబశివరావు సురేష్, నాగుల్ మీరా, ఇన్స్పెక్టర్లు రాజిరెడ్డి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యంపై విస్తృత అవగాహన అవసరం: వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్08(లోకల్ గైడ్ న్యూస్):ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగం గా హన్మకొండ లోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయం లోని సమావేశ మందిరం లో నిర్వహించిన సురక్షిత మాతృత్వ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య,హనుమకొండ: మహిళల ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన అంశాలపై సమగ్ర అవగాహన కల్పించడం అత్యంత అవసరమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన సురక్షిత మాతృత్వ దినోత్సవ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ, గర్భధారణకు ముందే మహిళల్లో ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రల వినియోగంపై అవగాహన పెంపొందించడం కీలకమని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో వైకల్యాలు, ఆటిజం వంటి సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో, గర్భధారణ ప్రణాళిక దశలోనే సరైన పోషకాహారం, వైద్య సలహాలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశంపై వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. రక్తహీనత (అనీమియా), సికిల్ సెల్ వంటి వ్యాధులపై ప్రజల్లో చైతన్యం పెంచాల్సిన అవసరం ఉందన్నారు. వరంగల్ ప్రాంతంలో హిమోగ్లోబిన్ లోపం కేసులు తక్కువగా ఉన్నప్పటికీ, నిర్లక్ష్యం చేయకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు అవసరమైన అన్ని వైద్య పరీక్షలు, ముఖ్యంగా గర్భస్థ శిశువులో లోపాలను గుర్తించే ౹×ఖీఖీూా స్కానింగ్‌ను నిర్దిష్ట సమయంలో తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు. గర్భిణీల శారీరక ఆరోగ్యంతో పాటు ప్రసవానంతర దశలో మానసిక ఆరోగ్యంపైనా ప్రత్యేక శ్రద్ధ అవసరమని చెప్పారు. శిశువుల తల్లులకు మానసిక ఆరోగ్యం, పోషణపై అవగాహన కల్పించడం ద్వారా కుటుంబ ఆరోగ్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. సిజేరియన్ ప్రసవాల సంఖ్యను తగ్గించి, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించే దిశగా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులను ఆదేశించారు. అలాగే కుటుంబ నియంత్రణపై విస్తృత అవగాహన కల్పించడం ద్వారా తల్లి-శిశు ఆరోగ్యం మెరుగుపరచవచ్చని తెలిపారు. మహిళల ఆరోగ్య పరిరక్షణలో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రజలకు చేరవేయాలని, వైద్య ఆరోగ్య సిబ్బంది మరింత బాధ్యతతో పని చేయాలని ఎంపీ డా. కడియం కావ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, డి ఎం అండ్ హెచ్ ఓ డా.అప్పయ్య తో పాటు పలువురు మహిళా కార్పొరేటర్ లు, సర్పంచ్ లు, మహిళా ఎస్ ఐ లు, ఇతర మహిళా అధికారులు తదితరులు హాజరయ్యారు.

## నిర్ణీత షెడ్యూల్ ప్రకారం యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు పూర్తి చేయాలి



ఖమ్మం' (లోకల్ గైడ్') జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టఅత్యాధునిక వసతులతో పోనేకల్లు లో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణంచదువుతో పాటు క్రీడలను ప్రోత్సహించేలా విద్యార్థులకు అవసరమైన సదుపాయాల కల్పనలిపాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం పోనేకల్ లో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్‌ఖమ్మంపిల్లల ఉజ్వల భవిష్యత్తుకు అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం పాలేరు



నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. ఖమ్మం రూరల్ మండలం పోనేకల్ లో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. నిర్మాణ ప్రాంతాలను తిరుగుతూ పనుల నాణ్యతను, క్షేత్రస్థాయిలో భవనాల నమునా మ్యాప్ లను పరిశీలించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాల వద్ద లింక్, అంతర్గత రోడ్డు, విద్యుత్ సరఫరా ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గం ప్రజలకు ఎంతో మేలు చేకూర్చే విద్యా వ్యవస్థలో ప్రపంచానికి పోటీ పడే విధంగా మన విద్యార్థులను తయారు చేసుకునేందుకు అవసరమైన ప్రణాళికలు, మౌళిక వసతులు ఏర్పాటు చేసుకోవాలని , భవిష్యత్తులో ఉత్తమమైన చదువు అందించే ఉద్దేశంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లను ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు విద్యను అందించేందుకు సమీకృత విద్యా సంస్థలను ఏర్పాటు చేసే సంకల్పానికి అధికారులు సమన్వయంతో పని చేసి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఖమ్మం జిల్లా పరిధిలో ఐదు యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు మంజూరు అయి నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలు విద్యలో సమూలమైన విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వస్తాయని, పేద పిల్లల బంగారు భవిష్యత్తుకు నాణ్యమైన నిర్మాణ పనులతో పూర్తి చేసి సకాలంలో అందించేలాగ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి పనులు పూర్తి చేసి పిల్లలకు అందుబాటులో తీసుకురావాలని, నిర్ణిత షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని, పనుల పురోగతి వివరాలను ఎప్పటి కప్పుడు నివేదికలు అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఇఇ బుగ్గయ్య, ఖమ్మం రూరల్ మండల తహసీల్దారు యం. వినయేందర్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే , మేయర్..

వడ్డేపల్లిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నాం..



హనుమకొండ టౌన్,ఏప్రిల్ 08(లోకల్ గైడ్ న్యూస్):పదేళ్లలో పడకేసిన పనులకు శ్రీకారం చుట్టాం..బుధవారం రోజున హనుమకొండ వడ్డేపల్లి లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని వడ్డేపల్లి ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించినట్లు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. పదేళ్లుగా నిర్లక్ష్యానికి గురైన వడ్డేపల్లి ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలోకి తీసుకువస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. బుధవారం 60వ డివిజన్ పరిధిలోని వడ్డేపల్లిలో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , బల్దియా మేయర్ గుండు సుధారాణి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత పదేళ్లలో వడ్డేపల్లి అభివృద్ధి కోసం ఎలాంటి కృషి జరగలేదని, ప్రజా పాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఈ ప్రాంతంపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. దవాఖాన, స్మశాన వాటిక, అంతర్గత రహదారులు, సైడ్ డ్రైనేజీలు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధిని దశలవారీగా చేపట్టామని పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాలలో రాజకీయ పక్షపాతం ఉండదని, అన్ని డివిజన్‌లలో సమానంగా నిధులు కేటాయిస్తున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. బిజెపి, బి ఆర్ ఎస్ , పార్టీలు ప్రాతినిధ్యం వహిస్తున్న వార్డులపైనా ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నామని తెలిపారు. గతంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్పొరేటర్లు ఉన్నప్పటికీ అభివృద్ధికి సరైన సహకారం అందలేదని విమర్శించారు. అయితే ప్రస్తుతం ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాలలోనే ప్రతి డివిజన్‌కు సమపాళ్లలో నిధులు కేటాయించి, అభివృద్ధి పనులను వేగవంతం చేశామని తెలిపారు. పూర్తి గ్రామీణ వాతావరణం కలిగిన వడ్డేపల్లి, శాయంపేట, సోమిడి ప్రాంతాలను నగరంలోని ప్రధాన కాలనీలకు దీటుగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు కొనసాగిస్తామని, ప్రతి కుటుంబానికి మౌలిక సదుపాయాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఇంటింటికి సిపిఐ అన్న నినాదంతో చేయూత.



మిర్యాలగూడ ఏప్రిల్ 8 (లోకల్ గైడ్ తెలంగాణ)భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఇంటింటికి సిపిఐ అన్న నినాదంతో ఉద్యమాలకు పోరాటాలకు చేయూతగా అందరూ ఆదరించాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు.వెంకటేశ్వర్లు అన్నారు భారత గడ్డపై వందేళ్లు పూర్తి చేసుకొని దేశాన్ని మతోన్మాద కార్పొరేట్ కబంధహస్తాల నుండి విముక్తి చేసి సమ సమాజం స్థాపనకై రాజీలేని పోరాటాలు చేస్తున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అన్నారు కార్మిక రైతు మహిళా విద్యార్థి యువజన తదితర ప్రజా సంఘాలు నిర్మించి వెట్టి చాకిరి విముక్తి కార్మికులను కర్షకులను దోపిడి నుండి విముక్తి చేయడానికి పోరాటాలు చేస్తున్న పార్టీ సిపిఐ నిరంకుశ నిజామును గద్దదించడానికి సాగిన మహోత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణ త్యాగాలతో 3000 గ్రామాలను విముక్తి 10 లక్షల ఎకరాల భూమిని పంచిన ఘనమైన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ ది అని వారన్నారు ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల ప్రజా వ్యతిరేక విధానాలకు అమలు చేస్తూ రైతుల హక్కులను కాలరాశి విధంగా మూడు రైతు చట్టాలను తీసుకొచ్చింది అదేవిధంగా కార్మిక హక్కులను హరించే నాలుగు కార్మిక కోడలు విద్య ప్రైవేటీకరణ ఉద్యోగ అవకాశాలను కల్పించకపోవడం నరిగ ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా మార్చివేసింది ప్రభుత్వ రంగ సంస్థలను ఎల్ఐసి బ్యాంకులు టెలికం ఘనులు చివరకు రక్షణ రంగాన్ని కూడా ప్రైవేటుపరం చేస్తూ ఆదాని అంబానీ లాంటి కార్పొరేటు పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నారు. ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహిస్తూ కాంట్రాక్టు విధానాన్ని అమలు చేస్తున్నారని వారన్నారు నీళ్లు నిధులు నియామకాలు కొరకు పోరాడి 1200 వందల మంది అమరవీరుల త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ ఆశయాలు నేటికీ నెరవేరలేదని వారన్నారు ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని చిత్తశుద్ధితో కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆర్ గ్యారంటీలను అన్నిటిని అమలు చేయాలని వారు అన్నారు ఇంటింటికి సిపిఐ అనే నినాదంతో ప్రజల వద్దకు పోయి ప్రజల సమస్యలను తెలుసుకొని ఈ ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల మీద భవిష్యత్తులో పోరాటాలు చేయవలసిన అవసరం కమ్యూనిస్టు పార్టీల మీద ఉన్నదని వారన్నారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య గ్రామ కార్యదర్శి గువ్వల మట్టయ్య దేవరకొండ చంద్రమౌళి చిలకల గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సి పి

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 08 (లోకల్ గైడ్ న్యూస్):బుధవారం రోజున వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ముల్కనూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ , సిబ్బంది పనితీరును సీపీ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, గ్రామీణ ప్రజల్లో సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించాలని, డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే "ూతీతీఅజవ ూశ్రీఅజవ" కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగహన కల్పిస్తూ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. స్టేషన్ రికార్డులను పరిశీలించిన కమిషనర్ మాట్లాడుతూ గ్రామాల హిస్టరీ షీట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, అధికారులు, సిబ్బంది గ్రామాల పర్యటనలను తరచుగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో , సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, ఎల్కతుర్తి సిఐ పులి రమేష్, ఎస్. ఐ రాజు పాల్గొన్నారు.


## రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసే వారిపై కఠిన చర్యలు: ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య



నారాయణపేట ఏప్రిల్ 8(లోకల్ గైడ్:రాంగ్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ ఎస్సై కృష్ణ చైతన్య స్పష్టం చేశారు. బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఓల్డ్ బస్టాండ్ పరిసర ప్రాంతంలో ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భం గా రాంగ్ సైడ్‌లో వాహనాలు నడుపుతున్న పలువురు వాహనదారులను గుర్తించి నిలిపివేసి, వారికి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ తనిఖీల్లో, రోడ్డు భద్రతా నియమాలను ఉల్లంఘించిన వారికి హెచ్చరి కలు జారీ చేయడంతో పాటు, కొంతమందిపై చట్ట పరమైన చర్యలు కూడా తీసుకున్నారు. ఈ సంద ర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య మాట్లాడుతూ రాంగ్ సైడ్ డ్రైవింగ్ వల్ల ప్రమాదా లు జరిగే అవకాశాలు ఎక్కు వగా ఉంటాయని తెలిపారు. చిన్న తప్పిదం కూడా ప్రాణాం తక ప్రమాదాలకు దారితీ స్తుందని పేర్కొన్నారు. ప్రతి వాహనదారు ట్రాఫిక్ నిబం ధనలు తప్పనిసరిగా పాటిం చాలని సూచించారు. ప్రత్యేకంగా యువత నిర్లక్ష్యంగా వాహనాలు నడపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం తప్పనిస రిగా ఉండాలని సూచించా రు. రోడ్డు పై శాంతి భద్రతల కోసం ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా వ్యవహరించా లన్నారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్, అధిక వేగం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి ఉల్లంఘనలపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరిం చారు. ప్రజల భద్రత కోసమే ఈ చర్యలు చేపడుతున్నా మని, అందరూ సహకరిం చాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీలకు నామినేటెడ్ పదవుల్లో 50 శాతం అవకాశం కల్పించాలి

బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్



మిర్యాలగూడ ఏప్రిల్ 8 (లోకల్ గైడ్ తెలంగాణ )జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు త్వరలో భర్తీ చేసే నామినేటెడ్ పదవుల్లో 50 శాతం అవకాశం కల్పించాలని ఈరోజు గాంధీభవన్ లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని కలిసి విజ్ఞప్తి చేసినట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ పేర్కొన్నారు ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ గత ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికల సందర్భంగా బీసీలకు ఎమ్మెల్యే ఎంపీ టికెట్లు అడిగితే గెలుపు గుర్రాలకి టికెట్లు ఇస్తామని చెప్పి బీసీలకు ఎక్కువ టికెట్లు ఇవ్వలేదని అధికారంలోకి వచ్చిన తర్వాత నామినేటెడ్ పదవుల్లో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పి ఇప్పుడు అది కూడా చేయడం లేదని ఏదో తూ తూ మంత్రంగా ప్రాధాన్యత లేని పదవులను బీసీలకు కట్టబెడుతూ కేవలం ఒకే ఒక కులానికి అన్ని పదవులు కట్టబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీకి సంబంధం లేని అగ్రకులాల వ్యక్తులకు కార్పొరేషన్ పదవులు కట్టబెడుతూ పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీని నమ్ముకున్న బీసీలకు మాత్రం మొండి చేయి చూపిస్తున్నారని అన్నారు. టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సానుకూలంగా స్పందిస్తూ మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 50 శాతం పైగా మున్సిపల్ కౌన్సిలర్లను చైర్మన్ లను చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని తెలిపారు. త్వరలో భర్తీ చేసే నామినేటెడ్ పదవుల్లో కూడా బీసీలకు అధిక ప్రాధాన్యతను ఇస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి జేఏసీ చైర్మన్ బొల్లేపల్లి స్వామి గౌడ్,ఏకుల లక్ష్మి అమృతం,కుర్మటి రాకేష్‌కిన్నెర ప్రభు,నక్క శ్రీశైలం యాదవ్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన ఆర్టీసీ రవాణా సదుపాయాలు ప్రయాణికులు వినియోగించుకోవాలి

- తెలంగాణ ఆర్టీసీ ప్రవేశపెట్టిన ప్రధాన బస్సు సేవలు మహిళలు కూలీలు బస్సు చార్జీల భారం నుండి ఉపశమనం
- మహాలక్ష్మి ఉచిత బస్సు సేవలు ద్వారా మహిళలు వినియోగించుకోవాలి
- స్కూల్ పిల్లలకు, కాలేజీ విద్యార్థిలకు ఉద్యోగాలకు వెళ్లే వారికి మంచి టైమ్ కు అవకాశం.

వికారాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ నమ్రత




వికారాబాద్ జిల్లా, లోకల్ గైడ్ తెలంగాణ : తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం డిసెంబర్ 9న 2023న మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణాన్ని వికారాబాద్ ఆర్టీసీ మేనేజర్ నమ్రత ఒక ప్రకటనలో తెలిపారువికారాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ మాట్లాడుతూ.....వికారాబాద్ నుండి పరిగి (వయా నస్కల్) వరకు నడిచే ఆర్టీసీ బస్సులలో, ఒక బస్సు రోజుకు సుమారు 14 ట్రిప్పులు నిర్వహించవలసి ఉండగా, ప్రతి ట్రిప్పులో 20కి పైగా స్టాపులు ఉండటం మరియు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి స్కీం ఉచిత బస్ ప్రయాణం వల్ల ప్రయాణికుల రద్దీ పెరగడం కారణంగా అన్ని స్టాపుల వద్ద బస్సులను ఆపడం సాధ్యంకావడం లేదు. అందువల్ల, సేవలను సమయపాలనతో కొనసాగించేందుకు మరియు ప్రయాణికుల సౌకర్యార్థం, కొన్ని చిన్న మరియు దగ్గర దగ్గరలో ఉన్న స్టాపులను కుదించి తగ్గించడమైనది. కింది స్టాపుల వద్ద బస్సులను ఆపాలని అన్నారు. ఎన్టీఆర్ చౌరస్త,వికారాబాద్ బస్ డిపో ఎన్నేపల్లి వికారాబాద్ కలెక్టర్ ఆఫీస్ సూర్య ప్రకాష్ కాలని బూరుగుపల్లి గుడుపల్లి చిట్టెంపల్లి,గొట్టిముక్కుల నస్కల్ రుకుంపల్లి గేట్ పరిగి పోలీస్ స్టేషన్ మల్లెముని గూడ,పరిగి గవర్నమెంట్ హాస్పిటల్,పరిగి కోర్ట్‌పరిగి బస్ స్టేషన్‌ప్రయాణికులు ఈ ప్రధాన స్టాపులను ప్రజలు వినియోగించుకోవలసిందిగా వికారాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ నమ్రత తెలిపారు.

## కేసులతో భయపెట్టాలనే కుట్రలు..
# బీఆర్ఎస్ ధీటుగా ప్రతిస్పందన

-మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో రవి యాదవ్ హాజరు..లిఖితపూర్వక వివరణ సమర్పణ

-కేసులు కాదు..ప్రజలే మా బలం..రవియాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) రాష్ట్ర నాయకుడు మరబోయిన రవి యాదవ్ బుధవారం మియాపూర్ పోలీస్ స్టేషన్ కు హాజరై, తనపై నమోదైన కేసుకు సంబంధించి జారీ చేసిన నోటీసుకు లిఖితపూర్వక వివరణ సమర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ లీగల్ టీమ్ సభ్యుడు అడ్వకేట్ లక్ష్మణ్‌తో కలిసి మియాపూర్ సీఐకి అధికారిక రిప్లై లెటర్ అందజేశారు. ఎమ్మెల్యే అరికాపూడి గాంధీ అనుచరులు నమోదు చేసిన తప్పుడు కేసును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, బీఆర్ఎస్ లీగల్ టీమ్ తెలంగాణ హైకోర్టు, భారత సుప్రీంకోర్టు తీర్పులను పోలీసులకు సమర్పించింది. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ.."ప్రజల సమస్యలు లేవనెత్తితే కేసులు పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటైంది. ఒక్క కేసు పెడితే భయపడతామనుకుంటే అది వారి అజ్ఞానం. మేము భయపడే వాళ్లం కాదు..చట్టపరంగా కూడా, ప్రజల మధ్య కూడా పోరాటం కొనసాగుతుందిడ ఎంత కేసులు పెట్టినా వెనక్కి తగ్గేది లేదు! అని స్పష్టం చేశారు. రవి యాదవ్‌కు మద్దతుగా శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా మియాపూర్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఐక్యతను చాటారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ శుభరాజ్, వాల హరీష్ రావు, ఎర్రబెల్లి సతీష్ రావు, నవతా రెడ్డి, గోపురాజు శ్రీనివాస్, రామకిషన్ గౌడ్, రోజా, కిరణ్, విజయ్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఆర్. కార్తికేయ, అలావుద్దీన్ పటేల్, సురేష్ యాదవ్, శ్రీకాంత్, సంగారెడ్డి, షేక్ జమీర్, శివరాజ్ ముదిరాజ్, మల్లేష్, గణేష్ రెడ్డి, మజిత్, సంతోష్ నాయుడు, ముజీబ్, శ్రీనివాస్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జున ఉన్నత పాఠశాలలో
## మహిళల కోసం ఉచిత టైలరింగ్ శిక్షణ ప్రారంభం

-స్వయం ఉపాధి లక్ష్యంగా మదర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం

-200కు పైగా మహిళల స్పందన..మరింత విస్తరణకు ప్రణాళికలు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): రాయదుర్గం, దర్గా ప్రాంతాలలో మదర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళల స్వయం ఉపాధి కోసం ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమం నాగార్జున ఉన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి ఎ. భరత్ కుమార్ గౌడ్ సహకారం అందించారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేలా, ఆర్థికంగా స్వయం సమృద్ధిని సాధించేలా ఒక మంచి అవకాశాన్ని కల్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన మహిళలు ఉత్సాహంగా తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మదర్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ సంధ్యా రెడ్డి హాజరై మాట్లాడుతూ..మహిళల అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ శిక్షణ ఒక గొప్ప అవకాశమని, ప్రతి మహిళ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. శిక్షణకు అవసరమైన 13 రకాల సామగ్రిని పూర్తిగా ఉచితంగా అందజేస్తామని ఎ.భరత్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇప్పటికే 200కు పైగా మహిళలు నమోదు చేసుకోవడం విశేషమని, ఇంకా మరెందరో ఆసక్తి చూపుతున్నారని చెప్పారు. భవిష్యత్తులో నానక్ రామ్ గూడ ప్రాంతంలో కూడా ఇలాంటి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మహిళలందరూ ఈ అవకాశాన్ని వినియోగించు కొని స్వయం ఉపాధిని పొందాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

## ప్రజా నాట్యమండలి జిల్లా నూతన అధ్యక్షులుగా
## నాంపల్లి చంద్రమౌళి. ప్రధాన కార్యదర్శిగా కుమ్మరి శంకర్.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 8. (లోకల్ గైడ్).ప్రజానాట్యమండలి నల్లగొండ జిల్లా 8వ మహాసభలు టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ప్రజానాట్యమండలి జిల్లా నూతన అధ్యక్ష కార్యదర్శులుగా నాంపల్లి చంద్రమౌళి ,కుమ్మరి శంకర్ ఏకగ్రీవంగా రెండవసారి ఎన్నిక కావడం జరిగింది. మరో 32 మంది జిల్లా కమిటీ సభ్యుల్ని ఎన్నుకోవడం జరిగింది. 13 మందితో జిల్లా కార్యదర్శి వర్గం సభ్యులని ఎన్నుకున్నారు.ఆమనగంటి ఐలయ్య, మాద సైదులు, చింతల విజయ, పల్ల ప్రసాద్, పుట్టల సైదులు, చిలుకూరి బిక్షం,వల్లూరి శ్రీశైలం, మేడి అంజమ్మ, కమలాపురం సుమలత, 13 మందితో జిల్లా కార్యదర్శివర్గం ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభల్లో కళాకారులపై పలు తీర్మానాలు చేయడం జరిగింది .ముఖ్యంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో మినీ రవీంద్ర భారతి ఏర్పాటు చేయాలని జానపద వృత్తి కళాకారులకి పెన్షన్లు, బస్సు పాసులు, రైలు పాసులు కళాకారులు అందరికీ అన్ని ప్రభుత్వ పథకాలు వర్తింపచేసి సంస్కృతిక సారధి కళాకారుల్లాగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి కళాకారులను గుర్తించి ప్రభుత్వమే అన్ని శాఖల్లో సామాజిక అంశాలపై ఆరోగ్యంపై చదువుపై ఇతర అన్ని పథకాలపై ప్రచారం కోసం వేతనాలు ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని తీర్మానించడం జరిగింది.కర్తవ్యాలు కొత్త ప్రాంతాలకు కొత్త తరాలకు విస్తరించాలని మండల కమిటీ నిర్మాణం పరిస్థితి చేయాలని, మండల కేంద్రాల బలోపేతం చేయాలని, గ్రామ కమిటీల నిర్మాణం చేయాలని కొత్త కార్యకర్తలను గుర్తించి తయారుచేసి శిక్షణ ఇవ్వాలని ప్రజా ఉద్యమాలలో మమేకం కావాలని కళాకారులు కళారూపాలని తప్పించుకోవాలని వృత్తి జానపద కళాకారులు కళారూపాల అభివృద్ధి చేసుకోవాలని ఈ సందర్భంగా కర్తవ్యాలు చెప్పడం జరిగింది. జిల్లా కమిటీ సభ్యులుగా పోలేని నగేష్,దండు శంకర్, జిట్ట స్వామి,పందిరి దేవదానం, చిట్టిపాక విజయంధర్,పొలె రమణ, మొగిలి మాధవి ,అరుణ జ్యోతి ,గోగు అంజయ్య, మరో 10 మందితో మొత్తం 32 మందిని జిల్లా కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఖమ్మం..



లోకల్ గైడ్' ఖమ్మం జిల్లా:నంబర్ ప్లేట్ లేకుండా రోడ్లపై తిరుగుతున్న వాహనాలపై స్పెషల్ డ్రైవ్: ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ద్విచక్ర వాహనాలకు నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. నగరంలో సరైన నంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలపై ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ ద్వారా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. చైన్ స్నాచింగ్ వంటి నేరాలు పాల్పడి తప్పించుకునేందుకు నంబర్ ప్లేట్ లేకుండా తిరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు పర్యవేక్షణలో ముమ్మర తనిఖీ చెప్పటారు. సరైన నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ వద్ద వాహనదారులకు 14 వేల రూపాయలు, రాంగ్/ అపోజిట్ డ్రవింగ్ చేస్తున్న వాహనాలకు 17 వందల రూపాయలు వరకు జరిమానా విధించి, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించి, సరైన నెంబర్ ప్లేట్లు తెచ్చుకొని అమర్చిన వాహనాలకు వెసులుబాటు కల్పించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం నిర్లక్ష్యంగా రోడ్లపై వాహనాలు నిలపడం ద్వారానే జరుగుతున్నాయని, అదేవిదంగా మైనర్ పిల్లలకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వరాదని, రోడ్లపై తిరిగే వాహనాలకు తప్పనిసరిగా అన్ని ధ్రువీకరణ పత్రాలు ఉండాలని, ప్రతీ వాహనదారుడు హెల్మెట్ ధరించాలని సూచించారు. పెండింగ్ ఛానళ్లు చెల్లించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ పోలీసులు తీసుకుంటున్న ట్రాఫిక్ నిబంధనలకు ప్రజలు సహకరించాలని కోరారు.

## బాల్య వివాహాల నివారణపై
## కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి





లోకల్ గైడ్ ' ఖమ్మంఈ రోజు తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (౦+ూజూజ=) చైర్‌పర్సన్ శ్రీమతి సీతా దయాకర్ రెడ్డి గారు మరియు కమిటీ సభ్యులు ఖమ్మం జిల్లాను సందర్శించారు.ఈ సందర్భంగా రఘునాథపాలెం మండలంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, ఆంగన్‌వాడీ టీచర్లు మరియు ఇతర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం జిల్లా సంక్షేమాధికారి శ్రీమతి వేల్పుల విజేత అధ్యక్షుతన నిర్వహించారు.సమావేశంలో బాలల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాల నివారణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, పిల్లల విద్య హక్కు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. గ్రామ స్థాయిలో గ్రామ బాలల పరిరక్షణ కమిటీలు (ఎజూజం) మరింత చురుకుగా పనిచేసి, బాలల సమస్యలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా సంక్షేమాధికారి శ్రీమతి వేల్పుల విజేత మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో బాల్య వివాహాల నివారణకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. త్వరలోనే రఘునాథపాలెం మండలాన్ని బాల్య వివాహ రహిత మండలంగా అభివృద్ధి చేస్తామని వెల్లడించారు.దీనికి స్పందించిన సర్పంచులు కూడా తమ సంఘీభావాన్ని వ్యక్తం చేస్తూ, గ్రామ స్థాయిలో బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టేందుకు కట్టుబడి పనిచేస్తామని హామీ ఇచ్చారు.జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు మాట్లాడుతూ జిల్లా లోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులను పటిష్టం గా బాలల రక్షణ కోసం పనిచేసేలా, బాలల హక్కులను తెలియచేసేలా ప్రణాళికా బద్దం గా ముందుకు తీసుకెళ్తామని తెలియచేసారు..జిల్లా ఆరోగ్య శాఖ అధికారి శ్రీ రామారావు మాట్లాడుతూ పోలియో రహిత జిల్లా గా ఖమ్మం జిల్లా ఉందని, ఆరోగ్యమైన బాలలను తయారు చేయడం లో మా వైద్య ఆరోగ్య శాఖ పని చేస్తుందని తెలియ చేశారు బాలల హక్కుల కమిటీ మెంబెర్ శ్రీమతి చందన మాట్లాడుతూ బాల్య వివాహలను అరికట్టాలని దాని కొరకు ప్రతి సర్పంచ్ దగ్గర బడికి వెళ్లే పిల్లలు ఎంతమంది... బడికి వెళ్ళని పిల్లలు ఎంతమంది, స్కూల్ మానివేసిన పిల్లలు ఎంతమంది అనే లెక్క తప్పకుండా ఉండాలని దాని ఆధారం గా బాలల పరిరక్షణ ప్రణాళికలు తయారుచేయాలనీ తెలియచేసారు..మరొక సభ్యురాలు సరిత మాట్లాడుతూ తల్లిదండ్రులు, టీచర్స్ ఎంత ముఖ్య భూమిక పోషిస్తారో, గ్రామ పెద్దలు గా సర్పంచులు కూడా పిల్లల పరిరక్షణ బాధ్యత తీసుకోవాలని కోరారు జిల్లాలోని ఎజూజలు సమర్థవంతంగా పనిచేస్తున్నందుకు చైర్‌పర్సన్ గారు సంతృప్తి వ్యక్తం చేసి, జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు.

# దానవాయిగూడెంలో
# ఇందిరమ్మ చీరల పంపిణీ



లోకల్ గైడ్' ఖమ్మం:రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు అందజేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి ఖమ్మం రూరల్‌లి రాష్ట్ర ప్రభుత్వం మంజురుచేసిన ఇందిరమ్మ చీరలను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం దానవాయిగూడెంలో రేషన్ కార్డులు ఉన్న లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా..రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుశీబూరు దయాకర్ రెడ్డి తో కలిసి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, ఇతర సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా చూస్తోశీదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొండల్ జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ హరినాధ బాబు, కార్పొరేటర్ లలితారాణి, చల్లా కృష్ణ, జంగం భాస్కర్, కృష్ణ గౌడ్, భట్టపోతుల కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. తల్లంపాడు వద్ద అమ్మ హోటల్ కు శ్రీకారంతల్లంపాడు వద్ద ప్రధాన రహదారి వెంట నూతనంగా అమ్మ హోటల్ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం చేపట్టగా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి హాజరై.. యాజమాన్యానికి శు భాకాంక్షలు తెలిపారు. నమ్మకం, నాణ్యతలో ఇప్పటికే పేరొందిన అమ్మ హోటల్.. ఇక్కడ కూడా అంతే విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

## బ్యాంకులు, ఏ టి ఎంల వద్ద
## అప్రమత్తత ఉండాలి: సీఐ శివశంకర్



నారాయణపేట ఏప్రిల్ 8 లోకల్ గైడ్':బ్యాంక్ ల వద్ద ఏ టి ఎం ల వద్ద అప్రమత్తంగా ఉండాలని నారాయణపేట సి ఐ శివ శంకర్ తెలిపారు. నారాయణ పేట జిల్లా కేంద్రం లో బుధవా రం పోలీసు అధికారులు బ్యాంకులు, ఏటీఎంల వద్ద ఆకస్మిక తనిఖీలు నిర్వహిం చి కస్టమర్లకు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ తనిఖీలు నారాయణపేట సీఐ శివశంకర్, ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా అధికారులు పలు బ్యాంకులను సందర్శించి, అక్కడికి వచ్చే కస్టమర్లతో మాట్లాడి నగదు లావాదేవీల సమయంలో పాటించాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ముఖ్యంగా పెద్ద మొత్తంలో నగదు డ్రా చేసి ఇంటికి తీసుకెళ్లే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అధికారులు మాట్లాడుతూ బ్యాంకులు, ఏటీఎంల వద్ద రోజూ పెద్ద సంఖ్యలో ప్రజలు లావాదేవీలు నిర్వహిస్తున్న నేపథ్యంలో దొంగలు కస్టమర్లను లక్ష్యంగా చేసుకుంటున్నారని తెలిపారు. ముఖ్యంగా అధిక మొత్తంలో నగదు డ్రా చేసే వారిని గమనించి, వారి వెంట వెళ్లి మార్గమధ్యలో దొంగతనాలకు పాల్పడే ఘటనలు పెరుగుతున్నాయని హెచ్చరించారు.కస్టమర్లు తప్పనిసరిగా ఈ క్రింది జాగ్రత్తలు పాటించాలని సూచించారుఏటీఎం వద్ద అపరిచితులకు కార్డు ఇవ్వకూడదుఏటీఎం పిన్ నెంబర్ ఎవరితోనూ పంచుకోకూడదుఅపరిచితులు చెప్పే మాటలను నమ్మరాదుఅధిక మొత్తంలో డబ్బులు తీసుకెళు తున్నప్పుడు ఒంటరిగా కాకుండా ఇద్దరు లేదా ముగ్గురు కలిసి వెళ్లాలిడబ్బులు తీసుకున్న వెంటనే నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా జాగ్రత్తగా ఇంటికి చేరుకోవాలిఇంకా బ్యాంకు పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అలాగే సైబర్ నేరాలు జరిగి అకౌంట్లు డబ్బులు పోతే వెంటనే గోల్డెన్ అవర్స్ లో 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు.ప్రజల భద్రత కోసం పోలీసులు నిరంతరం చర్యలు తీసుకుంటున్నారని, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉంటేనే ఇలాంటి నేరాలను పూర్తిగా నివారించగలమని అధికారులు తెలిపారు.

## కర్ణాటక మహిళా అండర్
## 15 జోనల్ క్రికెట్ జట్టుకు శ్రద్ధా ఎంపిక



నారాయణపేట ఏప్రిల్ 8 ( లోకల్ గైడ్': నారాయణపేట జిల్లా కృష్ణ మండలం గురు జాల్ గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి అంజినమ్మ మనవరాలు, టిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు సూరజ్ పటేల్ కుమార్తె శ్రద్ధ మాలి పాటిల్ కర్ణాటక అండర్-15 మహిళా క్రికెట్ జోనల్ స్థాయిలో ఎంపిక కావడం విశేషం. చిన్న వయస్సులోనే క్రీడా రంగంలో ఆమె సాధిం చిన ఈ విజయం, ఆమె కష్ట పడి చేసిన సాధనకు అంకిత భావానికి ప్రతిఫలంగా నిలి చింది.ఈ సందర్భంగా ఆమెకు గ్రామస్తులు హృద యపూర్వక అభినందనలు తెలిపారు. ఆమె ఇలాంటి విజయాలను మరింత సాధిస్తూ, రాష్ట్ర స్థాయి నుండి జాతీయ స్థాయికి ఎదిగి దేశానికి గౌరవం తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరారు. ఆమె ప్రతిభ పట్టుదల భవిష్యత్తు లో మరిన్ని ఉన్నత శిఖరాల నుఅందుకుంటుందని నాకు నమ్మకం వ్యక్తం చేశారు. ఆమెకు మార్గదర్శక త్వం అందించిన జై విజయ క్రికెట్ అకాడమీ, రాయచూర్ చైర్మన్ శ్రీనివాస నాయక్ కోచ్ , అలాగే ముత్తు సిద్ధలింగయ్యకి యాదగిరి , సహకరించిన ప్రతి ఒక్కరికీ నా సూరజ్ పాటిల్ కృత్ఞతలుతెలిపారు..ఇలాంటి విజయాలు మరెందరికో ప్రేర ణగా నిలవాలని అన్నారు.

## బి ఆర్ ఎస్ లో చేరిన బిజెపి నాయకుడు నాగరాజ్



నారాయణపేట ఏప్రిల్ 8 లోకల్ గైడ్': నారాయణపేట జిల్లా కృష్ణ మండలం బిజెపి సీనియర్ నాయకులు నగరాజ్ కులకర్ని బుధవారం మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.కులకర్ణికీబిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆహ్వానించారు.ఈ కార్య క్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు శివరాజ్ పాటిల్,కుసుమూర్తి సర్పంచ్ మోనేష్ ,మాజీశివప్ప,నాగరాజ్,అన్వర్ హుస్సేన్, మన్నన్,తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు టీవీ ఏఈ ఆధ్వర్యంలో ధర్నా.

మద్దతు తెలిపిన సిఐటియు విద్యుత్ సంస్థల కార్మిక సంఘాలు.



మిర్యాలగూడ ఏప్రిల్ ( లోకల్ గైడ్ తెలంగాణ ) గత రెండు దశాబ్దాల నుండి విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను ప్రభుత్వం రెగ్యులర్ చేయకుండా తమ జీవితాలతో చెలగాటమాడుతుందని దాన్ని నిరసిస్తూ స్థానిక సబ్‌స్టేషన్ ముందు తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. బుధవారం నాడు జరిగిన ఈ ధర్నాకు సీఐటీయూ విద్యుత్ కార్మిక సంస్థలైన 2117 యూనియన్ టి ఆర్ యు ఎస్ కే జూనియర్ 327 యూనియన్ తన మద్దతు తెలిపాయి. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మల్లేష్ గౌతమ్ రెడ్డి లు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో 23000 పైగా పనిచేస్తున్న బిల్ కలెక్టర్లు కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేస్తున్నట్టుగా టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిందని ఇప్పటివరకు కూడా ఇట్టి కార్మికులను రెగ్యులర్ చేయలేదని వారు తెలిపారు 23,000 మందిలో ఇప్పటికీ కొంతమంది చనిపోగా మరికొందరు రిటైర్డ్ అయ్యారని మిగిలిన 18,000 మందికి ఇప్పటికీ రెగ్యులర్ కాకపోవడం విచారకరమన్నారు. వీరిలో అత్యధికులు ఐటిఐ చేసిన వారు అధిక విద్య అర్హతలు కలిగిన వారు ఉన్నారని అలాంటి వారిని రెగ్యులర్ చేయకపోవడం విచా రకరమన్నారు. విద్యా అర్హతలు ఉన్నవారికి కన్వర్షన్ చేయలేదని, జీవో ఎంఎస్ నెంబర్ 11 ప్రకారం కనీస వేతనం కూడా ఇవ్వడం లేదని బిల్ కలెక్టర్లకు ఇస్తున్న పీస్ రేట్ విధానాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సంస్థలోని వివిధ యూనియన్ల నాయకులు ఎన్ రాము ఆదిరెడ్డి సైదులు రాజేశ్వర్ ఫస్ట్ యుద్దీన్ సిఐటి యు నాయకులు రవి నాయక్ సిపిఎం నాయకులు మంగారెడ్డి సైదులు పరశురాములు పాల్గొన్నారు.

## ఘనంగా నిమ్మల ధాత్రీనాథ్ గౌడ్ జన్మదిన వేడుకలు

-మియాపూర్‌లో అభిమానుల సందడి..కేక్ కట్ చేసి శుభాకాంక్షలు

-ప్రజాసేవలో ముందుండే నాయకుడికి అభినందనలు వెల్లువ

-సేవా కార్యక్రమాలతో ముందుకు సాగాలని ఆకాంక్ష



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ఎన్ఎంజీ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు, హఫీజ్‌పేట్ డివిజన్ యువనాయకుడు నిమ్మల ధాత్రీనాథ్ గౌడ్ జన్మదిన వేడుకలు బుధవారం మియాపూర్‌లోని ఆయన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై కేక్ కట్ చేసి, శాలువాలు కప్పి తమ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ధాత్రీనాథ్ గౌడ్ ఎటువంటి స్వార్థం లేకుండా ప్రజల సమస్యలను పరిష్కరించే నాయకుడని కొనియాడుతూ, ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనప్రియ శ్రీనివాస్, గౌతమ్, హరికృష్ణ, రామకృష్ణ, సుధాకర్, సుధీర్, విజయ్, విష్ణు, శ్రీచరణ్, తరుణ్, విల్సన్, తదితరులు పాల్గొన్నారు.

## దానవాయిగూడెంలో ఇందిరమ్మ చీరల పంపిణీ


రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు అందజేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం రూరల్ రాష్ట్ర ప్రభుత్వం మంజురుచేసిన ఇందిరమ్మ చీరలను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం దానవాయిగూడెంలో రేషన్ కార్డులు ఉన్న లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా..రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుశీబూరు దయాకర్ రెడ్డి తో కలిసి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, ఇతర సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా చూస్తోశీదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొండల్ జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ హరినాధ బాబు, కార్పొరేటర్ లలితారాణి, చల్లా కృష్ణ, జంగం భాస్కర్, కృష్ణ గౌడ్, భట్టపోతుల కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. తల్లంపాడు వద్ద అమ్మ హోటల్ కు శ్రీకారంతల్లంపాడు వద్ద ప్రధాన రహదారి వెంట నూతనంగా అమ్మ హోటల్ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం చేపట్టగా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి హాజరై.. యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. నమ్మకం, నాణ్యతలో ఇప్పటికే పేరొందిన అమ్మ హోటల్.. ఇక్కడ కూడా అంతే విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

## అధిక శబ్దం కలిగించే 72
## ద్విచక్ర వాహనాల మాడిఫైడ్ సైలెన్సర్స్ ధ్వంసం.

సైలెన్సర్లు మార్పడి చేసి ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా వినియోగిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరిక.జిల్లా ప్రజలు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పోలీసుల సూచన.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 8 .(లోకల్ గైడ్). నల్లగొండ పట్టణంలో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనల అమలు, శబ్ద కాలుష్య, వాయు కాలుష్యం నియంత్రణలో భాగంగా పర్యావరణ రక్షణ కొరకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగింది. జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్, ఆదేశాల మేరకు గత కొన్ని రోజులుగా జిల్లా వ్యాప్తంగా పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ, ద్విచక్ర వాహనదారులు మాడిఫైడ్ సైలెన్సర్లు ఉపయోగించి అధిక శబ్దాలతో సౌండ్ పొల్యూషన్ సృష్టిస్తూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న నేపథ్యంలో చర్యలు తీసుకున్నారు.ఈ క్రమంలో సుమారు 72 ద్విచక్ర వాహనాల మాడిఫైడ్ సైలెన్సర్లను గుర్తించి వాటిని తొలగించి, నల్లగొండ పట్టణంలోని క్లాక్ టవర్ కూడలి వద్ద అడిషనల్ ఎస్పి రమేష్ ఆధ్వర్యంలో రోడ్ రోలర్ ద్వారా ధ్వంసం చేయడం జరిగింది.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పి మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు కంపెనీ ద్వారా అందించిన ఒరిజినల్ సైలెన్సర్లను మాత్రమే వినియోగించాలని సూచించారు. సైలెన్సర్లలో అనుమతి లేకుండా మార్పులు చేసి అధిక శబ్దం కలిగించే విధంగా ఉపయోగిస్తే సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే తిరిగి మాడిఫైడ్ సైలెన్సర్లు వినియోగించినట్లయితే, అట్టి వాహనదారుల డ్రైవింగ్ లైసెన్సును రద్దు చేసి, వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక శబ్దం కలిగించే సైలెన్సర్లను వినియోగించే వారిపై జిల్లా పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటూ, ఇలాంటి ప్రత్యేక డ్రైవ్‌ను కొనసాగిస్తారని తెలిపారు.జిల్లా ప్రజల సురక్షిత ప్రయాణం ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు.అలాగే ఎవరైనా అధిక శబ్దం కలిగించే మాడిఫైడ్ సైలెన్సర్లు వినియోగిస్తున్నట్లు గమనించినట్లయితే, సమీప పోలీసు అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, 2 టౌన్ సీఐ రాఘవ రావు,ట్రాఫిక్ సిఐ మహాలక్ష్మయ్య,1 టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, 2 టౌన్ ఎస్. ఐ సైదులు,రూరల్ ఎస్.ఐ సైదా బాబు, కనగల్ ఎస్. ఐ రాజీవ్ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎసిబి వలలో చిక్కిన అవినీతి తిమింగలాలు



శంషాబాద్, ఏప్రిల్ 8; ( లోకల్ గైడ్); రంగారెడ్డి జిల్లా శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ అవుట్‌పోస్ట్ పోలీస్ స్టేషన్‌లో లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన ఇద్దరు పోలీస్ అధికారుల సంఘటన చోటు చేసుకుంది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కనకయ్య, సబ్‌ఇన్‌స్పెక్టర్ సిద్ధేశ్వర్‌లను రెడ్‌హ్యాండెడ్‌గా అధికారులు పట్టుకున్నారు. మంగళవారం సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు ఏసీబీ దాడులు కొనసాగించారు. బుధవారం తెలవారం జామున రంగారెడ్డి జిల్లా ఏసీబీ రేంజ్ డిఎస్పి ఆనంద్ తెలిపిన వివరాల ప్రకారం.. కేరళకు చెందిన ఓ వ్యక్తి ఫేక్ డాక్యుమెంట్స్ కేసులో అరెస్ట్ కావడం జరిగింది. అతడు ప్రతి వారము స్టేషన్కు వచ్చి హాజరు అవడం కొనసాగుతుంది. గతంలోనమోదైన నకిలీ విద్యా సర్టిఫికెట్ల కేసులో ప్రధాన నిందితుడుని ఇప్పటికే జైలులో పెట్టగా ఇటీవలనే విడుదలయ్యాడు. కాగా ప్రతి వారము హాజరు కావడం ఇబ్బందిగా మారింది. ఇదిలా ఉండగా అయితే, అతని కుటుంబ సభ్యులను అరెస్ట్ చేస్తామని బెదిరిస్తూడ వారిని విడిచిపెట్టేందుకు రూ.15 లక్షలు డిమాండ్ చేసినట్లు సమాచారం.అయితే చర్చల అనంతరం ఈ మొత్తాన్ని రూ.2 లక్షలకు ఖరారు చేయగా.. బాధితుల ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు ట్రాప్ ఏర్పాటు చేసిడ లంచం స్వీకరిస్తున్న సమయంలో ఇద్దరు పోలీసులను పట్టుకున్న ఏసీబీ అధికారులు. సిఐ తప్పించుకొని పారిపోవటానికి ప్రయత్నించగా చేజింగ్ చేసి ఏసీబీ అధికారులు పట్టుకోవడం జరిగింది.పట్టుబడిన పోలీసులను నాంపల్లిలోని ప్రత్యేక ఏసీబీ కోర్టులో హాజరు పరచనున్నట్లు ఏసీబీ అధికారులు తెలియజేశారు.

# అత్యవసర వైద్య సేవల విభాగం వైద్యులకు త్వరితగతిన అందుబాటులోకి తేవాలి

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు కార్పొరేట్ తరహా వైద్య సేవలు అందాలి:

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 8 (లోకల్ గైడ్): జిల్లా ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి ప్రాంగణంలోని అత్యవసర వైద్య సేవల విభాగాన్ని త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, పట్టణంలోని జిల్లా ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మాణం చివరిదశలో ఉన్న అత్యవసర వైద్య సేవల విభాగాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తనిఖీ చేశారు. ఆసుపత్రి భవంతి నిర్మాణానికి సంబంధించి మ్యాపులను సంబంధిత అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఆసుపత్రి నిర్మాణం పూర్తయిన వివరాలు, ఇంకా చేపట్టవలసిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత వివిధ విభాగాలను పరిశీలించారు. శస్త్ర చికిత్సల గదులు, డయాలసిస్ కేంద్రం, ఐ.సి.యు, గైనిక్ విభాగం, ఎలక్ట్రికల్ యూనిట్, ఫైర్ సేఫ్టీ విభాగాలు పరిశీలించారు. మిగిలి ఉన్న పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు వైద్య సేవల నిమిత్తం అందుబాటులోకి తేవాలన్నారు. అనంతరం సమీపంలోని యుడిఐడి (సదరం) కేంద్రం, డ్రగ్స్ డి అడిక్షన్ సెంటర్ లు పరిశీలించారు. ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అత్యవసర వైద్య సేవల విభాగం, రక్త పరీక్షల గది, తదితర విభాగాలు పరిశీలించారు. అన్ని రకాల రిజిస్టర్లను చూశారు. బ్లడ్ బ్యాంక్ ను తనిఖీ చేసి, రికార్డు పరిశీలించారు. రికార్డుల్లో ఇంతకుముందు బ్లడ్ బ్యాంక్ ద్వారా రక్తం పొందిన వారికి ఫోన్ చేసి, వివరాలు సరిపోల్చారు. రికార్డులు, రసీదులు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటిస్తూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ తనిఖీలలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ శారద, తహసీల్దార్ రాజు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు పట్టణంలోని గుల్జార్ మార్కెట్ ప్రాంతంలో గల బస్తీ దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అన్ని రకాల రిజిస్టర్లను పరిశీలించారు. ఆస్పత్రిలో చికిత్స కొరకు రోగులకు సేవా దృక్పథంతో వైద్యం అందించాలన్నారు. ఆసుపత్రి ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవల గురించి వివరాలు వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజేందర్, అధికారులు సౌమ్య, స్థానిక కౌన్సిలర్ తౌహిదుద్దిన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకులు, ఏ టి ఎంల వద్ద అప్రమత్తత ఉండాలి: సీఐ శివశంకర్



నారాయణపేట ఏప్రిల్ 8(లోకల్ గైడ్)::బ్యాంక్ ల వద్ద ఏ టి ఎం ల వద్ద అప్రమత్తంగా ఉండాలని నారాయణపేట సి ఐ శివ శంకర్ తెలిపారు. నారాయణ పేట జిల్లా కేంద్రం లో బుధవా రం పోలీసు అధికారులు బ్యాంకులు, ఏటీఎంల వద్ద ఆకస్మిక తనిఖీలు నిర్వహిం చి కస్టమర్లకు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ తనిఖీలు నారాయణపేట సీఐ శివశంకర్, ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా అధికారులు పలు బ్యాంకులను సందర్శించి, అక్కడికి వచ్చే కస్టమర్లతో మాట్లాడి నగదు లావాదేవీల సమయంలో పాటించాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ముఖ్యంగా పెద్ద మొత్తంలో నగదు డ్రా చేసి ఇంటికి తీసుకెళ్లే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అధికారులు మాట్లాడుతూ బ్యాంకులు, ఏటీఎంల వద్ద రోజూ పెద్ద సంఖ్యలో ప్రజలు లావాదేవీలు నిర్వహిస్తున్న నేపథ్యంలో దొంగలు కస్టమర్లను లక్ష్యంగా చేసుకుంటున్నారని తెలిపారు. ముఖ్యంగా అధిక మొత్తంలో నగదు డ్రా చేసే వారిని గమనించి, వారి వెంట వెళ్లి మార్గమధ్యలో దొంగతనాలకు పాల్పడే ఘటనలు పెరుగుతున్నాయని హెచ్చరించారు.కస్టమర్లు తప్పనిసరిగా ఈ క్రింది జాగ్రత్తలు పాటించాలని సూచించారుఏటీఎం వద్ద అపరిచితులకు కార్డు ఇవ్వకూడదుఏటీఎం పిన్ నెంబర్ ఎవరితోనూ పంచుకోకూడదుఅపరిచితులు చెప్పే మాటలను నమ్మరాదుఅధిక మొత్తంలో డబ్బులు తీసుకెళ్తున్నప్పుడు ఒంటరిగా కాకుండా ఇద్దరు లేదా ముగ్గురు కలిసి వెళ్లాలిడబ్బులు తీసుకున్న వెంటనే నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా జాగ్రత్తగా ఇంటికి చేరుకోవాలిఇంకా బ్యాంకు పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అలాగే సైబర్ నేరాలు జరిగి అకౌంట్లు డబ్బులు పోతే వెంటనే గోల్డెన్ అవర్స్ లో 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు.ప్రజల భద్రత కోసం పోలీసులు నిరంతరం చర్యలు తీసుకుంటున్నారని, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉంటేనే ఇలాంటి నేరాలను పూర్తిగా నివారించగలమని అధికారులు తెలిపారు.

## వసతి గృహాలలో మెనూ తప్పనిసరి అమలుచేయాలి

కలెక్టర్ ప్రతీక్ జైన్




నారాయణపేట ఏప్రిల్ 8(లోకల్ గైడ్)::నారాయణపేట జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం తప్పనిసరి అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ, బాలుర, ఆనంద నిలయం ( బాలికల) వసతి గృహాల ను తనిఖీ చేశారు. బాలుర వసతి గృహంలో మరుగు దొడ్లను, గదులను, డైనింగ్ హాల్, వసతి గృహ పై కప్పు ను పరిశీలించారు. వంటగది లో సరుకుల నాణ్యతను చూశారు. అక్కడి మెనూ బోర్డును చూసి, మెనూ ప్రకారం టిఫిన్, స్నాక్స్, రాత్రి భోజనం ఇస్తున్నారా అని హాస్టల్ వార్డెన్ ను ప్రశ్నించా రు. ప్రభుత్వం కొత్తగా ప్రవేశ పెట్టిన మెనూ ను తప్పని సరిగా అమలు చేయాలని ఆదేశించారు. వసతి గృహం లో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సమీపంలో ఉన్న ఆనంద నిలయాని (బాలికల వసతి గృహం) కి వెళ్ళి పరిసరాలను చూశారు. వంటగది లోకి వెళ్ళి వంట మనుష లతో మాట్లాడి మెనూ గురించి ఆరా తీశారు. రోజూ ఖచ్చితంగా మెనూ ప్రకారమే పిల్లలకు ఆహారం ఇవ్వాలని స్పష్టం చేశారు. అదనపు మరుగు దొడ్ల కోసం ప్రతిపా దనలు చేసి పంపాలని వార్డెన్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరే షన్ ఈడీ అబ్దుల్ ఖలీల్, తహసిల్దార్ అమరేంద్ర కృష్ణ, వార్డెన్ నిర్మలా పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ లో చేరిన బిజెపి నాయకుడు నాగరాజ్



నారాయణపేట ఏప్రిల్ 8(లోకల్ గైడ్):: నారాయణపేట జిల్లా కృష్ణ మండలం బిజెపి సీనియర్ నాయకులు నగరాజ్ కులకర్ని బుధవారం మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.కులకర్ణికీబిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆహ్వానించారు.ఈ కార్య క్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు శివరాజ్ పాటిల్,కుసుమూర్తి సర్పంచ్ మోనేష్ ,మాజీశివప్ప,నాగరాజ్,అన్వర్ హుస్సేన్, మన్నన్,తదితరులు పాల్గొన్నారు

# నల్గొండ మునిసిపల్ కార్పొరేషన్ లో సమగ్ర సమీక్ష సమావేశం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 8 .(లోకల్ గైడ్)నల్గొండ మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ మంగళవారం సమావేశ మందిరంలో సమగ్ర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సెన్సెస్2027, తాగునీటి సరఫరా, ఆస్తి పన్ను వసూళ్లు, ట్రేడ్ లైసెన్సులు, పారిశుధ్య కార్యక్రమాలు మెప్మా కార్యకలాపాలుపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా కమిషనర్ వార్డ్ అధికారులు, సూపర్వైజర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, శానిటరీ జవాన్లు, వాటర్ సప్లై డి.ఈ., ఏ.ఈలు, ఫిట్టర్లు, టీఎంసీ ,మెప్మా సిబ్బందికి పలు సూచనలు చేశారు.ప్రధాన సూచనలు: సెన్సెస్2027: అన్ని వార్డ్ అధికారులు సూపర్వైజర్లు తమ పరిధిలోని ఎన్యూమరేషన్ బ్లాకుల సృష్టి పనులను వేగవంతం చేసి, నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు.ఆస్తి పన్ను వసూళ్లు: రెవెన్యూ అధికారి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు , వార్డ్ అధికారులు వసూళ్లను మరింత పెంచాలని, ప్రభుత్వం ప్రకటించిన 5% రిబేట్ గురించి ప్రజల్లో విస్తృత ప్రచారం చేసి ఈ అవకాశాన్ని వినియోగించుకునేలా చైతన్యం కల్పించాలని సూచించారు. మునిసిపల్ కార్యాలయానికి వచ్చి ఆస్తి పన్ను చెల్లించిన సీనియర్ సిటిజన్లకు కమిషనర్ కృతజ్ఞతలు తెలిపారు.తాగునీటి సరఫరా: నీటి సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలని, ఎక్కడైనా లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని డి.ఈ., ఏ.ఈలకు ఆదేశించారు.పారిశుధ్యం: శానిటరీ సూపర్వైజర్లు ప్రతిరోజూ శానిటేషన్ కార్మికుల హాజరు, వాహనాల వినియోగం పర్యవేక్షించి, నగర పరిశుభ్రతను మెరుగుపరచాలని సూచించారు.ట్రేడ్ లైసెన్సులు: ట్రేడ్ లైసెన్సుల వసూళ్లను పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మెప్మా కార్యకలాపాలు:సంబంధిత ఫైళ్లను సమయానికి పరిష్కరించి, పథకాల అమలులో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.వార్డ్ అధికారులు తమ తమ వార్డుల్లో రోజువారీ పారిశుధ్య కార్యకలాపాలను పర్యవేక్షిస్తూ, అన్ని విభాగాలతో సమన్వయం చేసుకొని పనులను సమర్థవంతంగా నిర్వహించాలని కమిషనర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అన్ని విభాగాల సిబ్బంది పాల్గొని, కమిషనర్ సూచనలను పాటించి నగర అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని సంకల్పించారు.

# నాగార్జున ఉన్నత పాఠశాలలో మహిళలకు స్వయం ఉపాధి కోసం ఉచిత టైలరింగ్ కార్యక్రమం ప్రారంభోత్సవం



లోకల్ గైడ్ శేరిలింగంపల్లి :రాయదుర్గం, దర్గా, మదర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎ. భరత్ కుమార్ గౌడ్ గచ్చిబౌలి డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ సహకారంతో మహిళలందరి కోసం స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకొని తమకాలపై తాము నిలబడేటట్లుగా ఒక చక్కని అవకాశం కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమం బుధవారం రోజు పాఠశాల ఆవరణలో ప్రారంభోత్సవానికి విచ్చేసిన మహిళలందరూ తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మదర్ ఫౌండేషన్ చైర్ పర్సన్ సంధ్యా రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా.ఆమె మాట్లాడుతు మహిళల కోసం ఇంతటి చక్కని కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు తాను కూడా ఆనందాన్ని వ్యక్తం చేశారు. మహిళలందరికీ ఇది ఒక్క గొప్ప అవకాశం అని చెప్పారు. ఈ ట్రైనింగ్ కి 13 రకాలుగా ఉపయోగపడే కావలసిన సామాగ్రి (మెటీరియల్) అంతా కూడా ఏ .భరత్ కుమార్ గౌడ్ గారు అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమానికి 200 పైగా మహిళలు విచ్చేసి తమ పేర్లు నమోదు చేసుకోవడానికి ముందుకు వచ్చారు. ఇంకా ఎంతోమంది ముందుకు రావడానికి కూడా ఆసక్తి చూపుతున్నారని భరత్ కుమార్ తెలిపారు.ఇలాంటి కార్యక్రమం నానక్ రామ్ గూడ లో కూడా ప్రారంభం చేస్తామని చెప్పారు .ఇలాంటి అవకాశం మహిళలందరూ కూడా సద్వినియోగం చేసుకొని వారి ఉపాధిని కల్పించుకోవాలనీ సూచించారు.

# భాగ్యనగర్ తండా -4 అంగన్వాడీ కేంద్రంలో స్పెషల్ గ్రోత్ డ్రైవ్ ప్రోగ్రామ్

-సర్పంచ్ బానోత్ హీరలాల్

ఖమ్మం జిల్లా, కారేపల్లి :లోకల్ గైడ్, ఏప్రిల్ 08 : సింగరేణి మండలం భాగ్యనగర్ తండా గ్రామ పంచాయతీ లో ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం లో భాగ్యనగర్ తండా-4 అంగన్వాడీ కేంద్రం లో నిర్వహించిన స్పెషల్ గ్రోత్ డ్రైవ్ కార్యక్రమం లో పాల్గొని పిల్లల సంరక్షణ , పౌష్టిక ఆహార లాభాలు వివరించిన భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్ . అనంతర కార్యక్రమం లో భాగంగా అంగన్వాడీ కేంద్రం లో పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమం లోఐ సీ డీ ఎస్ భాగ్యనగర్ తండా సెక్టర్ సూపర్ వైజర్ మాలతి , పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్ , వార్డ్ సభ్యులు వీ. గాంధీ , భూలి , మహేష్ , అంగన్వాడీ టీచర్ సరిత , సిబ్బంది, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# రొట్టమాకు రేవు గ్రామంలో రైతు వేదిక వద్ద సీసీ రోడ్డు శంకుస్థాపన

-సర్పంచ్ వీసాం మోతీ వీరస్వామి పాలకవర్గ సభ్యులు

-కాంగ్రెస్ పార్టీ జిల్లా, మాజీ దేవస్థానం చైర్మన్ అడ్డగోడ ఐలయ్య

ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఏప్రిల్ 08 : కారేపల్లి మండలం రేగులగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని రొట్టమాకు రేవు గ్రామంలోనీ రైతు వేదిక వద్ద సీసీ రోడ్డు శంకుస్థాపన చేసిన సర్పంచ్ వీసాం మోతీ వీరస్వామి , ఉపసర్పంచ్ ఆవుల సత్యనారాయణ , పాలకవర్గ సభ్యులు , జిల్లా కాంగ్రెస్ నాయకులు,మాజీ దేవస్థాన చైర్మన్ అడ్డ గోడ ఐలయ్య . జిల్లా నాయకుడు ఐలయ్య, గ్రామ పెద్దలు బుర్ర స్వామి , సర్పంచ్ చొరవతో సీ సీ రోడ్డు నిర్మాణం కొరకు ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారం తో నిధులు మంజూరు చేయించి బుధవారం నాడు సీ సీ రోడ్డు వేయడం జరిగింది .గ్రామ పంచాయతీ లోని రైతుల సౌకర్యం కోసం, అధికారులు , రైతులు ప్రతిరోజు రైతు వేదిక వద్దకు రావడం ఎంతో ఇబ్బందికరంగా ఉండేదాని దానిని దృష్టిలో పెట్టుకొని గ్రామ పంచాయతీ సర్పంచ్ మోతీ వీరస్వామి అభివృద్ధిలో భాగంగా బుధవారం నాడు సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి చేయడం జరిగింది .సర్పంచ్, జిల్లా నాయకులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ లోని మిగతా రోడ్లు, సైడ్ డ్రైనేజీలు అన్ని గ్రామాలలో త్వరలోనే స్థానిక శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయకత్వంలో గ్రామ పంచాయతీలో రోడ్లు త్వరలో పూర్తి చేస్తామని పేర్కొన్నారు.అదేవిధంగా జిల్లాలో ఉన్నటువంటి ముగ్గురు మంత్రులు , పార్లమెంటు సభ్యుల సహకారంతో గ్రామంలో ఉన్న సమస్యలను వారి దృష్టికి తీసుకవెళ్లి , ఒక్కొక్కటిగా పరిష్కారం చేస్తావని ఇరువురు పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఈసం రవికుమార్, ఉపసర్పంచ్ ఆవుల సత్యనారాయణ ,నాయకులు బుర్ర స్వామి , గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు పిట్టల కార్తీక్ , సైదేశ్వర రావు , సర్వయ్య , కళావతి రాణి , శ్రీలత , గ్రామ పెద్దలు ఇరప్పా బక్కయ్య , వెంకటేశ్వర్లు , వినోద్ , నాగరాజు, శ్రీను , పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వనాధ పల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్కూల్ డే సెలబ్రేషన్

-ముఖ్య అతిధిగా మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఏప్రిల్ 08 : కారేపల్లి మండలం విశ్వనాథపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్కూల్ డే సెలబ్రేషన్స్ జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు భూక్యా రాంకోటి రాథోడ్ అధ్యక్షతన జరిగిన స్కూల్ డే సెలబ్రేషన్ ఐదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం లో మండల విద్యాశాఖ అధికారి జయరాజు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నాణ్యమైన విద్య బోధన ప్రభుత్వ పాఠశాలలోనే ఉంటుందని , ప్రభుత్వ పాఠశాలలో సకల సౌకర్యాలు ఉంటాయని , గ్రామంలో ఉన్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే చేరే విధంగా గ్రామ సర్పంచ్ , పాఠశాల చైర్మన్ మరియు తల్లిదండ్రులు కృషి చేయాలని విన్నవించడం జరిగింది.అలాగే రాబోయే అకాడమీ సంవత్సరంలో 21 రకాల వస్తువులతో కూడిన కిట్ ను విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తుందని తెలియచేయడం జరిగింది. అదేవిధంగా విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారం కూడా అందుబాటులో ఉంటుందని తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో విశ్వనాథపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీ ఇస్లావత్ రాజు , కోమట్ల గూడెం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శారద ,జడ్ పీ హెచ్ ఎస్ విశ్వనాథపల్లి ప్రధానోపాధ్యాయులు పద్మ , అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మమత , పంచాయతీ సెక్రెటరీ నాగలక్ష్మి , టీ జీ టీ టీ యఫ్ సింగరేణి మండల అధ్యక్షులు అజ్మీరా వీరు నాయక్ , ఉపాధ్యాయులు బాసు , బాబు , నాగయ్య , రవి , లక్ష్మి , కమల , ఎం ఆర్ సీ సిబ్బంది లావుడ్యా లక్ష్మణ్ , సీ ఆర్ పీ పరమేష్ , కిషోర్న ,తదితరులు పాల్గొన్నారు.

# పటాన్ చేరు పారిశ్రామిక ప్రాంతాలలో సిఎస్ఆర్ నిధుల గోల్మాల్ ఆరోపణలు




-సిట్టింగ్ జడ్జి చేత న్యాయ విచారణ జరపాలని మేధావుల ఫోరం డిమాండ్

-వందల కోట్ల సిఎస్ఆర్ నిధులు దారి మళ్లించారని తీవ్ర విమర్శలు

-సుప్రీంకోర్టు ఆదేశాలున్నప్పటికీ నిధుల వినియోగంపై అనుమానాలు

-రూ.567 కోట్లు డిపాజిట్ అయినా బాధితులకు పరిహారం అందలేదు

-కాలుష్య సమస్యలపై ఆందోళన..చెరువుల శుద్ధి అవసరం

-జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేయాలని పిలుపు

పటాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): పటాన్ చేరు పారిశ్రామిక ప్రాంతాలలో వందల కోట్ల రూపాయల సిఎస్ఆర్ నిధులు అక్రమంగా దారి మళ్లించబడ్డాయన్న ఆరోపణల పై సిట్టింగ్ జడ్జి చేత న్యాయ విచారణ జరిపించాలని మేధావుల ఫోరం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా మేధావుల ఫోరం కన్వీనర్ కస్బా శంకర్ రావు మాట్లాడుతూ.. పరిశ్రమల వల్ల నష్టపోయిన కుటుంబాల అభివృద్ధి కోసం వినియోగించాల్సిన సిఎస్ఆర్ నిధులను ఇతర ప్రాంతాలకు మళ్లించడం తీవ్ర అన్యాయం అని అన్నారు. దివంగత డాక్టర్ కిషన్ రావు దీర్ఘకాల పోరాటం ఫలితంగా సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రూ.567 కోట్లు గ్రీన్ ట్రిబ్యునల్‌లో డిపాజిట్ చేయించారని గుర్తు చేశారు. ఆ నిధులు బాధితులకు వినియోగించాల్సి ఉండగా ప్రస్తుతం వాటి వినియోగంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. సుల్తాన్ పూర్, దాయర, గండిగూడ, పోచారం, కిష్టారెడ్డిపేట, అమీన్పూర్, బొల్లారం గ్రామాల రైతులు ఇప్పటికీ పంట నష్ట పరిహారం కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు అధికార దుర్వినియోగం చేస్తూ బాధితుల హక్కులను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌ను, రేవంత్ రెడ్డి ను కలిసి వినతి పత్రాలు అందజేస్తామని మేధావుల ఫోరం తెలిపింది. ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే న్యాయ స్థానాలను ఆశ్రయిస్తామని హెచ్చరించింది. అదేవిధంగా పారిశ్రామిక ప్రాంతాలలో కాలుష్య సమస్యలు తీవ్రమవుతున్నాయని, చెరువులు, కుంటలను శుద్ధి చేసి ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా సాకి చెరువును అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని సూచించారు. కార్మిక, విద్యార్థి, మహిళా సంఘాలు కలిసి "జాయింట్ యాక్షన్ కమిటీ" ఏర్పాటు చేసి సమస్య పరిష్కారానికి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేధావుల ఫోరం సభ్యులు ఆర్వీఎస్ రవి, మధుసూదన్ రావు, ఇక్రిశాట్ బిక్షపతి, జగన్ రెడ్డి, వీరన్న, అమర్ నాథ్ గౌడ్, బి.ఎన్.రెడ్డి, డాక్టర్ ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద యువతి వివాహానికి జనహిత ఆర్థిక సహాయం...



బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం హనుమాన్ బస్తీకి చెందిన ఆకిరెడ్డి అనూష వివాహానికి దాతల సహకారంతో జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం 6వేలు ఆర్థిక సహాయం అందజేసారు.ఈ సందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతు తల్లిదండ్రులు లేని నిరుపేద యువతి వివాహానికి ఆర్థిక సహకారం అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు పోలు శ్రీనివాస్ జనహిత సేవా సమితి ప్రధాన కార్యదర్శి ఇప్ప రవి,గౌరవ సలహాదారులు సింగతి తిరుమల్, హకార్యవర్గ సభ్యులు పన్నాల సదానందం,వేల్పుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిజన్ కార్మికుల సమ్మె పరిష్కరించి సమ్మెను వివరింప చేయండి .

ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 8.( లోకల్ గైడ్).నేటి నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన ఆర్టిజన్ కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం జరుగుతున్న సమ్మెను ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించి సమ్మెను వివరింప చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈరోజు నల్లగొండ విద్యుత్ కార్యాలయం ముందు జరిగిన సమ్మె శిబిరాన్ని శిబిరంలో పాల్గొని సంఘీభావం తెలియజేస్తూ గత కొన్ని రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఆందోళన నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం చర్చలు జరిపి సమ్మె ను నివారించక పోవడం విచారకరమని అన్నారు. ఏపీఎస్ఈబి రూల్స్ అమలు చేయాలని ఆర్టిజెన్స్ ను కన్వర్షన్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం టీవీ ఏఈ జెఎసి మొదటి రోజు సమ్మెలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్ల దేవేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించకపోతే రాష్ట్రంలో అంధకారం ఏర్పరే పరిస్థితి వస్తుందని కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ఒకే సంస్థలు ఒకే రూల్స్ ఉండాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు వెంకటరెడ్డి సిఐటియు జిల్లా కార్యదర్శి సలీం ఔటర్ రవీందర్ దండంపెల్లి సత్తయ్య టీవీ ఏఈ జెఎసి జిల్లా చైర్మన్ గిట్టబోయిన లింగస్వామి జిల్లా నాయకులు గుండ లింగారెడ్డి పెరిక శేఖర్ వేణుగోపాల్ రెడ్డి పెరమళ్ళ మురళిఅద్దంకి వెంకన్న లతీఫ్ విజయ్ ఉమాదేవి నాగమణి రమ్య సతీషు ప్రవీణ్ రమేషు నరసింహ ఐ యాజ్ పవన్ తదితరులు పాల్గొన్నారు

## హెచ్ ఎల్ బి మ్యాపింగ్ త్వరితంగా పూర్తి చేయాలి హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి





హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 08(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో తహసిల్దార్లతో జన గణనకు సంబంధించి హౌస్ లిస్టింగ్ పై నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్,హనుమకొండ జిల్లాలో త్వరలో చేపట్టనున్న జనగణన సంబంధించి గురు శుక్రవారాల్లో హౌస్ లిస్టింగ్ బ్లాక్ ల క్రియేషన్, మ్యాపింగ్ పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని ఎన్ఐసీ హాలులో జనగణనకు సంబంధించి జిల్లాలో హౌస్ లిస్టింగ్ బ్లాక్ ల తయారీ, మ్యాపింగ్ చేయడం గురించి తహసిల్దార్లకు కలెక్టర్ సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ జన గణనకు సంబంధించిన హౌస్ లిస్టింగ్ బ్లాక్ ల క్రియేషన్, మ్యాపింగ్ పై ఇప్పటికే అవగాహన కల్పించామని, మ్యాపింగ్ ప్రక్రియను రెండు రోజుల్లో పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఓ సత్యనారాయణరెడ్డి, ఎస్ ఓ రామ్ దయకర్ రెడ్డి, జనగణన అధికారి సతీష్, తహసిల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నిజాంసాగర్ మండలంలో నూతన గ్రామపంచాయతీ భవనాల ఘన ప్రారంభం...



లోకల్ గైడ్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 8:నిజాంసాగర్ మండలంలోని బంజపల్లి, సుల్తాన్ నగర్, బ్రాహ్మణపల్లి గ్రామాలకు చెందిన నూతన గ్రామపంచాయతీ భవనాలను ఈరోజు జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీకాంతరావు గారు, కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ గారు రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ప్రారంభానికి ముందు పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు గారు మాట్లాడుతూ, గ్రామీణాభివృద్ధికి గ్రామపంచాయతీలు పునాది స్తంభాలవని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ఈ భవనాలు కీలకం, ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని అన్ని వసతులతో అభివృద్ధి చేయడంలో కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ గారు మాట్లాడుతూ, గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు చురుకుగా భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మహిళల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక చర్యలు

మహిళల అభివృద్ధికి పథకాలు అమలు

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సురక్షిత మాతృ దినోత్సవం, అంగన్వాడీలకు స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల జిల్లా: ( లోకల్ గైడ్ తెలంగాణ ):మహిళల ఆరోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ 6 నుంచి 11 వరకు నిర్వహిస్తున్న ఆరోగ్య అవగాహన వారోత్సవాల సందర్భంగా బుధవారం సురక్షిత మాతృత్వ దినోత్సవం కార్యక్రమం, జిల్లా సంక్షేమ శాఖ ఆద్వర్యంలో అంగన్వాడీలకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. జిల్లాలోని 552 మంది అంగన్వాడీ కేంద్రాల బాధ్యులకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. జిల్లా సంక్షేమశాఖ, వైద్య ఆరోగ్య శాఖ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



మాట్లాడుతూ... గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, చిన్నపిల్లలకు మెరుగైన సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. ప్రసవానంతర తల్లులకు కూడా ఆరు నెలలపాటు పోషకాహారం అందిస్తున్నామని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా 99 రోజుల కార్యాచరణ వివిధ శాఖలకు అప్పగించారని దీనిలో భాగంగా ఇప్పటివరకు అమలవుతున్న ప్రభుత్వ పథకాల వివరాలు ప్రజలకు తెలియజేయడం, అలాగే భవిష్యత్తులో చేపట్టాల్సిన పనులపై ఒక నివేదిక సిద్ధం చేయడం జరుగుతుందని వివరించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు రాష్ట్రంలో విజయవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు.జిల్లాలోని అన్ని గ్రామాలు రెండు మున్సిపాలిటీల పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేస్తున్నారని స్పష్టం చేశారు. స్కానింగ్ కేంద్రాల్లో లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని ఎవరైనా అటువంటి చర్యలు పాల్పడితే కఠిన చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని హెచ్చరించారు. గర్భిణులు బాలింతలు తమ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల సేవలు సద్వినియోగం చేసుకోవాలని, పోషకాహారం తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యం అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని వెల్లడించారు ఇందులో భాగంగా త్వరలో అధునాతన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని వివరించారు. అన్ని హాస్టళ్లలో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నామని, డైట్ చార్జీలు 40 శాతం పెంచామని, కాస్మొటిక్ ఛార్జీలు 200 శాతం పెంచామని తెలిపారు. అంగన్వాడీలకు ప్రతి ఇంటితో అనుబంధం ఉంటుందని స్పష్టం చేశారు. అంగన్వాడి కేంద్రాలకు నూతన భవనాలు వివోఏ భవనాలు జిల్లాలో నిర్మిస్తున్నామని తెలిపారు.మహిళల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కింద వివిధ పథకాలు అమలు చేస్తుందని వివరించారు.మహిళలకు ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు, స్వయం ఉపాధి యూనిట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు పదివేల కోట్ల రూపాయల విలువైన ఉచిత బస్సు ప్రయాణాలు చేశారని గుర్తు చేశారు. 60 ఏళ్ల వయసు దాటిన మహిళలందరికీ మహిళా సంఘాల్లో సభ్యత్వం కల్పిస్తుందని వివరించారు. అలాగే మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేశామని గుర్తు చేశారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతులకు రుణమాఫీ, నూతన రేషన్ కార్డులు మంజూరు చేశామని, నూతన కుటుంబ సభ్యుల వివరాలు రేషన్ కార్డులో నమోదు చేస్తున్నామని తెలిపారు. సన్న బియ్యం పథకానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ప్రతి ఏడాది 14,650 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని వెల్లడించారు.ఇందిరమ్మ ఇల్లు పేద సొంతింటి కల నిజం చేయడమే కాకుండా వివిధ వృత్తుల వారికి ఎందరికో ఉపాధిని కల్పిస్తుందని పేర్కొన్నారు. త్వరలో నూతన పెన్షన్ లు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనుందని చెప్పారు. కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. 99 రోజుల కార్యాచరణలో భాగంగా వివిధ శాఖలకు రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ నిర్ణయించిందని తెలిపారు. ఇందులో భాగంగా వైద్యారోగ్య శాఖ ఆరోగ్య వారోత్సవాలు నిర్వహిస్తుందని వివరించారు. గర్భిణుల వివరాలు ఆసుపత్రుల్లో నమోదు కావాలని వారికి ఆరోగ్య పరీక్షలు తప్పనిసరిగా చేయించాలని సూచించారు. అంగన్వాడీలు ఆశా కార్యకర్తలు సమన్వయంతో మహిళలకు సేవలడ

# ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయడంలో రాష్ట్రంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఫస్ట్

శరవేగంగా పనులు..

ఇప్పటిదాకా 40 శాతం పూర్తి

లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో రూ. 161 కోట్లకుపైగా సాయం జమ

వేడుకగా గృహ ప్రవేశాలు



రాజన్న సిరిసిల్ల జిల్లా:( లోకల్ గైడ్ తెలంగాణ ):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు 40 శాతం పూర్తి చేసి.. రాజన్న సిరిసిల్ల జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఆత్మగౌరవ ప్రతీక సాకారం దిశగా ఇండ్ల నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. లబ్దిదారులకు ప్రజా ప్రభుత్వం ఇసుక ఉచితంగా అందిస్తోంది. ఇండ్లు పూర్తి చేసుకుంటున్న వారి బ్యాంకు ఖాతాల్లో ఇప్పటిదాకా రూ. 161 కోట్లకుపైగా ఆర్థిక సహాయం జమ చేసి.. రాష్ట్ర ప్రభుత్వం భరోసాగా నిలుస్తున్నది. పండుగ వాతావరణంలో గృహ ప్రవేశాల వేడుకలు సాగుతున్నాయి.సొంత ఇల్లు నిర్మించుకోవాలని ప్రతి ఒక్కరి చిరకాల స్వప్నం. ఆ కల సాకారానికి ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకానికి రూపకల్పన చేసింది. ఇండ్ల నిర్మాణానికి రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని నాలుగు విడుతల్లో అందజేస్తుంది. 400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగులలోపు ఇంటి నిర్మాణం చేసుకోవాల్సి ఉంటుంది. 4 దశల్లో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుంది. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయి.

### ప్రజా ప్రభుత్వం సహకారం..

ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ప్రజా ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుంది. నిర్మాణానికి అవసరమైన ఇసుక అందుబాటులో పెట్టి ఉచితంగా అందిస్తుంది. ఇంటి నిర్మాణానికి ఒక్కో దశలో అవసరమైన ఇసుక కోసం సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి/ మున్సిపాలిటీల పరిధిలో వార్డ్ ఆఫీసర్స్ తమ తహసీల్దార్ దృష్టికి ముందస్తుగా తీసుకెళ్లాలి. ఇసుక ఉచితం.. రవాణా ఛార్జీలు నిర్మాణదారులు చెల్లించాల్సి ఉంటుంది. నిరుపేదలకు పెట్టుబడి లేని పక్షంలో స్వయం సహాయక మహిళా సంఘాలు, మెప్మా ద్వారా లక్ష రూపాయల రుణం అందించే ఏర్పాట్లు చేసింది.

### నూతన సాంకేతిక పరిజ్ఞానంతో మోడల్ హౌస్ లు

రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ ప్రజా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాలోని 11 మండలాల్లో గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో మోడల్ హౌస్ లను నూతన సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించారు. ప్రతి మోడల్ హౌస్ లో హాల్, బెడ్ రూమ్ దానికి అటాచ్డ్ బాత్రూం, అలాగే కిచెన్ సదుపాయాలతో ఇంటిని పూర్తి చేశారు. ఇందిరమ్మ మోడల్ హౌస్ లు ఎండాకాలంలో చల్లగాను.. చలికాలంలో వెచ్చగా ఉండేలా సాంకేతికతను ఉపయోగించారు. స్లాబు నిర్మాణంలో ఫిల్లర్ రూఫింగ్ విధానాన్ని వినియోగించారు. ఇందులో సాధారణ ఇళ్లతో పోలిస్తే స్లాబ్ నిర్మాణంలో 40 శాతం ఖర్చు ఆదా అవుతుంది. నాణ్యతలో కూడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా పూర్తి చేశారు. దీర్ఘకాలం పాటు నిలిచి ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ఆర్థిక సహాయం లోనే ఇంటి నిర్మాణాన్ని చేశారు.

### 40 శాతం ఇండ్లు పూర్తి ..

జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లు 3,570 స్లాబ్ లెవెల్ లో ఉండగా, 1,419 (దాదాపు 40 శాతం) పూర్తి కాగా, ఇంకా 2,151 ఇండ్లు తుది దశలో ఉన్నాయి. వివిధ దశల్లో ఉన్న ఇందిరమ్మ ఇండ్లకు ఇప్పటి దాకా జిల్లాలో మొత్తం రూ. 161 కోట్ల 22 లక్షల ఆర్థిక సహాయం లబ్దిదారుల బ్యాంక్ ఖాతాల్లో నేరుగా జమ అయ్యాయి. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్దిదారుల బ్యాంక్ ఖాతాల్లో ప్రభుత్వం ఆర్థిక సాయాన్ని ఎవరి ప్రమేయం లేకుండా జమ చేసింది.

### శరవేగంగా పూర్తి చేసేలా ..

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేసేందుకు హౌసింగ్ అధికారులు ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహిస్తూ శరవేగంగా పూర్తి చేసేలా పకడ్బందీగా సలహాలు, సూచనలు చేస్తూ ముందుకు వెళ్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు సహాయం అందించేందుకు ఇందిరమ్మ కమిటీలు, హౌసింగ్, ఇతర శాఖల అధికారులతో ఇంటి నిర్మాణ సామగ్రి, భవన నిర్మాణ కార్మికులు, వడ్రంగి, విద్యుత్ సేవలు అందించే వారితో సమావేశాలు ఏర్పాటు చేయించి, వారి ఫోన్ నెంబర్లు, వివరాలను లబ్దిదారులకు అందుబాటులో పెడుతున్నారు. లబ్దిదారులు ఇండ్లు నిర్మించుకునేలా ప్రోత్సాహం అందిస్తున్నారు.

### నెరవేరిన 20 ఏండ్ల కల..

**- కోడూరి రజిత, ఉప్పుగడ్డ, వేములవాడ పట్టణం**

నాకు సొంత ఇల్లు లేదు. 20 సంవత్సరాలుగా వేములవాడ పట్టణంలో నివాసం ఉంటున్న. సొంత ఇల్లు లేక చాలా ఇబ్బంది పడ్డ. ప్రజా ప్రభుత్వం వచ్చిన తరువాత నాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారు. నా ఇల్లు పూర్తి అయింది. ఎంతో సంతోషంగా ఉంది. నా కల సాకారానికి సహకారం అందించిన సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ గారికి కృతజ్ఞతలు.

### సద్వినియోగం చేసుకోవాలి

**- వెంకట మాధవరావు, పీడీ హౌసింగ్**

రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. అర్హులైన వారు తమ సమీపంలోని హౌసింగ్ అధికారులను సంప్రదించాలి. రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయంలోనే ఇల్లు పూర్తి చేసుకునేలా జిల్లాలో మా శాఖ ఆద్వర్యంలో మోడల్ హౌస్ లు నిర్మించాము. నేరుగా సందర్శించి వివరాలు తెలుసుకోవచ్చు.

## అట్టడుగు వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ఏం.బి.సి కులాల అభివృద్ధి కార్పొరేషన్ పై సమీక్ష సమావేశం నిర్వహించిన ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్



( లోకల్ గైడ్ షాద్ నగర్) తెలంగాణ అసెంబ్లీ లో ఏం.బి.సి కులాల అభివృద్ధి కార్పొరేషన్ అమలు చేస్తున్న పథకాల పైన షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సంస్థల ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ నేతృత్వంలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.తెలంగాణ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్,రజక ఫెడరేషన్ కార్పొరేషన్ లు అమలుచేస్తున్న పథకాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ...రాష్ట్ర వ్యాప్తంగా 36,526 మంది నాయి బ్రాహ్మణుల మాత్రమే ఉచిత విద్యుత్తు లబ్ధిదారులు ఉండటం పట్ల విస్మయం వ్యక్తం చేశారు.ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్న కానీ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందడం లేదని అన్నారు.అదేవిధంగా వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. కావున ప్రభుత్వం కేటాయిస్తున్న బడ్జెట్ ను వినియోగించుకొని ప్రజలకు చేరేటట్లు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంలో ఉన్న ఉన్నత అధికారులపై ఉందని తెలిపారు. అందుకు అనుగుణంగా వివిధ పథకాలను ఎలాంటి అవరోధాలు లేకుండా అమలు చేసే బాధ్యత తీసుకోవాలని కోరారు. అందుబాటులో ఉన్న బడ్జెట్ ల్యాప్స్ కావటం జరగకూడదని అన్నారు. అతి త్వరలో బీసీ సంక్షేమ శాఖ అధికారులతో బీసీ ఏ ఉప కులాలతో నియోజకవర్గ స్థాయిలో సమావేశాలు నిర్వహించి వారి ఆర్థిక స్థితిగతులపై నివేదిక తీసుకొని ఆ ఉప కులాలకు ప్రజలకు మేలు జరిగే విధంగా ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో శాసన సభ్యులు తోట లక్ష్మీకాంత రావు,పట్లోల సంజీవ రెడ్డి,బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మాయాదేవి,బీసీ సంక్షేమ శాఖ చీఫ్ ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ అలోక్ కుమార్, బీసీ ఫైనాన్స్ కమిషన్ మేనేజింగ్ డైరెక్టర్ మల్లయ్య భట్టు,నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇందిరా, అసెంబ్లీ డిప్యూటీ సెక్రెటరీ రఘుమ రెడ్డి, ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ మాధవి, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లతో ప్రతి పేదవాడికి నీడ - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

తిమ్మాపూర్ లో ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే



( లోకల్ గైడ్ షాద్ నగర్)ప్రతి పేద కుటుంబానికి ఇల్లు ఇవ్వడమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్థానిక కౌన్సిలర్ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే




మాట్లాడుతూ..పేద ప్రజల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాధ్యమైందని అన్నారు.నిరుపేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నదని వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్,కౌన్సిలర్స్ కోస్గి శ్రీనివాస్,మాధవి గోపాల్ గౌడ్, మాజీ సర్పంచ్ ఏనుగు జనార్దన్ రెడ్డి,మండల యూత్ అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్,నాయకులు శివ కుమార్ గౌడ్, పాశం కృష్ణ, చింత సాయి తేజేశ్వర్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ ఐఖ్య డిజిటల్ ప్రింటింగ్ హబ్' ప్రారంభం.

ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి,

కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్08(లోకల్ గైడ్ న్యూస్): హనుమకొండ, హనుమకొండ నయీమ్ నగర్ లో శ్రీ ఐక్య డిజిటల్ హబ్ ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు, వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, నాగూర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ యువజన నాయకుడు విష్ణు రెడ్డి యజమాని విక్రమ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ యువకులు ప్రభుత్వంపై ఆధారపడకుండా స్వచ్ఛందంగా వ్యాపారాలు నిర్మించుకొని స్వయం ఉపాధి పొందుతున్నందుకు ఈ సందర్భంగా యజమాన్యాన్ని అభినందించారు. కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ యువకులు వ్యాపారం

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేసిన బిఆర్ఎస్ నాయకులు

ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసుతో మంజూరైన చెక్కులు పంపిణీ



(లోకల్ గైడ్ షాద్ నగర్) ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసుతో షాద్ నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు మండలంలోని మక్తగూడ గ్రామానికి చెందిన కాట్న బాల్ రాజ్,కౌకుంట్ల భాగ్యమ్మలకు మంజూరైన సీఎమ్ఆర్ఎఫ్ చెక్కులను మక్తగూడ గ్రామ బీఆర్ఎస్ నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మక్తగూడ మాజీ సర్పంచ్ కట్న రాజు,ఉపసర్పంచ్ రాములు,బీ ఆర్ ఎస్ నాయకులు పెండ్లి మడుగు రాజు గౌడ్, సుధాకర్ గౌడ్,నరేష్, జంగయ్య,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.


## మనవత్వం చాటుకున్న గేట్ కారేపల్లి ఆటో అడ్డ యూనియన్ నాయకులు

-ఇర్ప శ్రీను దశ దిన కార్యక్రమం కు నగదు చేయుత



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్ ఏప్రిల్ 08 :కారేపల్లి మండలం రేగులగూడెం గ్రామ పంచాయతీ లోని అనంతరం గ్రామంనందు వీధి వక్రీకరించి ఆనారోగ్య సమస్యల కారణంగా ఆటో డ్రైవర్ ఇర్ప శ్రీను మృతి చెందడం జరిగింది.ఆటో శ్రీను మృతి తో ఒక్కసారిగా గ్రామ ప్రజలు , గేట్ కారేపల్లి ఆటో యూనియన్ సభ్యులు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి లోనైనారు. ఇర్ప శ్రీను తండ్రి బుచ్చి రాములు కౌలు వారి వ్యవసాయ పనులు, కూలీపనులు చేస్తూ ముగ్గురు పిల్లలతో జీవనం సాగిస్తున్నాడు. ముగ్గురు పిల్లల్లో అమ్మాయి గత కొన్ని సంవత్సరాల క్రితం చనిపోగా, ఇద్దరు కుమారులతో కష్టపడుతూ బుచ్చి రాములు జీవిత ప్రయాణం చేస్తున్న తరుణంలో చిన్న కుమారుడు పలు ఆరోగ్య సమస్యల వలన గత మార్చి 27 శుక్రవారం నాడు మరణించడం జరిగింది. కళ్ల ముందు తోటి మిత్రుణ్ణి కోల్పోయిన ఆటో సంఘం , అటూ పేగుతేంచుకున్న ఇద్దరు పిల్లలను పోగొట్టుకున్న బుచ్చి రాములు కన్నీటి గాధాను చూడలేక చలించి పోయినా ఆటో యూనియన్ సభ్యులు దాతృత్వం తో ముందుకు వచ్చి ఇర్ప శ్రీను దశ దిన కార్యం కొరకు కుటుంబ పెద్ద బుచ్చి రాములకు 5,000 / వేల రూపాయలను బుధవారం సాయంత్రం అందజేయడం జరిగింది. ఆటో యూనియన్ సభ్యులు చేసిన మంచి పనికి గ్రామ పంచాయతీ ప్రజలు హర్షం వ్యక్తం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమం లో గేట్ కారేపల్లి ఆటో యూనియన్ అధ్యక్షుడు. దొడ్డ నాగయ్య , ఉపాధ్యక్షులు. నల్లగొర్ల లక్ష్మణ్ , కోశాధికారి చుంచు వెంకటేశ్వర్లు , మేకల రామకృష్ణ , మేకల నాగేంద్ర బాబు , బొర్రా ప్రసాద్ , తదితరులు పాల్గొన్నారు.

## అప్పనపల్లిలో బెల్ట్ షాపుపై దాడి 26 లీటర్ల మద్యం స్వాధీనం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 08:సిద్దిపేట కమిషనరేట్ టాస్క్‌ఫోర్స్ బృందం అక్రమ మద్యం విక్రయాలపై కఠిన చర్యలు కొనసాగిస్తోంది. విశ్వసనీయ సమాచారం మేరకు దుబ్బాక పోలీస్ స్టేషన్ పరిధిలోని అప్పనపల్లి గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపుపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు మరియు దుబ్బాక పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో మొత్తం 26.09 లీటర్ల మద్యంను సీజ్ చేసి స్వాధీనం చేసుకున్నారు. అప్పనపల్లి గ్రామానికి చెందిన మెరుగు సత్యనారాయణ (48) అనే వ్యక్తి తన నివాసంలోనే అక్రమంగా మద్యం విక్రయిస్తూ, సిట్టింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతున్నట్లు దుబ్బాక ఎస్ఐ కీర్తిరాజు తెలిపారు. ప్రభుత్వం విధించిన నిబంధనలకు విరుద్ధంగా అక్రమ మద్యం విక్రయాలు నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## పిడిఎస్ బియ్యం అక్రమ నిలువల పై టాస్క్ ఫోర్స్ దాడులు.

టాస్క్ ఫోర్స్ సీఐ బాబూలాల్....వెల్లడి



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 08 (లోకల్ గైడ్ న్యూస్):హన్మకొండ, హసన్ పర్తి మండలంలోని చింతగట్టు శివారులో పిడిఎస్ బియ్యం అక్రమ నిల్వలపై టాస్క్ ఫోర్స్ అధికారుల మెరుపు దాడి చేసి సుమారు ఏడు లక్షల రూపాయల విలువైన రెండు వందల క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నారు. ఈ దాడిలో మొత్తం నాలుగు వందల పదహారు బియ్యం బస్తాలను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్ ఫోర్స్ సీఐ బాబూలాల్ తెలిపారు.అక్రమంగా బియ్యాన్ని తరలిస్తున్న ఒర్సు భాను అనే వ్యక్తిని అదుపులో కి తీసుకొని విచారించగా మోటం మధుకర్, చిట్టూరి ఎర్రగట్టు లు కలిసి పిడిఎస్ బియ్యం వ్యాపారం చేస్తున్నామని తెలిపారన్నారు. మిగతా నిందితులను త్వరలో పట్టుకుంటామని, తదుపరి విచారణ నిమిత్తం పట్టుబడిన నిందితుడిని, బియ్యాన్ని కె యు పోలీస్ లకు అప్పగించామన్నారు.ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ పోలీసులు, టాస్క్ ఫోర్స్ పోలీసుల బృందం పాల్గొన్నారు.

## నూతన ఈవీఎం గోదాముకు ఈవీఎంల తరలింపు

వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తరలింపు

ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



హనుమకొండ టౌన్,ఏప్రిల్ 08(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ:వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో తాత్కాలిక ఈవీఎం గోదాముల నుండి హనుమకొండ జిల్లాకు సంబంధించిన ఈవీఎంలను హనుమకొండ సుబేదారి రెడ్ క్రాస్ వెనకాల నూతనంగా నిర్మించిన జిల్లా



ఈవీఎంల గిడ్డంగి( గోదాం)కు బుధవారం పటిష్ట భద్రత మధ్య ప్రత్యేక వాహనాల్లో తరలించారు. జిల్లాకు సంబంధించిన ఈవీఎంలు, వివి ప్యాట్లను భద్రపరిచిన బాక్సుల తరలింపు ప్రక్రియను ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని ఈవీఎం గోదాముల వద్ద జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ప్రత్యక్షంగా ఉండి తరలింపు ప్రక్రియను పరిశీలించారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఈవీఎంల గోదాంలకు వేసి ఉన్న సీళ్లను తెరిచి ఈవీఎం, వివిప్యాట్ల బాక్సులను నూతనంగా నిర్మించిన శాశ్వత ఈవీఎం గోదాంకు పటిష్ట పోలీస్ భద్రత మధ్య అధికారులు తరలించారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి సత్యపాల్ రెడ్డి, హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, తహసిల్దార్లు ,రవీందర్ రెడ్డి, రాజు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, డిప్యూటీ తాసిల్దార్ శ్యాం కుమార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు శ్యాంసుందర్, రజనీకాంత్, ఎండి నేహాల్, మహమ్మద్ రహీం ఖాన్, వీరానంద్, తదితరులతోపాటు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లంపాడులో హైవై జంక్షన్ లో 365 ఫుడ్ కోర్టు భారీ ప్రాజెక్ట్ కి భూమి పూజ



ఖమ్మం :లోకల్ గైడ్ : ఖమ్మం నగరం సమీపంలో తలంపాడు వద్ద నాగపూర్ హైవే సూర్యపేట హైవే జంక్షన్ వద్ద ఎస్వీఎస్ గ్రూప్ హోటల్స్ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో 365 ఫుడ్ కోర్ట్ కి భూమి పూజ నిర్వహించారు. ఖమ్మం నగరంలో రెస్టిన్ హోటల్ అమ్మ హోటల్ తో జాతీయ అంత జాతీయ ఖ్యాతి సాధించిన శ్రీధర్ మరియు సామినేని రవి ఆధ్వర్యంలో భారీ స్థాయిలో హోటల్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు . గత 30 సంవత్సరాల పూర్వ అనుభవంతో చీఎ365దీదీ వైజాగ్ తో హైదరాబాద్ హైవే బిసైడ్ సాకేత్ ఫిల్లింగ్ స్టేషన్ తల్లంపాడు జంక్షన్ నందు ఖమ్మం నుంచి పది ఎన్ని




కిలోమీటర్ దూరంలో ఖమ్మం కోదాడ సూర్యాపేట వారందరికి అందుబాటులో త్రి స్టిన్ రెస్టారెంట్ ను 50వేల చదరపు గజాలలో పెట్టాలని ఆలోచన రావడం చాలా ఆనందంగా ఉందని ఇందులో ఇంటర్నేషనల్ మ్యాపింగ్ , హోమ్ థియేటర్ , 40 ఎంపీ థియేటర్ , వెన్నపూస టిఫిన్ సెంటర్ , వెజ్ & నాన్ వెజ్ సపరేటు గా ఎవ్రీథింగ్ ఉంటాయన్నారు . ఒకే టేబుల్ పై ఐదుగురు సీఎంలకు సర్వీస్ చేసిన అనుభవం కలదన్నారు . ఈ కార్యక్రమంలో ఆంధ్రా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ , మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ , మిత్ర గ్రూప్ చైర్మన్ అండ్ ప్రెసిడెంట్ , ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ కురువెళ్ల ప్రవీణ్ కుమార్ , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆఫీస్ ఇన్చార్జి దయాకర్ రెడ్డి , ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ , రాందాస్ నాయక్ , సండ్ర వెంకట వీరయ్య , భాగం హేమంతరావు , బాలసాని లక్ష్మీనారాయణ , మురళి , రమేష్ రెడ్డి , శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు .

## గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి ఆరోగ్య పరిస్థితిపై పర్యవేక్షణ కొనసాగించాలి

కలెక్టర్ గరిమ అగ్రవాల్

వైద్య ఆరోగ్యశాఖ సేవలపై సమీక్ష



రాజన్న సిరిసిల్ల జిల్లా: ( లోకల్ గైడ్ తెలంగాణ ):గర్భిణులపై వైద్యులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, నిరంతరం వారి ఆరోగ్య పరిస్థితిపై పర్యవేక్షణ కొనసాగించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మాతా, శిశు మరణాలు, తదితర అంశాలపై వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాలు సముదా యంలో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించగా, కలెక్టర్ హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువుల మరణాలు జిల్లాలో జరగకూడదని స్పష్టం చేశారు. ప్రోగ్రామ్ ఆఫీసర్లు, డాక్టర్లు, ఆశ కార్యకర్తలు నిత్యం గర్భిణులతో మాట్లాడాలని వారి కుటుంబ ఆరోగ్య చరిత్ర ఇతర వివరాలు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వ దవాఖానల్లోనే ఎక్కువ ప్రసవాలు అయ్యేలా వైద్యులు శ్రద్ధ పెట్టాలని, గర్భిణులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సమీక్ష సమావేశంలో జిల్లా వైద్యాధికారి రజిత, డిప్యూటీ డీఎంహెచ్ఓ నాగేంద్రబాబు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సైబరాబాద్ పోలీస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ సర్వసభ్య సమావేశం





సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ); సైబరాబాద్ పోలీస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ (సిపిసిసిఎస్) మూడవ సర్వసభ్య సమావేశం కమిషనరేట్ ఆడిటోరియంలో సొసైటీ అధ్యక్షులు, సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎమ్.రమేష్ అధ్యక్షతన జరిగింది. సెక్రటరీ ఎస్.రవికుమార్ మాట్లాడుతూ.. 1951లో రూ.10తో ప్రారంభమైన సొసైటీ ప్రస్తుతం రూ.100 కోట్ల టర్నోవర్‌కు చేరిందని తెలిపారు. సభ్యుల సంక్షేమానికి చర్యలు, అడ్మిన్ డీసీపీ టి.అన్నపూర్ణ తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి, 681 మంది సభ్యులకు 8.5 శాతం వడ్డీతో రూ.43.09 కోట్ల రుణాలు అందించగా, 6 మంది మృత సభ్యుల కుటుంబాలకు రూ.1 లక్ష చొప్పున సహాయం చేశారు. 93 మంది సభ్యుల పిల్లలకు చెందిన 105 మందికి రూ.9.65 లక్షల స్కాలర్‌షిప్‌లు అందించారు. అలాగే రూ.9.87 లక్షల రుణ మాఫీ చేశారు. ఈ సందర్భంగా సీపీ డాక్టర్ ఎమ్. రమేష్ మాట్లాడుతూ..పోలీసు సిబ్బంది సంక్షేమంలో సొసైటీ కీలక పాత్ర పోషిస్తోందని, పారదర్శకంగా నడుస్తున్న సంస్థగా ప్రశంసించారు. ఇన్కమ్ టాక్స్ నోటీసుల సమస్యను నిపుణుల సలహాలతో పరిష్కరిస్తామని తెలిపారు.కోశాధికారి జి. మల్లేష్ 13 శాతం డివిడెండ్ ప్రకటించగా, కోఆపరేటివ్ శాఖకు చెందిన టి. రమాదేవి సంస్థ పనితీరును అభినందించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్.కోటి రెడ్డి, టి. అన్నపూర్ణ, రితిరాజ్, ముత్యం రెడ్డి, శోభన్ కుమార్, సృజన కర్ణం, సంజీవ్, రంజన్ రతన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కి భద్రత కల్పించాలి

వేముల గోపీనాథ్



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 8 .(లోకల్ గైడ్)నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత కు భద్రత 2 ప్లస్ 2 సెక్యూరిటీని కల్పించాలని కాంగ్రెస్ నేత వేముల గోపీనాథ్ కోరారు . మంగళవారం ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు.తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అనేక ఉద్యమాలు నిర్వహించి,నేడు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టి నిరంతరం ఎస్సీ ఎస్టీ,బిసి బడుగు బలహీన వర్గాలకు అండగా ప్రజా సమస్యల పరిష్కారానికి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో ఆయనకు భద్రత పరమైన ముప్పు ఏర్పడి ఉన్నందున 2+2 సెక్యూరిటీని పెంచాలని కోరారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే గర్భిణులు వైద్యం పొందాలి- కలెక్టర్




సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ)ఏప్రిల్ 08:జిల్లాలోని ప్రభుత్వ మాతా-శిశు ఆరోగ్య కేంద్రాల్లో గర్భిణి మహిళలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ శ్రీమతి కె. హైమావతి తెలిపారు. గర్భిణులు తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే వైద్యం పొందాలని సూచించారు.బుధవారం జిల్లా కేంద్రంలోని జనరల్ ఆసుపత్రిలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా నిర్వహించిన “సేఫ్ మదర్ డే” కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఏప్రిల్ 6 నుండి 11 వరకు హెల్త్ వీక్‌గా నిర్వహిస్తూ తల్లి-శిశు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టిన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గర్భధారణ ప్రారంభం నుండి శిశువు జననం వరకు తల్లి-శిశువుల ఆరోగ్య పరిరక్షణ ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని చెప్పారు.గర్భిణులు వైద్యుల సూచనలు పాటిస్తూ పౌష్టికాహారం తీసుకోవడం, మానసిక ప్రశాంతతను కాపాడుకోవడం అవసరమని సూచించారు. గర్భధారణ నిర్ధారణ అయిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రానికి సమాచారం ఇవ్వాలని తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని, గర్భధారణ 7వ, 8వ, 9వ నెలల్లో తప్పనిసరిగా పరీక్షలు చేయించుకుని, ప్రసవం కూడా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే చేయించుకోవాలని సూచించారు. గర్భిణుల ఆరోగ్యానికి కుటుంబ సభ్యుల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా. ధనరాజ్, సైకియాట్రి విభాగం హెచ్‌వోడి డా. శాంతి, ఎన్‌సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డా. బాబ్జి, డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అనంతరం జిల్లా జనరల్ ఆసుపత్రిలోని సైకియాట్రి విభాగం, డి-అడిక్షన్ సెంటర్‌ను సందర్శించిన కలెక్టర్, డిప్రెషన్‌తో బాధపడుతున్న రోగితో మాట్లాడి ధైర్యం చెప్పారు. జీవితం ఎంతో విలువైనదని, సమస్యలను ఎదుర్కొంటూ ముందుకు సాగాలని, మానసికంగా దృఢంగా ఉండాలని సూచించారు.

## కూరగాయలు సాగు పెంచేందుకు ప్రత్యేక చర్యలు

కలెక్టర్ గరిమ అగ్రవాల్

రైతులకు విత్తనాల ప్యాకెట్లు పంపిణీ



రాజన్న సిరిసిల్ల జిల్లా: (లోకల్ గైడ్ తెలంగాణ):రైతులు కూరగాయలు సాగు పెంచేందుకు రాష్ట్ర ఉద్యానవన శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. రాష్ట్ర ఉద్యానవన శాఖ ఆద్వర్యంలో రాష్ట్రంలో కూరగాయల సాగు కు ప్రోత్సాహం అందించేందుకు, కూరగాయల కొరత రాకుండా ఉండేందుకు రైతులకు ఉచితంగా విత్తనాల ప్యాకెట్లు పంపించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఉద్యానవన శాఖ నుంచి జిల్లాకు మొత్తం 1250 విత్తనాల ప్యాకెట్లు వచ్చాయని తెలిపారు. విత్తనాల ప్యాకెట్లు సద్వినియోగం చేసుకోవాలని రైతులకు పిలుపు నిచ్చారు. ఈ ప్యాకెట్ లో టమాట, బెండ, మిరప, తోట కూర, పాలకూర విత్తనాలు ఉంటాయని వెల్లడించారు. ఒక్కో ప్యాకెట్ 20 గుంటల భూమి విస్తీర్ణంనకు సరిపోతుందని కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో ఉద్యానవన శాఖ జిల్లా అధికారి శరత్ బాబు, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, ఉద్యానవన శాఖ అధికారి గోవర్ధన్, పీఏసీఎస్ కూరగాయల వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ప్రాంగణంలో చలివేంద్ర ప్రారంభం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 8. (లోకల్ గైడ్)ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కలెక్టరేట్ ఉద్యోగస్తులు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జిల్లా కలెక్టర్. బి చంద్రశేఖర్ ప్రారంభించారు.బుధ వారం కలెక్టరేట్ ప్రాంగణంలోఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని



ప్రారంభించి నారు.రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, కలెక్టరేట్‌కు వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.వేసవి కాలంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణ ఎంతో ముఖ్యమని, అందుకే తాగునీటి సౌకర్యాలు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కలెక్టరేట్‌కు వచ్చే ప్రతి ఒక్కరికీ చల్లని తాగునీరు అందేలా ప్రత్యేకంగా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె శ్రీనివాస్ స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై అశోక్ రెడ్డి. ఏవో మోతిలాల్ సూపర్డెంట్ కృష్ణమూర్తి ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ సేవలపై ఆకస్మిక తనిఖీ - గోల్డెన్ అవర్లో సేవలు అందించాలి

-అత్యవసర సేవల నాణ్యతపై సమగ్ర పరిశీలన

-క్వాలిటీ కంట్రోల్ అధికారి వెంకటేశ్వర్లు



ఖమ్మం జిల్లా,కారేపల్లి:లోకల్ గైడ్, ఏప్రిల్ 08 : అత్యవసర వైద్య సేవల నాణ్యతను మెరుగుపర్చే దిశగా 108 అంబులెన్స్ సేవలపై ఆకస్మిక తనిఖీ నిర్వహించారు అని క్వాలిటీ కంట్రోల్ ఆడిటింగ్ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం సింగరేణి ప్రాంతంలో నిర్వహించిన తనిఖీలో అంబులెన్స్‌లో ఉన్న వైద్య పరికరాలు, వాహన నిర్వహణ, మందుల లభ్యత, ఆక్సిజన్ నిల్వలను సమగ్రంగా పరిశీలించారు. సేవల సామర్థ్యాన్ని అంచనా వేసేందుకు నెలవారీ కేసుల వివరాలను సేకరించారు. ప్రమాదాలు లేదా అత్యవసర పరిస్థితుల్లో బాధితులను గోల్డెన్ అవర్‌లోనే సమీప ఆసుపత్రులకు చేర్చడం అత్యంత ముఖ్యమని వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం చేయకుండా సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ మేనేజర్ నసీరుద్దీన్, సూపర్వైజర్ దుర్గాప్రసాద్, సిబ్బంది అనిత, సంపత్ పాల్గొన్నారు. అత్యవసర సేవల నాణ్యతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ తనిఖీ నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.అయ్యప్ప గురుస్వామి, రైతు సేవా సంఘం నాయకుడు సామాజిక సేవ కార్యకర్త కాకర్ల భీమయ్య ను భారతీయ కిసాన్ సాంగ్ జిల్లా శిక్షణ శిబిరం నిర్వహిస్తున్న దామరిగిద్ద శిరిడీ సాయిబాబా మంది రంలో రైతాంగానికి ఆయన సేవలకు గుర్తింపుగా భారతీయ కిసాన్ సాంగ్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబ శాలువా మెమెంటుతో ఘనంగా సన్మానించారు. అందులో భాగంగా శిరిడి సాయిబాబా మందిరం నిర్మాణ కర్త వెంకటయ్య , జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్, బాపనపల్లి సర్పంచ్ సామాజిక సేవ కార్యకర్త తెలంగాణ రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షులు గవినోల శ్రీనివాస్ భారతీయ కిసాన్ సాంగ్ కమిటీ సభ్యుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఆయన నిరంతరంగా రైతాంగ సేవలు నిర్వహిస్తున్న సందర్భంగా సేవకు గుర్తింపుగా స్నేహపూర్వకంగా మిత్రులకు సన్మానించడం జరిగింది.

## ఇందిరమ్మ ఇళ్లతో ప్రతి పేదవాడికి నీడ - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

తిమ్మాపూర్ లో ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే


( లోకల్ గైడ్ షాద్ నగర్)ప్రతి పేద కుటుంబానికి ఇల్లు ఇవ్వడమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్థానిక కౌన్సిలర్ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పేద ప్రజల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాధ్యమైందని అన్నారు.నిరుపేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నదని వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, కాంగ్రెస్

## లింగాల లక్ష్మణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 08:బెజ్జంకి మండలంలో ప్రజా నాయకుడు, ప్రజల బంధువుగా పేరుగాంచిన లింగాల లక్ష్మణ్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ వేడుకలకు మానకొండూరు మాజీ శాసనసభ్యులు డాక్టర్ రసమయి బాలకిషన్ ముఖ్య అతిథిగా హాజరై లక్ష్మణ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ప్రజల మధ్య ఉండి సేవ చేసే నాయకుడని ప్రశంసించారు , తర్వాత కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ జరిగింది.బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాకాల మైపాల్ రెడ్డి నాయకత్వంలో జరిగిన కార్యక్రమంలో బెజ్జంకి సర్పంచ్ బొల్లం శ్రీధర్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన విభాగం, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## దుబ్బాకలో చెరుకు శ్రీనివాస్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ)ఏప్రిల్ 08: దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పలు కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలతో మమేకమయ్యారు.గజ్వేల్ పట్టణ కేంద్రంలోని రాచీ ఫంక్షన్ హాల్‌లో రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామానికి చెందిన నీరుడి బిక్షపతి స్వరూప గారి కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.అలాగే దౌల్తాబాద్ మండలం మాచినపల్లి గ్రామం చేరిల్లలో అంగన్వాడి పాఠశాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో విద్యా వసతుల అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నట్లు తెలిపారు.ఇక దౌల్తాబాద్ మండలం శౌరిపూర్ గ్రామంలో సీఆర్ఆర్ నిధులతో రూ.5 లక్షల వ్యయంతో చేపట్టిన డ్రైనేజ్ పనులను ప్రారంభించారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## జయ శ్రీనివాస్ కి దళిత రత్న అవార్డు ..



లోకల్ గైడ్ శేరిలింగంపల్లి : రోజు తెలంగాణ రాష్ట్ర: ప్రభుత్వం అధికారికంగా చేపట్టిన బాబు జాగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జయ శ్రీనివాస్ గత పది సంవత్సరాలుగా చేస్తున్న సేవ కార్యక్రమాలను గుర్తించి ప్రభుత్వం అధికారికంగా దళిత రత్న అవార్డు ను తేదీ 08-04-2026 ఉదయం మంత్రి నివాసం లో అడ్లూరి లక్ష్మణ్ , మరియు ఎస్ సి ఆర్ పి ఎస్ అధ్యక్షులు సుదర్శన్ బాబు , ఉప అధ్యక్షులు రుద్రారం శంకర్ ల చేతులమిదిగా అవార్డును జయశ్రీనివాస్ అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో పలువురు ప్రముఖులు, ప్రజా సంఘాలు నాయకులు పాల్గొన్నారు.

## నల్గొండలో సీసీ కెమెరాల పునరుద్ధరణ - ప్రజల భద్రతే లక్ష్యంగా నల్గొండలో సీసీ కెమెరాలు మళ్లీ యాక్టివ్!.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 8 .(లోకల్ గైడ్)నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆధ్వర్యంలో గతంలో నల్గొండ పట్టణంలో ఏర్పాటు





చేసిన సీసీ కెమెరాలలో కొన్ని పనిచేయకపోవడంతో, వాటి మరమ్మత్తుల కోసం బుధవారం నల్గొండ టూ టౌన్ ఎస్ఐ సైదులు స్వయంగా రంగంలోకి దిగారు.పనిచేయని కెమెరాల వివరాలను సేకరించి, స్థానిక 18వ , 19వ వార్డు కార్పొరేటర్లు ఆలకుంట్ల ఝాన్సీ - నాగరత్నం రాజు, గోగుల గణేష్ ల సహకారంతో సీసీ కెమెరాలను మరమ్మత్తులు చేయించి మళ్లీ వాడకంలోకి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఎస్ఐ సైదులు మాట్లాడుతూ నల్గొండలో సీసీ కెమెరాలు ఎల్లవేళలా నిఘాగా పనిచేస్తూ, నేరాల నివారణకు, ట్రాఫిక్ నియంత్రణకు, అలాగే అత్యవసర పరిస్థితుల్లో పోలీసులకు కీలక ఆధారాలుగా ఉపయోగపడతాయని తెలిపారు. ప్రజల భద్రతలో సీసీ కెమెరాలు ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.సీసీ కెమెరాల పునరుద్ధరణకు సహకరించిన 18వ, 19వ డివిజన్ కార్పొరేటర్లకు నల్గొండ టూ టౌన్ ఎస్ఐ సైదులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కన్నెపల్లి పోలీస్ స్టేషన్ నిర్మాణ పనులు పరిశీలించిన సిపి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్ కన్నెపల్లి పోలీస్ స్టేషన్ నూతన భవనం నిర్మాణ పనులను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ,ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.అదేవిధంగా ప్రారంభోత్సవ కార్యక్రమాలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తిచేసి,ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సిపి వెంట మంచిర్యాల డిసిపి భాస్కర్,బెల్లంపల్లి ఎసిపి కిరణ్ కుమార్,తాండూరు,బెల్లంపల్లి టౌన్ సిఐలు దేవయ్య,శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## యువత మంచి మార్గంలో నడవాలి . టూ టౌన్ ఎస్ఐ ఎర్ర సైదులు .




నల్గొండ జిల్లా లోకల్ గైడ్ ':పానగల్‌లో కౌండిన్య యువ దళం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని నల్గొండ టూ టౌన్ ఎస్ఐ ఎర్ర సైదులుప్రారంభించారు. ఈ సందర్భంగా నల్గొండ టు టౌన్ ఎస్ఐ ఎర్ర సైదులు మాట్లాడుతూ, యువత చెడు అలవాట్లు, వ్యసనాలకు దూరంగా ఉండి సమాజానికి



ఉపయోగపడే మంచి కార్యక్రమాలలో పాల్గొనాలని సూచించారు.యువత తమ శక్తిని మంచి దిశగా మలిస్తే సమాజంలో గొప్ప మార్పులు తీసుకురాగలరని తెలిపారు.పానగల్ యువత ఈ విధంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అని పేర్కొంటూ, కౌండిన్య యువ దళం సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో రెండో వార్డ్ గౌరవ కార్పొరేటర్ పెరిక యాదయ్య పాల్గొని యువత సేవా భావాన్ని ప్రశంసించారు. కౌండిన్య యువ దళం అధ్యక్షుడు కొండ వంశీ గౌడ్, జనరల్ సెక్రటరీ కొండ యశ్వంత్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో యువ దళం సభ్యులు కొండ నరేష్,జెర్రిపోతుల యాదయ్య,గుండగొని శ్రీను,కొప్పు ప్రవీణ్,కొప్పు సత్తయ్య ,గుండగొని లచ్చయ్యభీమనపల్లి శ్రీకాంత్, కొండ ప్రవీణ్, ఆగు యాదగిరి ,మదన్ సాయి,గుండగొని సత్తయ్య, గుండగోని నాగరాజు , సైదులు,సాయి, స్థానికులు పాల్గొన్నారు.

## రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమే.. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలకు విసిగి వేసారిన ప్రజలు.



లోకల్ గైడ్ ' ఖమ్మం:ముఖ్య నాయకుల సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్.ఏప్రిల్ 19న ఖమ్మంలో మినీ ప్లీనరి..హాజరుకానున్న తన్నీరు హరీష్ రావు..ఖమ్మం నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశం మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నివాసంలో జరిగింది.ఈ సమావేశంలో పువ్వాడ అజయ్ కుమార్ గారు మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ దాటికి తట్టుకోలేక అధికార పార్టీ సస్పెండ్ చేసే స్థాయికి దిగజారిందని ఏద్దేవా చేశారు.కాంగ్రెస్ ఇచ్చిన 6గ్యారంటీలు హామీలు నెరవేర్చలేక బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పనులను తమ పనులుగా చూపించుకుంటూ ప్రజలను మభ్య పెడుతున్నారు.గత ఎన్నికల్లో వ్యక్తిత్వ హననం చేసి రెండు మూడు రోజులు ముందుగా వచ్చి అధికారం లోకి వచ్చారు.కేసీఆర్ గారి మీద నా మీద చెడు ప్రచారం చేసి పబ్బం గడుపుకున్నారు నిజం నవాబ్ కాలంలో ఖాసీం రిజ్వి లాగా పాలించారు అన్నారు.ఇప్పుడు వెలుగుమట్లను గాజాగా చేశారని దుయ్యబట్టారు. మట్టి గుట్టలు అమ్ముకున్నాడని ఎన్నో నిందలు వేశారు మరి ఇప్పటి వరకు ఏమి నిరూపించారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత గుట్టలన్ని మాయం అయ్యాయి దానికి ఏమి సమాధానం చెపుతారు అని డిమాండ్ చేసారు.మన రాష్ట్రంలో చేసింది ఏమి లేదు కేరళ వెళ్ళి నేను మీకు అండగా ఉంటా అన్న రేవంత్ రెడ్డికి కేరళ సీఎం పినరాయి విజయన్ గట్టి బుద్ది చెప్పారు. మన ఖమ్మం వెలుగుమట్ల ఇళు ్ళ కూల్చడం దారుణం అని విజయన్ ట్విట్టర్ లో కూడా పోస్ట్ చేశారు.1/70 లో ఉన్న భూములు కూడా మంత్రులు ఎలా కొనుకొన్నారు.హైదరాబాద్ చుట్టూ భూములు ఆక్రమించుకుంటూ పేదలను పెద్దవారిని ఎవరిని వదలకుండా రౌడీలతో బెదిరిస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండున్నర ఏళ్ళు అయింది వచ్చి ఒరగబెట్టింది ఏమి ప్రజలకు అర్ధం అయింది..వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే..అని కార్యకర్తలకు దైర్యం చెప్పారు.కార్యక్రమంలో నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు,మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ =జీజ కృష్ణ, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,టేకులపల్లి మాజీ సొసైటీ అధ్యక్షుడు బీరెడ్డి నాగచంద్రారెడ్డి,కార్పొరేటర్ మక్బుల్,దండా జ్యోతిరెడ్డి,పల్లా రోజ్లీనా,కూరాకుల వలరాజు,బుర్రి వెంకటేశ్వర్లు, మాటేటి నాగేశ్వరరావు, శీలంశెట్టి వీరభద్రం,మండల అధ్యక్షుడు వీరు నాయక్,మాజీ వైస్ ఎంపిపి గుత్తా రవి,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిన్ని కోటేశ్వరరావు,మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి,పోట్ల



శ్రీకాంత్,సిరిపురపు సుదర్శన్,ఎర్రా అప్పారావు,కోప్పర నరసింహారావు,వల్లభనేని రామారావు,నగర మైనారిటీ అధ్యక్షుడు షంసుద్దీన్,ప్రచార కార్యదర్శి షకీనా,సర్పంచ్ కొంటెముక్కల వెంకటేశ్వర్లు, పెంట్యా,మూర్తి,మాటేటి కిరణ్,ధనలక్ష్మి, మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపిటిసిలు నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెర్కపల్లిలో సిసి రోడ్డు పనులు ప్రారంభం..




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని పెర్కపల్లి గ్రామ పంచాయతీలో 6వ వార్డులో 5లక్షల రూపాయల డి ఎం ఎఫ్ టి నిధులతో బుధవారం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రామచందర్ బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశానుసారం సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రతి గ్రామం అన్నివిధాల అభివృద్ధి చెందుతుందని నిధుల సమీకరణలో,గ్రామాల అభివృద్ధికి బెల్లంపల్లి ఎమ్మెల్యే ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ జాయింట్ కన్వీనర్ నాతరీ స్వామి,కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగతి సత్యనారాయణ,అధికార ప్రతినిధి బత్తుల రవి,లంబాడి తండా సర్పంచ్ సాగర్ల లక్ష్మణ్,ఉప సర్పంచ్ రంగ ప్రశాంత్,పెర్కపల్లి సర్పంచ్ జరుపుల సాయికిరణ్,ఉప సర్పంచ్ సింగతి శ్యామల,వార్డు సభ్యులు బోలిశెట్టి సుధాకర్,అచ్చె స్వామి,చిలుముల వెంకటస్వామి,నాయకులు బాకం కొమురయ్య,సందెల మల్లేష్,సింగతి ప్రభాకర్,బాకం అంజయ్య,ముతే కొమురయ్య,కుదిరె తిరుపతి,సందెల రాజశేఖర్,బాకం నాగేష్,కుదిరె బాపు,కుదిరె రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపునకు గురైన గిరిజన గురుకుల పాఠశాల నాగిరెడ్డిపేట్ కు గ్రీన్కో ఫౌండేషన్ ఆపన్నహస్తం



లోకల్ గైడ్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 8- కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఐఏఎస్ సమక్షంలో కంప్యూటర్ల అందజేత.కామారెడ్డి జిల్లా, సరంపల్లిలోని గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల, గతేడాది వచ్చిన భారీ వరదల కారణంగా తీవ్రమైన నష్టాన్ని చవిచూసింది. ముఖ్యంగా కంప్యూటర్ ల్యాబ్ పూర్తిగా నీట మునిగిపోయి విద్యార్థుల చదువుకు ఆటంకంగా మారింది. ఈ సమస్యను ప్రిన్సిపల్ బి. అమర్ సింగ్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఐఏఎస్ గారి దృష్టికి తీసుకువెళ్లగా, వారు సానుకూలంగా స్పందించి తక్షణ సాయం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు.. గ్రీన్కో ఫౌండేషన్ ప్రతినిధులకు, అలాగే ఇంతటి గొప్ప అవకాశం కల్పించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## రేగులగూడెం అంగన్వాడీ కేంద్రంలో స్పెషల్ గ్రోత్ డ్రైవ్ కార్యక్రమం

-సర్పంచ్ వీసాం మోతీ వీరస్వామి



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఏప్రిల్ 08 : కారేపల్లి మండలం రేగులగూడెం గ్రామం నందు అంగన్వాడీ కేంద్రంలో చిన్నరులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టమ్మకంగా చేపట్టిన కార్యక్రమం ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో కార్యాచరణ లో భాగంగా పిల్లలకు " స్పెషల్ గ్రోత్ డ్రైవ్ కార్యక్రమం " ను సర్పంచ్ మోతీ వీరస్వామి , అంగన్వాడీ సూపర్ వైజర్ దేవేంద్ర , కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ,మాజీ దేవస్థాన చైర్మన్ అడ్డగోడ ఐలయ్య ఆధ్వర్యంలో లో పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తో నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా సర్పంచ్ మోతీ వీరస్వామి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో సిబ్బంది పిల్లలపై ప్రత్యేక చొరవ చూపాలని , పిల్లల ఆరోగ్యం, ఎదుగుదల , బరువు , ఎత్తు అన్నీ సమతుల్యతలు ఉండే విధంగా ప్రతి రోజు రోజువారీ కార్యక్రమం లో భాగం చేసుకొని విధిగా చూడాలని సిబ్బంది కీ తెలిపినాడు. అంగన్వాడీ కేంద్రం లో గర్భిణీ స్త్రీ లా పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సర్పంచ్ అంగన్వాడీ సూపర్ వైజర్, టీచర్ కు తెలిపినాడు.ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు అడ్డగోడ ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ సెంటర్లల్లో పిల్లల పోషణ , ఎదుగుదలకు, గర్భిణీ స్త్రీ లల్లో పిండం ఎదుగుదలకు, ఐరన్ లోపం, పిల్లలు , తల్లులకు లేకుండా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నాడు . పిల్లలకు కావాల్సిన బియ్యం , పప్పులు , ఎగ్స్ , స్నాక్స్ ,విధిగా కేంద్రాలకు అందుతున్నాయి అంగన్వాడీ సిబ్బంది పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపించి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారం అందజేసి చిన్నారులను ఆరోగ్య వంతంగా, పౌష్టికంగా, దృడంగా ఉండేవిధంగా చూడాలని అంగన్వాడీ సిబ్బంది నీ కోరడం జరిగింది. ఈ కార్యక్రమం గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు , అంగన్వాడీ సిబ్బంది , రొట్టమాకు రేవు ఏ డబ్ల్యూ సీ , గ్రామ పంచాయతీ ప్రజలు , చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

## హెచ్ పీ వీ వ్యాక్సినేషన్ పై మరింత అవగాహన అవశ్యం

హెచ్ పీవీ వ్యాక్సిన్‌పోస్టర్ ఆవిష్కరణలోమంత్రి పొన్నం ప్రభాకర్




హుస్నాబాద్, ఏప్రిల్ 8, లోకల్ గైడ్: హెచ్ పీ వీ వ్యాక్సిన్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలంగాణ బీసీ, సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. అల్లు అర్జున్ జన్మదిన సందర్భంగా అల్లు అర్జున్ ఫ్యాన్స్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అంజియాదవ్ ఆదేశాల మేరకు ఆ సంఘం రాష్ట్ర సెక్రెటరీ పైసా శ్రీకాంత్, కొండేటి సతీష్, దొబ్బల అనిల్, వేముగంటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆవేర్ నెస్ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని హెచ్ పీవీ వ్యాక్సిన్‌పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం మంత్రి ప్రభాకర్ మాట్లాడుతూ..హెచ్ పీ వీ వ్యాక్సిన్ బాలికల ఆరోగ్య పరిరక్షణకోసం దీనిని వేయించాలని సూచించారు.14 ఏళ్ళ వయస్సు నిండిన ప్రతి బాలిక ఈ వ్యాక్సిన్ తీసుకుంటే గర్భాశయ క్యాన్సర్ ప్రమాదం నుంచి తప్పించుకోవచ్చు అన్నారు.

# రబీ ధాన్యం కొనుగోలులో రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదు.

రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 8. (లోకల్ గైడ్) రబీ ధాన్యంకొనుగోలులో రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతును కొనుగోలుదారులు లేదా మిల్లర్లు ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఎండలను దృష్టిలో ఉంచుకొని కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని ఆయన అధికారులను ఆదేశించారు.బుధవారం మంత్రి నల్గొండ జిల్లా ,నల్గొండ, కనగల్ మండలాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అంతేకాక ఇదివరకే ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ముందుగా నల్గొండ మండలం జి. చెన్నారం గ్రామం శివారులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు.అనంతరం కనగల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి తనిఖీ చేసి ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. లారీల సమస్య ఉన్నట్లు నిర్వాహకులు మంత్రి దృష్టికి తీసుకురాగా వెంటనే కాంట్రాక్టర్ తో మాట్లాడి కనగల్ మండల కేంద్రంలో అవసరమైన లారీలు ఏర్పాటు చేయాలని, ఎట్టి పరిస్థితులలో



కొనుగోలు చేసిన ధాన్యం ఆగడానికి వీలులేదని, కనగల్ లో 6,జి ఎడవల్లిల్లో 8 లారీలు ఏర్పాటు చేయాలన్నారు. ఎండాకాలమైనందున ధాన్యం తేమ శాతం లో ఎలాంటి ఇబ్బంది లేదని, అలాగే తాలు,తరుగు సమస్య కూడా లేనందున కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేయాలని, అవసరమైతే రాత్రి సమయంలో లైట్లు ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేసి పంపించాలన్నారు. హమాలీల సమస్య లేకుండా చూసుకోవాలని చెప్పారు. అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియ ప్రారంభమైందని, క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ తో పాటు, రెవెన్యూ అదనపు కలెక్టర్, పౌరసరఫరాలు, మార్కెటింగ్, వ్యవసాయ రెవెన్యూ అధికారులందరూ ధాన్యం కొనుగోలును పర్యవేక్షిస్తున్నారని, ట్రాన్స్పోర్ట్ హమాలీలు, ఇతర సదుపాయాల సౌకర్యాల సమస్య లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని మంత్రి వెల్లడించారు. ధాన్యం కొనుగోలు విషయమై రైతులు ఎక్కడ ధర్నాలు చేయాల్సిన అవసరం లేదని, గత ప్రభుత్వ హయాంలో ధాన్యం కొనుగోలుకు రైతులు ఎంతో ఇబ్బందులకు గురయ్యారని తెలిపారు. ధాన్యం కొనుహులుకై జిల్లాలో ఐకెపి , పిఎసిఎస్ ల ద్వారా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని,నల్గొండ ,మిర్యాలగూడ ప్రాంతంలో అత్యధికంగా ధాన్యం వచ్చే ప్రాంతాలలో వీటిని ప్రారంభించినట్లు వెల్లడించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైస్ మిల్లర్లు సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి, పౌరసరఫరాల మంత్రితో మాట్లాడి పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. అవసరమైతే లైట్లు ఏర్పాటు చేసి రాత్రి సమయంలో కూడా ధాన్యం కొనుగోలు చేసి త్వరగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని పునరుద్ఘాటించారు. ఇందుకుగాను కొనుగోలు కేంద్రాలను రైస్ మిల్లులకు ముందే టాగింగ్ చేయడం జరిగిందని, ప్రతి రోజు ధాన్యం కొనుగోలను పర్యవేక్షించడం జరుగుతున్నదని తెలిపారు. తమది రైతు ప్రభుత్వమని, రైతు పండించిన సన్న ధాన్యానికి 500 రూపాయల బోనస్ కూడా ఇవ్వడం జరిగిందని, దొడ్డు ధాన్యం రేటు కూడా పెంచామని తెలిపారు. ఐకెపి మహిళా సంఘాలకు ధాన్యం నిల్వ ఉంచేందుకు 30 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాముల ను నిర్మిస్తామని అన్నారు .జిల్లాలో ఏఎమ్ఆర్పి కాల్వల ద్వారా ధాన్యం అత్యధికంగా పండించడం జరుగుతున్నదని ,ఎస్ఎల్బీసీ పూర్తి అయితే ఇంకా ఎక్కువ ధాన్యం వస్తుందన్నారు. 450 కోట్ల రూపాయలతో ఎంఆర్పి కాలువల లైనింగును చేపట్టడం జరిగిందని, పూర్తిస్థాయిలో కాలువలకు నీరు వస్తే కనగల్ చెరువును నింపుతామని, అధికారులు, మిల్లర్లు రైతులకు సహకరించాలని, ఏ ఒక్క రైతును ఇబ్బంది పెట్టవద్దని, వారం రోజులపాటు రాత్రి, పగలు అందరూ కష్టపడి పనిచేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలన్నారు. ఈ విషయంలో రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి పూర్తి సహకారం అందించాలని అన్నారు .జిల్లా కలెక్టర్ ప్రతిరోజు ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్, టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలన్నారు. అనంతరం మంత్రి కనగల్ మండలం జి.ఎడవల్లి, కురంపల్లి లలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశం, జిల్లా సహకార అధికారి పత్యానాయక్ ,డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి ,మార్కెటింగ్ శాఖ ఏడి ఛాయాదేవి, మండలాల ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

## వేసవి సెలవుల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి....

వన్ టౌన్ సిఐ కె శ్రీనివాసరావు.







మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలు అరికట్టడానికి వన్ టౌన్ సిఐ కె శ్రీనివాసరావు పోలీసు సిబ్బందితో ఆటో మైక్ సిస్టంతో ప్రజలందరికీ అర్థమయ్యేలా బుధవారం బహిరంగంగా చాటింపు వేశారు.వేసవి సెలవులు సమీపిస్తున్నందున పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ తమ పోలీసు సిబ్బందితో వినూత్న కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఇటీవల వరసగా చైన్ స్నాచింగ్ దొంగతనాలు జరుగుతున్నాయని,వేసవి సెలవులు సమీపస్తున్నందున పట్టణ ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఇటీవల కాలంలో పెద్దపల్లి,లక్షెటిపేటలో జరిగిన చైన్ స్నాచింగ్ లను దృష్టిలో ఉంచుకొని పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.బెల్లంపల్లి పట్టణంలో రైల్వే స్టేషన్ ఉన్నందున ఇతర రాష్ట్రాల నుండి కూడా దొంగలు రావడానికి ఆస్కారం ఉందన్నారు.అందుకే పట్టణ ప్రజలు అశ్రద్ధ చేయకుండా ఎవరైనా వేసవి సెలవులలో ఇల్లు వదిలి వెళ్లే ముందు ఇంటికి జాగ్రత్తగా తాళం వేసి వెళ్లాలన్నారు,తాళం వేసినట్లుగా కనపడకుండా కర్టన్ తో కవర్ చేయాలని,అదేవిధంగా ఎల్లవేళలా లైట్లు వెలిగేలా చూసుకోవాలని సూచించారు.ఇళ్ళు వదిలి వెళ్లే ముందు పోలీసులకు సమాచారం ఇస్తే పోలీసులు కూడా సంబంధిత ఇండ్లలో ఎలాంటి దొంగతనాలు జరగకుండా పెట్రోలింగ్ నిర్వహిస్తామన్నారు.ఇటీవల కాలంలో బంగారు ఆభరణాల దొంగతనం ఎక్కువగా నమోదవుతున్నందున ముఖ్యంగా మహిళలు బయటకు వెళ్లేటప్పుడు ఎక్కువ బంగారు ఆభరణాలు ధరించకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు.ఊరు వెళ్లే ముందు విలువైన బంగారు ఆభరణాలు డబ్బులు ఇంట్లో ఉండకుండా చూసుకోవాలని,బంగారు ఆభరణాలను బ్యాంకు లాకర్ లలో దాచుకోవాలని,ఇంటి చుట్టు పరిసర ప్రాంతాలలో ఎవరైనా అనుమానితులు కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.పట్టణ ప్రజలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి అనుమానం వచ్చిన డయల్ 100కు కాల్ చేయాలని కోరారు.

## మండల విద్యాధికారికి క్షమాపణ చెప్పిన ఉపాధ్యాయుడు.

- అనుచిత వ్యాఖ్యలపై విచారం వ్యక్తం.

- మరల పునరావృతం అయితే చర్యలు తీసుకోవాలని వినతి.



లోకల్ గైడ్/తాండూర్: మండల విద్యాధికారిపై చర్యలు తీసుకోవాలని అనుచిత వ్యాఖ్యలు చేసిన తపస్ మండల ప్రధాన కార్యదర్శి ఉపాధ్యాయుడు పట్లోళ్ల అనిల్ చివరకు క్షమాపణ చెప్పాడు. బుధవారం తహసీల్దార్ ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో సంబంధిత ఉపాధ్యాయుడు తన వ్యాఖ్యలపై విచారం వ్యక్తం చేస్తూ క్షమాపణలు తెలిపారు. తాను చేసిన వ్యాఖ్యలు అనుచితమని అంగీకరించి, ఇకపై అలాంటి మాటలు మాట్లాడనని హామీ ఇచ్చాడు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యా శాఖలో విధులు నిర్వర్తించడం బాధ్యతాయుతమైన పని అని, విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులందరికీ పెద్ద సంఖ్యలో సౌకర్యాలు కల్పించడం సులభం కాదని కూడా తెలిపారు.300 మంది ఉపాధ్యాయులకు గాను 91 మంది టీచర్లకు డ్యూటీలు సర్దుబాటు చేయడం చాలా కష్టమైన పనిని చెప్పాడు.అలాగే భవిష్యత్తులో మండల విద్యాధికారిపై ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయకుండా, విధి నిర్వహణలో ఎటువంటి ఆటంకాలు కలిగించబోనని స్పష్టం చేశారు. అనంతరం తహసిల్దార్, ఎంఈఓ, మాట్లాడుతూ..ఇకముందు ఇలాంటి ఘటనలు పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఉపాధి కూలీలకు ఫోటో క్యాప్చర్ ఇబ్బందులు.

## - హాజరు నమోదు ప్రక్రియలో సాంకేతిక సమస్యలు.

- ఫోటో క్యాప్చల్ కాకపోవడంతో నిరాశతో ఇంటి ముఖం.

- ఆవేదన వ్యక్తం చేస్తున్న ఉపాధి కూలీలు.



లోకల్ గైడ్/ తాండూర్: గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలు ఫోటో క్యాప్చర్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. పనిస్థలంలో హాజరు నమోదు కోసం తీసే ఫోటోలు సరిగా అప్‌లోడ్ కాకపోవడం వల్ల హాజరు నమోదు ఆలస్యం అవుతుందని కూలీలు వాపోతున్నారు.మొబైల్ నెట్‌వర్క్ సమస్యలు, యాప్ సరిగా పనిచేయకపోవడం, సర్వర్ లోపాలు వంటి కారణాలతో ఫోటో క్యాప్చర్ ప్రక్రియలో ఆటంకాలు ఏర్పడుతున్నాయి. దీని కారణంగా రోజువారీ పనికి వచ్చినప్పటికీ హాజరు నమోదు కాకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కొంతమంది కూలీలు పలుమార్లు ఫోటోలు తీసినా అప్‌లోడ్ కాకపోవడంతో సమయం వృథా అవుతుందని తెలిపారు. అధికారులు తక్షణ చర్యలు తీసుకుని ఈ సాంకేతిక సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.ఇదిలా ఉండగా, ఉపాధి పనిలో అవినీతి,అక్రమాలకు చెక్ పెట్టేందుకు కూలీల ఫోటోను క్యాప్చర్ చేసి అప్లోడ్ చేసే విధానాన్ని కేంద్రం ప్రవేశపెట్టింది. అదేవిధంగా కూలీల జాబ్ కార్డును ఆధార్తో లింకు చేయడంతో పాటు ఈ కేవైసీ విధానాన్ని సైతం అమలు చేశారు. ఒకరి స్థానంలో మరొకరు పనిచేయటం, సగం పూట మాత్రమే పనికి రావడం, వంటి వాటికి చెక్ పెట్టేందుకు ఈ విధానాన్ని అమలు చేసింది. అయితే ఈ విధానం చెప్పుకోవడానికి బాగానే ఉన్నా క్షేత్రస్థాయిలో మాత్రం ఫోటో క్యాప్షన్ కాకపోవడం సాంకేతిక సమస్యలు తలెత్తడంతో ఉపాధి కూలీలు పని ప్రదేశానికి వచ్చిన తర్వాత ఫోటో క్యాప్చర్ కాకపోవడంతో తిరిగి నిరాశతో వెనుతిరిగి పోతున్నారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ఉపాధి కూలీలు వేడుకుంటున్నారు.

## అక్రమ నిర్మాణాన్ని వెంటనే నిలిపి వేయాలి.

- ప్రభుత్వ విద్యాలయ విజయ పాఠశాల భూమిని స్వాధీనం చేసుకోవాలి.

- ఆర్డీవో, తహసిల్దార్లకు కౌన్సిలర్ల వినతి.



లోకల్ గైడ్/ తాండూర్: తాండూర్ పట్టణంలోని సర్వే నంబర్ 111లో ప్రభుత్వ విజయ విద్యాలయ ఉన్నత పాఠశాల భూమిపై జరుగుతున్న అక్రమ నిర్మాణాన్ని వెంటనే నిలిపి వేయాలని బిఆర్ఎస్ కౌన్సిలర్లు ఆర్డీవో మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్ లకు బుధవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తాండూర్ పట్టణంలో సర్వే నం.111లో ఉన్న ప్రభుత్వ విజయ విద్యాలయ ఉన్నత పాఠశాల భూమిపై జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.పట్టణ పరిధిలోని సర్వే నం.111లో ఉన్న ప్రభుత్వ విజయ విద్యాలయ ఉన్నత పాఠశాల భూమిపై ప్రస్తుతం షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం జరుగుతోంది. ఈ నిర్మాణం పేరుతో పాఠశాల భూమిని కూడా అక్రమంగా ఆక్రమిస్తున్నట్లు గుర్తించబడింది. ఇది కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తూ జరుగుతున్నది.ప్రభుత్వ మరియు విద్యాసంస్థలకు చెందిన భూమిని అక్రమంగా ఆక్రమించి వాణిజ్య ప్రయోజనాల కోసం వినియోగించడం ప్రజా ప్రయోజనాలకు, విద్యా వ్యవస్థకు చట్టాలకు విరుద్ధం.కావున అక్రమ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేసి..బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఇర్షాద్,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ 52 వ డివిజన్ కార్యాలయం ప్రారంభం. డివిజన్ నాయకుడు పెద్ద బోయిన గణేష్ యాదవ్....వెల్లడి





హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 08(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లోని 52వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు యువనాయకులు విష్ణు రెడ్డి ప్రారంభించారు. అనంతరం డివిజన్ నాయకులు పెద్ద బోయిన గణేష్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేస్తామన్నారు.వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. అనంతరం పార్టీ సీనియర్ నాయకులను ఈ సందర్భంగా శాలువాకప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు బంక సంపత్ యాదవ్, నాయిని లక్ష్మారెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుగుణాకర్ రెడ్డి, డివిజన్ నాయకులు లావుడియా బాలు నాయక్, దొడ్డుపాటి రవి, తొడే దేవేందర్ రెడ్డి పార్టీ సీనియర్ నాయకులు మోహన్ నాయక్, సాయి, 52 డివిజన్ సోషల్ మీడియా ఇంచార్జ్ రాము, వినయ్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితుల కు నష్టపరిహారం అందించేందుకు చర్యలు చేపట్టాలో

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.



నారాయణపేట ఏప్రిల్ 8:లోకల్ గైడ్ న్యూస్):ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితు లకు నష్టపరిహారం అందిం చేందుకు తగిన చర్యలు తీసుకోవాలని నారాయ ణపేట జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ కుమార్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూఎస్సీ ఎస్టీ కేసులను పోలీసు అధికారులు సీరియస్ గా తీసుకుని బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుల పేర్లు అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో డిఎస్పి నల్ల పు లింగయ్య , 2024 లో 34, 2025 లో 24 ఈ సంవత్సరం ఇప్పటిదాకా 10 ఎస్సీ ఎస్టీ కేసులు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల లో నమోదు అయ్యాయని, గత నెలలోనే 4 కేసులు నమోదైనట్లు వివరించారు. ఆయా కేసులు ప్రధానంగా భూ వివాదాల పైనే అవుతున్నాయన్నారు. అనంతరం ఎస్పీ డాక్టర్ వినీత్ కుమార్ మాట్లాడుతూ.. ఫిర్యాదులు వస్తే ఖచ్చితంగా ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేస్తున్నారని తెలిపారు. కానీ గ్రామస్థాయిలోనే ఫిర్యాదులు రాకుండా అక్కడే పరిష్కారం చేసుకుంటున్నట్లు తెలుస్తోందన్నారు. అకౌంట్ డీటైల్స్ లేనందున ఎస్సీ ఎస్టీ కేసులకు సంబంధించింది నష్టపరిహారం చెల్లింపు విషయంలో ఆలస్యం జరుగుతోందని సీ సెక్షన్ అధికారిని జయసుధ తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ/ ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ ఖలీల్, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి, ఏ ఎస్ డబ్లు ఓ పరమేశ్, తదితరులు పాల్గొన్నారు.

## గాంధారి మండలంలోని చాద్మల్ గ్రామ సర్పంచ్ దేవి సింగ్ గారు, గ్రామ వార్డు సభ్యులతో కలిసి

### ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు



లోకల్ గైడ్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 8:ఈ సందర్భంగా సర్పంచ్ దేవి సింగ్ గారు మాట్లాడుతూ ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి నాయకత్వంలో గ్రామాల అభివృద్ధి గత 40 ఏళ్లలో ఎప్పుడూ లేనంత వేగంగా జరుగుతోందని తెలిపారు. గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం దృష్ట్యా తాము కూడా ఈ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని నిర్ణయించుకొని కాంగ్రెస్ పార్టీలో చేరామని పేర్కొన్నారు.అలాగే, గ్రామ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే గారి మార్గదర్శకత్వంలో మరింత శక్తివంతంగా పనిచేస్తామని, ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి నాయకత్వంలో ఎల్లారెడ్డి నియోజకవర్గం అన్ని రంగాలలో ముందంజలో నిలుస్తుందని ఆశాభావం వ్యక్తిత్వం చేశారు

## గాంధారి ఎస్సై ఆంజనేయులు బదిలీ బాధాకరం గాంధారి ఎస్సై ఆంజనేయులు సేవలు మరువలేనిది




లోకల్ గైడ్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 8: కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలోని గాంధారి ఎస్సై ఆంజనేయులు బదిలీ బాధాకరమని గాంధారి మండల ప్రజలు అభిప్రాయపడ్డారు గాంధారి మండల ఎస్సైగా రెండు సంవత్సరాలుగా పనిచేశాడు ఈయనను పిట్లం ఎస్సైగా బదిలీ చేశారు గాంధారి ఎస్సైగా ఆంజనేయులు పని చేసినప్పుడు అందరికీ ఆదర్శవంతముగా పనిచేశాడు ఫ్రెండ్లీ పోలీస్ గా బాధ్యతలు చేపట్టి అనంతరం గాంధారి ఎస్సై ఆంజనేయులు బాధ్యతలు చేపట్టి రెండు సంవత్సరాలు ప్రశాంత వాతావరణ నెలకొల్పడంలో కీలక పాత్ర పోషించిన గాంధారి ఎస్సై ఆంజనేయులు బదిలీ కావడం పట్ల గాంధారి మండల ప్రజలు తమ బాధ వ్యక్తం చేస్తున్నారు గాంధారి ఎస్సైగా గా పని చేసిన గాంధారి ఎస్సై ఆంజనేయులు బదిలీ కావడం నమ్మబుద్ధి కావడం ఎక్కడున్న పదో న్యాయం సీఐ మా ముందుకు రావాలని ఆశిస్తున్నామని గాంధారి మండల ప్రజలు పేర్కొన్నారు

## మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఎన్నిక రేసులో.

సీనియర్ న్యాయవాది ఇసరం కరుణాకర్ పోటీ



మిర్యాలగూడ ఏప్రిల్ 8 ( లోకల్ గైడ్ తెలంగాణ )మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఉపాధ్యక్షుడిగా పోటీ చేస్తున్నటువంటి సీనియర్ న్యాయవాది ఇసరం కరుణాకర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ న్యాయవాదుల అమూల్యమైన డిమాండ్ల కోసం తన వంతుగా నెర వేరే విధంగా కృషి చేస్తానని కావున న్యాయవాదులందరూ నా మీద నమ్మకం ఉంచి మీ అమూల్యమైన ఓటు నాకు వేసి గెలిపించాలని కోరుకుంటున్నాను.

# సురక్షిత మాతృత్వమే సమాజ అభివృద్ధికి పునాది...

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

మాతా-శిశు ఆరోగ్యం

మెరుగుదలపై దృష్టి పెట్టాలి

మాతృ మరణాలు, శిశు మరణాలును

సున్నాకి చేరేలా కృషి చేయాలి

సురక్షిత మాతృత్వ దినోత్సవం అవగాహన

కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



ఖమ్మం, ఏప్రిల్ -08:లోకల్ గైడ్ :ఆరోగ్యకరమైన తల్లి తోనే ఆరోగ్యవంతమైన కుటుంబం, బలమైన సమాజానికి పునాది అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాలలో మూడో రోజు సందర్భంగా జిల్లా స్థాయి సురక్షిత మాతృత్వ దినోత్సవం అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, తల్లి ఆరోగ్యం అనేది ఒక కుటుంబానికే కాకుండా మొత్తం సమాజ ఆరోగ్య స్థితిని ప్రతిబింబించే కీలక సూచిక అని అన్నారు. తల్లి ఆరోగ్యం మెరుగుపడితేనే శిశువుల ఆరోగ్యం, కుటుంబ స్థిరత్వం, సమాజ అభివృద్ధి సాధ్యమవుతాయని స్పష్టం చేశారు.మాతా-శిశు మరణాల తగ్గింపులో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టి మంచి ఫలితాలు సాధించినప్పటికీ, ఇంకా మరింత మెరుగుదల అవసరమని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.జిల్లాలో మాతా-శిశు ఆరోగ్య సేవలను బలోపేతం చేయడంలో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని అన్నారు. హైరిస్క్ గర్భిణీలను తొందరగా గుర్తించడం, సమయానికి సరైన వైద్య సేవలు అందించడం ద్వారా మాతృ మరణాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.ప్రతి గర్భిణీని తొలి దశలోనే నమోదు చేయడం, క్రమం తప్పకుండా గర్భధారణ పరీక్షలు నిర్వహించడం, హీమోగ్లోబిన్, రక్తపోటు పరీక్షలు, అవసరమైన పోషకాహార సూచనలు ఇవ్వడం, ఐరన్ మరియు ఫోలిక్ ఆమ్ల మాత్రలు సమయానికి అందించడం తప్పనిసరి అని సూచించారు.రక్తహీనత, రక్తపోటు, గర్భకాల మధుమేహం వంటి సమస్యలను సబ్ సెంటర్, పీహెచ్‌సీ, సీహెచ్‌సీ స్థాయిలలో సమర్థంగా గుర్తించి చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో తల్లి-శిశు సేవలను విస్తరించి సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు.గర్భధారణ ప్రారంభ దశ నుంచి ప్రసవానంతర కాలం వరకు నిరంతర వైద్య సేవలు అందించడం అత్యంత కీలకమని తెలిపారు.తల్లిపాలు ఇవ్వడం, శిశు పోషణ, కుటుంబ నియంత్రణపై అవగాహన పెంపొందించడం ద్వారా తల్లీబిడ్డల ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరచవచ్చని తెలిపారు. ప్రతి కుటుంబం ఆరోగ్యంపై చైతన్యం కలిగి ఉండాలని, ఆరోగ్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు వాటిని విశ్వసించి వినియోగించుకోవాలని కలెక్టర్ అన్నారు. ప్రతి గర్భిణీ సురక్షిత ప్రసవం పొందేలా వైద్య సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.జిల్లాలో సాధారణ ప్రసవాల శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. ఈ ఏడాది చివరి నాటికి మాతృ మరణాలు, శిశు మరణాలను సున్నాకి చేరేలా కృషి చేయాలని వైద్య అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. హై రిస్క్ కేసులను ముందుగానే గుర్తించి, క్రమం తప్పకుండా ఫాలో అప్ చేస్తూ సమన్వయంతో పనిచేస్తే లక్ష్యాలను సాధించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, అడిషనల్ జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. బి. చందు నాయక్, డిప్యూటీ జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. వేణు మాధవ రావు, ప్రోగ్రాం అధికారిణి డా. బిందు శ్రీ, గైనకాలజిస్ట్ డా. యామిని, సైకియాట్రిస్ట్ ఎం.డి. డా. సోహైల్, డా. చేతన్, పిల్లల వైద్యుడు, డా. షమా ఫిర్దౌస్, ఎం.డి. మెడిసిన్, డెమో సుబ్రమణ్యం, హెల్త్ ఎడ్యుకేటర్ అన్వర్, ఖాదర్ బీ, దుర్గ, ఎన్.హెచ్.ఎం. డి.పి.ఎం. తదితరులు పాల్గొన్నారు.

# సికెఎం ఆసుపత్రిలో సురక్షిత మాతృత్వ దినోత్సవం నిర్వహణ




ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 08 (లోకల్ గైడ్ న్యూస్):వరంగల్,ప్రజాపాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వైద్య, ఆరోగ్య అండ్ కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ సి.కే.ఎం ప్రసూతి ఆసుపత్రిలో నిర్వహించినసురక్షిత మాతృత్వ దినోత్సవ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు , జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు మాట్లాడుతూ, వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న సిబ్బంది మానవతా దృక్పథంతో సేవలు అందిస్తే ప్రజలు ఆరోగ్యవంతంగా ఉంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు తల్లి ప్రాముఖ్యతపై మాట్లాడి, తల్లి మరియు శిశువు ఆరోగ్యంగా ఉండాలంటే తీసుకోవలసిన జాగ్రత్తలు, పోషకాహారం, సమయానుకూల వైద్య పరీక్షలు, సురక్షిత ప్రసవంపై వివరించారు. గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అలాగే తల్లి-శిశు సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రతి దంపతులు ఆడ, మగ అనే తేడా లేకుండా పిల్లలను సమానంగా పెంచాలని సూచించారు.అలాగే వృద్ధ తల్లిదండ్రుల సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే పిల్లలపై చర్యలు తీసుకోవడంతో పాటు, వారి ఆదాయంలో 15 శాతం తల్లిదండ్రులకు అందే విధంగా చట్టబద్ధత కల్పించినట్లు తెలిపారు. తల్లిదండ్రులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, వారి వృద్ధాప్యంలో ఆదరాభిమానాలతో చూసుకోవాలని పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, ఆడపిల్లలకు విద్య, అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వకుండా చిన్న వయస్సులో వివాహం చేయడం వలన మానసిక, శారీరక పరిపక్వత లోపించి, తల్లి మరియు శిశువుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందని పేర్కొన్నారు.సమాజంలో లింగ వివక్షత కారణంగా భ్రూణహత్యలు జరుగుతున్నాయని, వాటిని అరికట్టేందుకు ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఆడబిడ్డ పుట్టడానికి తండ్రే కారణమని ప్రజలకు తెలియజేయాలని చెప్పారు.సురక్షిత మాతృత్వం కోసం సాధారణ ప్రసవాలు చాలా ముఖ్యమని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో ఎక్కువగా ప్రసవాలు ఆసుపత్రుల్లోనే జరుగుతున్నాయని చెప్పారు.మాతృత్వానికి సరైన వయస్సు 23 నుండి 25 సంవత్సరాల మధ్య ఉండడం ఉత్తమమని, ఈ వయస్సులో గర్భధారణ తల్లి మరియు శిశువు ఆరోగ్యానికి మంచిదని వివరించారు. గర్భిణీ స్త్రీలు ఒత్తిడి లేకుండా, సమతుల్య ఆహారం తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.పిల్లలు ఆరోగ్యంగా పుట్టాలంటే తల్లికి మంచి పోషకాహారం చాలా అవసరమని, గర్భధారణల మధ్య సరైన విరామం ఉండటం కూడా సురక్షిత మాతృత్వానికి ఎంతో అవసరమని చెప్పారు. లింగ అసమానతను తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. గర్భంలోనే లింగ నిర్ధారణ చేయడం చట్ట విరుద్ధమని, ఆడ శిశువులకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు.ప్రజల్లో అవగాహన పెంచేందుకు డి ఆర్ డి ఓ, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.స్త్రీలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజం, దేశం ఆరోగ్యంగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు మాట్లాడుతూ, వివిధ శాఖల సమన్వయంతో ఆరోగ్యంపై అవగాహన పెంచడం ద్వారా ప్రజల్లో సానుకూల దృక్పథం పెరిగి, ఆరోగ్యకరమైన అలవాట్లు ఏర్పడతాయని తెలిపారు. గర్భిణీ స్త్రీలు ప్రభుత్వము అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకొని, వైద్య శాఖ సూచనల మేరకు అవసరమైన సేవలు పొందాలని కోరారు.సి.కే.ఎం హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీదేవి మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వం నిర్దేశించిన విధంగా గర్భధారణ సమయంలో తొమ్మిది సార్లు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహిస్తూ, అవసరమైన టీకాలు, రక్తపరీక్షలు చేసి తగిన సేవలు అందిస్తున్నామని వివరించారు.అంతకుముందు సి.కే.ఎం ప్రసూతి ఆసుపత్రిలోని ఓపీ మరియు ఇతర వార్డులను ఎమ్మెల్యే, కలెక్టర్ కలిసి సందర్శించి గర్భిణీలకు అందిస్తున్న వైద్య సేవలను నేరుగా తెలుసుకున్నారు. అక్కడ చికిత్స పొందుతున్న గర్భిణీలతో మాట్లాడి, వారికి అందుతున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు గణేష్, సంధ్యారాణి, జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ హరిశ్చంద్ర రెడ్డి, జిల్లా అధికారులు, ప్రోగ్రాం అధికారులు, వైద్యాధికారులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.



## సిద్దిపేటలో టొరెంట్ గ్యాస్ సేవల విస్తరణపై కలెక్టర్ సమీక్ష



సిద్ధిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్08:బుధవారం సాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్లో టొరెంట్ గ్యాస్ ఏజెన్సీ మరియు జిల్లాస్థాయి కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమావేశం నిర్వహించారు. జిల్లాలో టొరెంట్ గ్యాస్ పైప్‌లైన్ సేవలను విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు టొరెంట్ గ్యాస్ నిల్వలు అధికంగా ఉండటంతో జిల్లాలో పైప్‌లైన్ ద్వారా ముందుగా ప్రభుత్వ ఆసుపత్రులు, రెసిడెన్షియల్ విద్యాసంస్థలకు, అనంతరం గృహాలకు గ్యాస్ సరఫరా విస్తరణపై కమిటీతో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు.మున్సిపల్ కమిషనర్లు, ఆర్&బి, మిషన్ భగీరథ, పంచాయతీ రాజ్, సివిల్ సప్లై, ఫారెస్ట్, ఇండస్ట్రియల్, ఎలక్ట్రిసిటీ, పోలీస్ శాఖల అధికారులు ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారని చెప్పారు.జిల్లా కేంద్రంలో ఇప్పటికే 60 కిలోమీటర్లకు పైగా టొరెంట్ గ్యాస్ పైప్‌లైన్ విస్తరించిందని, కెసిఆర్ నగర్‌లోని డిఆర్ఎస్ పాయింట్ నుంచి పలు గృహాలకు గ్యాస్ సరఫరా జరుగుతోందని టొరెంట్ గ్యాస్ ప్రతినిధులు వివరించారు. ఈ సేవలు పూర్తిస్థాయి భద్రతతో 24/7 అందుబాటులో ఉంటాయని, గ్యాస్ కొరత లేకుండా తక్కువ ధరల్లో సేవలు అందిస్తున్నామని తెలిపారు. అలాగే జిల్లాలో రెండు సిఎన్‌జి స్టేషన్ల ద్వారా వాహనాలకు గ్యాస్ సరఫరా జరుగుతోందని పేర్కొన్నారు.టొరెంట్ గ్యాస్ పైప్‌లైన్ ఉన్న ప్రాంతాల్లోని ప్రభుత్వ ఆసుపత్రులు, ఇతర కార్యాలయాలకు తక్షణమే గ్యాస్ కనెక్షన్లు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే ఈ సేవలను బస్టాండ్‌లు, ప్రభుత్వ కార్యాలయాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని అధికారులకు సూచించారు.టొరెంట్ గ్యాస్ సేవలకు సంబంధించి 8018426836 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.ఈ సమావేశంలో డిఎఫ్ఓ పద్మజారాణి, డీసీఎస్ఓ తనుజ, అడిషనల్ డీసీపీ (అడ్మిన్) సుభాష్ చంద్రబోస్, డీపీఓ రవీందర్, టొరెంట్ గ్యాస్ ప్రతినిధులు, మున్సిపల్ కమిషనర్లు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు




## మానవతా దృక్పథంతో స్పందించి ఓ చిన్నారి భవిష్యత్తుకు భరోసాగా నిలిచారు .

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 8. (లోకల్ గైడ్) కనగల్ మండలం జి. చెన్నారం గ్రామానికి చెందిన చంద్రమౌళి కుమార్తె స్వాతిక (10) గతంలో జరిగిన ప్రమాదంలో ఒక కాలును కోల్పోయింది.తన కుమార్తెకు కృత్రిమ కాలు అమార్చాల్సిందిగా, తాను ఉపాధి పొందేందుకు మూడు చక్రాల బండి అందించాలని చంద్రమౌళి జిల్లా కలెక్టర్‌ను బుధవారం కలిసి వినతిపత్రం సమర్పించారు. కలెక్టర్ వెంటనే స్పందించి చిన్నారి స్వాతికకు కృత్రిమ కాలు ఏర్పాటుకు సాయం చేసేందుకు అంగీకరించడంతో పాటు, ఆమె తండ్రికి జీవనోపాధి కోసం మూడు చక్రాల బండిని మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిరుపేదలు నిస్సహాయులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ప్రత్యేకంగా దివ్యాంగుల కు సహాయపడేందుకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. చిన్నారి స్వాతికకు అవసరమైన వైద్య సహాయం అందించి ఆమె సాధారణ జీవనానికి తిరిగి చేరుకునేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.



## జనహిత అన్నపూర్ణ ఆధ్వర్యంలో అన్నదానం...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)జనహిత సేవాసమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ శాశ్వత దాతల సహకారంతో బెల్లంపల్లి మార్కెట్ ఏరియాలో నిర్వహించిన జనహిత అన్నపూర్ణ 400వ సారి అన్నదాన కార్యక్రమానికి చైర్ పర్సన్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రాంచందర్,టీపీసీసీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి లు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో నిరుపేదలకు ఒకపూట ఆకలి తీర్చేందుకు చేస్తున్న అన్నదాన కార్యక్రమం అభినందనీయం అని బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి అన్నారు.జనహిత సేవాసమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ శాశ్వత దాతల సహకారంతో బెల్లంపల్లి మార్కెట్ ఏరియాలో నిర్వహించిన జనహిత అన్నపూర్ణ 400వ సారి అన్నదాన కార్యక్రమానికి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశానుసారం చైర్ పర్సన్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రాంచందర్,టీపీసీసీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతు జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అవయవ దాన కార్యక్రమం,బ్లడ్ డొనేషన్ క్యాంపు,ఐ డొనేషన్ లాంటి సేవా కార్యక్రమాలు గర్వనీయం అన్నారు.

## డి హెచ్ పి ఎస్ రాష్ట్ర 2వ సభలు జయప్రదం చేయండి...



బెల్లంపల్లి (లోకల్ గైడ్)రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ దళిత బంధు స్థానంలో దళితులకు అంబేద్కర్ అభయ హస్తం పేరున12లక్షల రూపాయలు ఇస్తామని దళితులను దగా చేసిందని డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి దేవి పోచన్న ఆరోపించారు.బెల్లంపల్లి పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో డి హెచ్ పి ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్ అధ్యక్షతన బుధవారం రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్లు విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు దేశానికి స్వాతంత్రం వచ్చి79సంవత్సరాలు గడుస్తున్నా దేశంలో రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తు బిజెపి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి దళితులపై విపరీతంగా దాడులు అత్యాచారాలు పెరిగాయని బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి అంబేద్కర్ ఆశయాలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు.రాజ్యాంగ బద్ధమైన సంస్థలను తన గుప్పిట్లోకి తెచ్చుకుని,ప్రజాస్వామ్య విలువలను ఖూనీ చేస్తోందని,రిజర్వేషన్ల అమలులో జాప్యం చేస్తు పరోక్షంగా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ద్వారా సామాజిక న్యాయాన్ని తుంగలో తొక్కిందని,మతోన్మాద రాజకీయాలతో ప్రజల మధ్య చిచ్చు పెట్టి సామాజిక సామరస్యాన్ని దెబ్బతీస్తోందన్నారు.మనువాద భావజాలాన్ని రుద్దడం ద్వారా సమాజాన్ని విడగొట్టే కుట్రలు చేస్తోందని,కార్పొరేట్ సేవలో కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజల సంక్షేమాన్ని విస్మరించి,కేవలం కొద్దిమంది కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసమే బిజెపి పనిచేస్తోందని అన్నారు.ధరల పెరుగుదల,నిరుద్యోగంతో సామాన్యుడు అల్లాడుతుంటే సంపద అంతా కొద్దిమంది చేతుల్లోకి వెళ్లేలా చేస్తు సామాజిక అసమానతలను పెంచుతోందని,తక్షణమే కుల గణన చేపట్టి జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈనెల 17,18న జరిగే డి హెచ్ పీ ఎస్ రాష్ట్ర మహా సభలకు ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆడెపు రాజమౌళి,లక్ష్మీనారాయణ,నరసయ్య,డిఆర్ శ్రీధర్,చంద్ర మాణిక్యం,రాజం,రాజేశం,కొంకుల రాజేష్,గంగారం,బొల్లం సోనీ, శంకర్, ప్రశాంత్, ప్రదీప్,రాజేందర్,కిరణ్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక వారోత్సవాలు జయప్రదం చేయండి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)కులం,మతం,ప్రాంతం,లింగ బేధం లాంటి సామాజిక అంశాలు మన దేశంలో ప్రజల్ని,కార్మికవర్గాన్ని ఐక్యం కానివ్వకుండా ఆటంకంగా ఉన్నాయని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ అన్నారు.మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ సిఐటియు కార్యాలయంలో బుధవారం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా హాజరైన ఆయన మాట్లాడుతు కార్మికవర్గంలో సున్నితమైన అంశాలను దోపిడీ వర్గాల ప్రయోజనాల కోసం పాలక వర్గాలు ముందుకు తెస్తు కార్మికవర్గ ఐక్యతను విచ్ఛిన్నం చేసి దోపిడీ వర్గాలు తమ ప్రయోజనాలను కాపాడుకుంటున్నయాన్నారు.అన్నిరకాల దోపిడీ,అణచివేత,వివక్షలకు వ్యతిరేకంగా పోరాడి వీటి నుండి శ్రామిక వర్గాన్ని విముక్తి చేసి,పెట్టుబడిదారీ సమాజానికి ప్రత్యామ్నాయంగా కార్మికవర్గ రాజ్యాన్ని స్థాపించాలనే లక్ష్యంతో సిఐటియు పని చేస్తుందని అన్నారు.సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు బిటి రణదివే వర్ధంతి సందర్భంగా ఏప్రిల్ 6 నుండి ఏప్రిల్15వరకు తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామని ఈ క్యాంపెయిన్ లో సిఐటియు అనుబంధ సంఘాలన్నీ భాగస్వాములు కావాలని,రాష్ట్ర కార్మికవర్గంలో సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ సంస్థలో పని చేస్తున్న ఆర్టిజన్ ఉద్యోగ కార్మికులు చేస్తున్న ఆందోళన పోరాటానికి సిఐటియు సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సంకె రవి,జిల్లా సహాయ కార్యదర్శి సాంబారి వెంకటస్వామి,సభ్యులు పద్మావతి,ప్రకాష్,లక్ష్మణ్,దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14 న మెగా రక్తదాన శిబిరం

సామాజిక సేవతో మహనీయులను స్మరించుకుందాం



లోకల్ గైడ్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 8:కామారెడ్డి రక్తదాతల సమూహం మరియు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) ల ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సహకారంతో,రెడ్ క్రాస్ సొసైటీ, యువజన సంఘాలు ,స్వచ్ఛంద సంస్థల సహకారంతో భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14 వ తేదీ మంగళవారం రోజున జిల్లా కేంద్రంలోని కర్షక్ బి.ఎడ్ కళాశాలలో ఉదయం 9 గంటల నుండి తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసే మొదటి 200 మంది రక్తదాతలకు హెల్మెట్లను అందజేయడం జరుగుతుందని అన్నారు. మహనీయుల జయంతులు స్ఫూర్తిదాయకంగా సామాజిక సేవలో భాగస్వాములుగా నిలవాలని మంచి ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కులాలకు మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి అంబేద్కర్ కు నివాళులు అర్పించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఐ వి ఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ అహ్మద్,ఉపాధ్యక్షులు పర్ష వెంకటరమణ,ఐవిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్, కోశాధికారి కస్వ వెంకన్న,డాక్టర్ వేద ప్రకాష్,డాక్టర్ పుట్ల అనిల్ గంప ప్రసాద్ లు పాల్గొనడం జరిగింది.

## భారతీయతకు ప్రతిరూపం గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలి

ఏప్రిల్ 27న వినతి పత్రాల సమర్పణకు

మేడిసెమ్మె రాజు పిలుపు.



నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 8 (లోకల్ గైడ్): సనాతన ధర్మంలో గోమాతకు ఉన్న విశిష్టతను చాటిచెబుతూ, ఆవును జాతీయ జంతువుగా గుర్తించాలని కోరుతూ నిర్మల్ జిల్లాలో ఒక గొప్ప సంకల్పం మొదలైంది. గో సేవ సమితి ఆధ్వర్యంలో రాబోయే ఏప్రిల్ 27వ తేదీని గోమాత గౌరవ దినోత్సవంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా దేశంలోని ప్రతి ఒక్క గో ప్రేమికుడు ఈ ఉద్యమంలో భాగస్వామి కావాలని వారు ఆకాంక్షించారు. భారతీయ జీవన విధానంలో గోవు కేవలం ఒక జంతువు మాత్రమే కాదు, అది కోట్ల మంది భారతీయుల ఆరాధ్య దైవం. ముప్పై మూడు కోట్ల దేవతలకు నిలయమైన గోమాతను రక్షించుకోవడం మన ధర్మం. అందుకే ఏప్రిల్ 27న ఉదయం గో ప్రేమికులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మరియు ప్రజలందరూ తమ పరిధిలోని తహసిల్దార్ లేదా బ్లాక్ కార్యాలయాలకు తరలిరావాలని సమితి కోరింది. అక్కడ తహసిల్దార్ లేదా సబ్ డివిజనల్ అధికారుల ద్వారా భారత రాష్ట్రపతి, ప్రధానమంత్రి, గవర్నర్ మరియు ముఖ్యమంత్రి గారి పేరిట అధికారికంగా దరఖాస్తులను సమర్పించనున్నారు.ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం గోవును కేవలం పశువుగా చూడకుండా, జాతీయ గౌరవానికి చిహ్నంగా మార్చడమే. ఆవు పాలు, పంచగవ్యం మానవాళి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తున్నాయని, వ్యవసాయ రంగానికి గో సంపద వెన్నెముక అని మేడిసేమ్మె రాజు ఈ సందర్భంగా గుర్తు చేశారు. నిర్మల్ జిల్లా నుంచి గొంతెత్తిన ఈ చైతన్యం దేశమంతటా మారుమోగాలని, ప్రభుత్వం తక్షణమే స్పందించి గోమాతకు జాతీయ జంతువు హోదా కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రతి గ్రామం నుండి ప్రతి పట్టణం వరకు గో భక్తులందరూ ఈ వినతి పత్రాల సమర్పణ కార్యక్రమంలో పాల్గొని, భవిష్యత్తు తరాలకు గోవు యొక్క విలువను చాటిచెప్పాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ గిల్లీ విజయ్ కూన లింగయ్య సుంకరి సాయిపల్దె మహేందర్ గవాస్కర్ భూపేష్ మరియు గో ప్రేమికులు పాల్గొనారు

## వివో ఏ లకు కనీస వేతనం 26,000/ ఇవ్వాలి.

ఎన్నికల హామీని అమలు చేయాలి.ఎండి సలీం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 8 .(లోకల్ గైడ్).వివో ఏ లకు కనీస వేతనం 26,000 నిర్ణయించి, ఎన్నికల సందర్భంగ తమ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం నల్లగొండ మండల సమాఖ్య కార్యాలయంలో మండల కమిటీ సమావేశం యూనియన్ మండల కార్యదర్శి కాసర్ల



సువర్ణ అధ్యక్షతన నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ వివో ఏ లను ప్రభుత్వం అత్యధికంగా 56 రకాల పనులతో శ్రమదోపిడికి గురి చేస్తుందని ఆరోపించారు. ఎన్నికల సందర్భంగా అధికారంలోకి వస్తే వివో లను సెర్ప్ ఉద్యోగులుగా అర్హత కలిగిన వారందని సీఈవోలుగా గుర్తిస్తామని హామీ ఇచ్చి మరిచిందని అన్నారు. వివో ఏ లకు రావలసిన మూడు సంవత్సరాల స్త్రీ నిధి ఇన్సెంటివ్ వెంటనే విడుదల చేయాలని ప్రమాద బీమా సౌకర్యం 10 లక్షలకు ఇవ్వాలని, పని భారం తగ్గించి గ్రేడింగ్ సిస్టంను రద్దు చేయాలని, ట్యాబ్ లను మరియు తదితర సౌకర్యాలు ప్రభుత్వమే కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని రాష్ట్రంలో వాటిని అమలు చేయొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు జంజరాల శ్రీనివాస, వివోఏలు బాకీ శైలజ, యాదమ్మ, కే .శైలజ పద్మ, కవిత, జానమ్మ, సంధ్య, రాజేశ్వరి, సుచిత్ర, కోటేశ్వరి, ధనమ్మ, మాధవి, విజయ, కళ్యాణి, నాగలక్ష్మి, పుష్ప, పద్మ, పార్వతమ్మ, రాణి తదితరులు పాల్గొన్నారు.

## కాసిపేట మండల కేంద్రంలో ఉచిత మెగా వైద్య శిబిరం...



బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని కాసిపేట గ్రామ పంచాయతీలో కాసిపేట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్,కాసిపేట సర్పంచ్ బాధవత్ నీలా రాంచందర్ ల ఆధ్వర్యంలో బుధవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.రామ పిల్లల ఆసుపత్రి ఉచిత మెగా వైద్య శిబిరం కార్యక్రమంలో భాగంగా శిశు పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రాజేష్ బొద్దుల,దంత వైద్య నిపుణులు డాక్టర్ మనీషా రాణి ల పర్యవేక్షణలో కాసిపేట గ్రామపంచాయతీలో సుమారు 70మంది పిల్లలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా ప్రదీప్ మాట్లాడుతు గిరిజన ప్రాంతం చాలా ఆర్థికంగా వెనకపడి ఉదని,ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహించడం వలన గిరిజనులకు ఎన్నో ఉపయోగలు ఉన్నాయని,మన ఆరోగ్యం మన చేతిలోనే ఉంటుందని ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు.ఆరోగ్యంగా ఉంటే మానసికంగా శారీరకంగా ప్రశాంతంగా ఉంటామని,ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని అందరు ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రౌతు సత్తయ్య,బూరుగుపల్లి రమేష్,మైదం రమేష్,కసడి శ్రీనివాస్,గోలేటి స్వామి,దాసరి సల్మాన్ రాజ్,తోడేటి ప్రశాంత్,మహంకాళి,జాడి శివ,వేల్పుల వెంకటేష్,వల్క చిలుకయ్య,షారుక్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ సరైన వైద్య సేవలు పొందాలి - రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి.



రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ ): గర్భిణీ స్త్రీలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ సరైన వైద్య సేవలు పొందాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మార్చి 6 నుంచి 11 వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఆరోగ్య అవగాహన వారోత్సవాలలో భాగంగా బుధవారం ఆరోగ్య శాఖ, మహిళా, శిశు సంక్షేమ శాఖల అధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో ఏర్పాటు చేసిన సురక్షిత మాతృత్వ దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పూర్వకాలంలో శారీరక వ్యాయామం ఉండేదని, కానీ మారుతున్న అలవాట్లకు అనుగుణంగా శారీరక వ్యాయామం తగ్గిందని, దీనికి తోడు మానసిక ఒత్తిడి ప్రతి ఒక్కరిలో పెరగడంతో చిన్న వయస్సులోనే వాధ్యులబారిన పడటం జరుగుచున్నదని అన్నారు. నేటి సమాజంలో సంపద కన్నా ఆరోగ్యమే ముఖ్యమని, ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు. గర్భిణీ స్త్రీలు తగిన జాగ్రత్తలు, సరైన పోషకాహారం తీసుకుంటూ ఆశ వర్కర్ల సహాయంతో మెరుగైన వైద్య సేవలు పొందాలని, ప్రభుత్వ ఆసుపత్రిల లో జరుగుతున్న ప్రసవాలు రంగారెడ్డి జిల్లాలో 57% ఉందని తెలిపారు. ఎక్కువ మొత్తంలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, శిశు మరణాల రేటును పూర్తిగా తగ్గించాలని వైద్య అధికారులకు సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఒక మహిళకు గర్భ నిర్ధారణ అయిన నాటి నుండి ప్రసవం అయ్యే వరకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రాష్ట్ర, జిల్లాలోనే కాకుండా గ్రామీణ ప్రాంతాలతో కూడా ప్రబలుతున్న డ్రగ్స్ సంస్కృతిని గురించి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అవగాహన కల్పించాలని ఆశా కార్యకర్తలకు, ఏఎన్ఎంలకు సూచించారు. అనంతరం ఎలిమినేడు ప్రాథమిక కేంద్రంలో హెచ్ పి వి వ్యాక్సిన్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ శ్రీ నారాయణ రెడ్డి వాక్సిన్ వేసుకున్న వారికి సర్టిఫికేట్ అందచేశారు. ఈ వ్యాక్సిన్ వల్ల మహిళల్లో సాధారణంగా వచ్చే గర్భాశయ ముఖ క్యాన్సర్ నుండి నివారించడానికి వాడతారని తెలిపారు హ్యూం అనే వైరస్ వల్ల వచ్చే ఇతర క్యాన్సర్లను తగ్గిస్తుందని తెలిపారు. ముఖ్యంగా మహిళలు ఆరోగ్యాన్ని రక్షిస్తుందని, 9 నుండి 14 సంవత్సరాల బాలికలకు అత్యంత మంచిదని తెలిపారు. ఈ టీకా పూర్తిగా సురక్షితమైనదని, ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆమోదించినదని, జిల్లా వైద్యం మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా ఈ వ్యాక్సిన్ అందుబాటులో ఉందని తల్లిదండ్రులు విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో జరుగుతున్న ప్రసూతి సేవలు మరియు ప్రసవానంతర సేవలు సంపూర్ణంగా అందిస్తున్నామని, జిల్లాలో మాతృ మరణాలు సంఖ్య గణనీయంగా తగ్గిందని , హెచ్ పి వి హ్యూమన్ పాపిలోమా వైరస్ అనే వ్యాక్సిన్ రంగారెడ్డి జిల్లాలో 22 సెంటర్లలో ప్రారంభించినట్లు జిల్లా వైద్యమరియు ఆరోగ్యశాఖ అధికారి రంగారెడ్డి జిల్లా డాక్టర్ లలితా దేవి తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాదమ్, పిడి డి ఆర్ డి ఓ మరియు సీడీపీఓ శ్రీలత, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రాధిక డాక్టర్ పూనం, డిప్యూటీ డి ఎం హే చ్ ఓ డాక్టర్ లక్ష్మీప్రసన్న, వైద్యాధికారులు డాక్టర్ మోహన్ డాక్టర్ రాజలక్ష్మి డాక్టర్ సంతోషి డెమో శ్రీనివాసులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద గుండ్ల తండాలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం పేదల సొంతింటి కల సాకారం చేస్తున్న ప్రభుత్వం

మార్కెట్ ఛైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి



మిడ్జిల్ ఏప్రిల్ 8(లోకల్ గైడ్ ):అర్హులైన ప్రతి కుటుంబానికి గృహం కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి అన్నారు . బుధవారం మండలంలోని పెద్ద గుండ్ల తాండ గ్రామంలో ఇందిరమ్మ ఇంటిని స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు .గృహప్రవేశ కార్యక్రమాన్ని సంప్రదాయ పద్ధతుల్లో నిర్వహించగా గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జ్యోతి అల్వాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి అర్హులైన పేద కుటుంబానికి సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇల్లు అనేది ప్రతి కుటుంబానికి భద్రత, గౌరవానికి ప్రతీక అని, సొంత ఇల్లు కలగడం ద్వారా కుటుంబాల జీవన ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడతాయని అన్నారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఇందిరమ్మ ఇల్లు పథకం పేదల జీవితాల్లో ఆత్మగౌరవాన్ని పెంపొందించడమే కాకుండా వారికి స్థిరమైన నివాస సౌకర్యాన్ని కల్పిస్తోందని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించాలనే సంకల్పంతో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని చెప్పారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది ఇళ్ల నిర్మాణం పూర్తై అనేక కుటుంబాలు గృహప్రవేశాలు చేసుకుని సంతోషంగా జీవిస్తున్నాయని వివరించారు.అలాగే గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, రహదారులు, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల కల్పనకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. గ్రామ ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజు నాయక్, డిప్యూటీ సర్పంచ్ శీను నాయక్, పంచాయతీ కార్యదర్శి శైలజ , మిడ్జిల్ సర్పంచ్ శంకర్ ముదిరాజ్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఆదాము, ఉస్మాన్, శ్రీకాంత్, కుమార్ పసుల శివ, తదితరులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కాకర్ల భీమయ్య ను సన్మానించిన బి కే ఎస్ నాయకులు

నారాయణపేట ఏప్రిల్ 8ళ19:33, 08/04/2026రి +91 98495 95431: నిజాంసాగర్

మండలంలో నూతన గ్రామపంచాయతీ భవనాల ఘన ప్రారంభం...



లోకల్ గైడ్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 8:నిజాంసాగర్ మండలంలోని బంజపల్లి, సుల్తాన్ నగర్, బ్రాహ్మణపల్లి గ్రామాలకు చెందిన నూతన గ్రామపంచాయతీ భవనాలను ఈరోజు జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీకాంతరావు గారు, కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ గారు రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ప్రారంభానికి ముందు పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు గారు మాట్లాడుతూ, గ్రామీణాభివృద్ధికి గ్రామపంచాయతీలు పునాది స్తంభాలవని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ఈ భవనాలు కీలకం, ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని అన్ని వసతులతో అభివృద్ధి చేయడంలో కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ గారు మాట్లాడుతూ, గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు చురుకుగా భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\